ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 120 పేజీలు: 12 వెల: 6.50

నేడు కేరళకు రుతుపవనాలు 2లో

నీటిని వృధా చేస్తే రూ. 2వేల జరిమానా 5లో



## ఇటు వడగాడ్పులు అటు వానమబ్బులు

### ఢిల్లీలో అత్యధిక ఉష్ణోగ్రత 52.3°

### ఈశాన్యంలో రెమాల్ తుఫాను బీభత్సం

**న్యూఢిల్లీ, మే 29:** దేశరాజధానిలో ఎండలు మండి పోతున్నాయి. మండుతున్న ఎండల్లోకూడా చివరి విడత పార్లమెంటు ఎన్నికలకోసం నేతలు ప్రచారంలో పోటీపడుతున్నారు. ఢిల్లీలో బుధవారం 52.3డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. ఢిల్లీలోని ముంగేష్‌పూర్‌లో గతంలో ఎన్నడూలేని విధంగా 52.3 డిగ్రీలు నమోదయింది. మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ ఉష్ణోగ్రతలను నమోదు >>2

# కౌంటింగ్‌కు భారీగా కేంద్ర బలగాలు

### పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### 3, 4, 5 తేదీల్లో మద్యం దుకాణాలు బంద్

### డిపికు పాల్వాయి గేట్ ఘటనపై నోటీసులు

### మీడియాతో సిఇఒ ఎంకె మీనా



**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని పలు కీలక నిర్ణయాలు,ఆంక్షలు తీసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసరు ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.కౌంటింగ్ దృష్ట్యా జూన్ నెల 3,4,5 తేదీల్లో మద్యం విక్రయాలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు.ఇందుకు సంబంధించి డిజిపి హరీష్‌కుమార్‌తో చర్చించి పోలీసులుతో పాటు అగ్నిమాపక శాఖ అధికారులను అప్రమత్తం చేసామన్నారు.ఆయన మంగళవారం పలు అంశాలపై మీడియాతో మాట్లాడారు.వివిధ విషయాలను ఆయన పునఃప్రస్తావించారు.

ఈ సందర్భంగా మీనా ఎన్నికల కౌంటింగ్ సంద ర్భంగా సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలను పరిశీలిస్తున్నామన్నారు.అవి నిరాధర మైతే సంబంధిత కథనాలు ప్రచారంలోకి తీసుకుని వచ్చిన వారికినోటీసులు ఇస్తున్నామన్నారు. కౌంటింగ్ రోజుల్లో అల్లర్లు జరుగుకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా అనుమానం వచ్చిన ప్రతి ఒక్కరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలన్నారు. రాష్ట్రంలో హింసాత్మక సంఘటనలు జరగకుండా దాదాపు 20 కంపెనీల కేంద్రబలగాలను ఎపికి కేటాయించినట్లు తెలిపారు. పోస్టలు బ్యాలట్ కౌంటింగ్‌కు సంబంధించి ఎక్కడైనా నిబంధనలు కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా ఉంటాయన్నారు. ఇసి నిర్దేశిత నిబంధనలను అను సరించే అవి జరుగుతాయన్నారు.ఎన్నికల కమిషన్ నిబంధనలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.ఈ విషయంలో ఎటువంటి అపోహలకు ఆస్కారం లేదన్నారు. జూన్4న కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఆ రోజున విజయోత్సవ ప్రదర్శనలు,ర్యాలీలకు అను మతి ఇవ్వడం లేదన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే చేస్తున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా పోలీసులకు, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

ఓట్లు లెక్కింపు కేంద్రాలు చాలా దూరంగా ఆయా పార్టీల అభిమానులు కార్యకర్తలను ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఓట్లు లెక్కింపు అప్డేట్ సమాచారంకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు.ఓట్లు లెక్కింపులో ముందుగా పోస్టల్ బ్యాలట్ లెక్కింపు చేపట్టాలని అధికారులకు ఆదేశించామన్నారు.ఆ తదుపరే ఇవిఎంల వారీగా పోల్ అయిన ఓట్లను లెక్కింపు జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కిం >>2



### పార్టీ ముఖ్యనేతలతో టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు

### 31న పార్టీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశం

### 1న జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ

### పూర్తిస్థాయి బందోబస్తుకు ఇసికి, డిజిపికి లేఖ రాయాలని నిర్ణయం

## పోస్టల్ బ్యాలట్లపై అప్రమత్తం

**అమరావతి, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజకవర్గాల చీఫ్ ఎలక్షన్ ఏజంట్లతో ఈనెల 31న సమావేశం నిర్వహించనున్నట్టు టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తెలిపారు. బుధవారం అమెరికా నుంచి వచ్చిన చంద్రబాబు హైదరాబాద్‌నుంచి పార్టీ ముఖ్య నేత లతో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సంద ర్భంగా పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు సూచనలు చేశారు. జూన్ 1వ తేదీన జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ ఉంటుంద న్నారు. ఆయా కార్యక్రమాలకు వెంటనే తగిన ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు సూచించారు. ఇదిలా ఉండగా, పోస్టల్ బ్యాలట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

పోస్టల్ బ్యాలట్లపై వైఎస్సార్సీ చేస్తున్న రాద్ధాంతం పట్ల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటమికి వైఎస్సార్సీ నేతలు కార ణాలు వెతుకుతున్నారని అన్నారు. ఎన్నికల కమిషన్, పోలీసుల తీరుపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఓట్ల లెక్కింపు రోజున పూర్తి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఇసికి, డిజిపికి లేఖ రాయాలని నిర్ణయించినట్టు బాబు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి పరిశీలకుడిని నియమించాలని టిడిపి డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. 175 నియోజకవర్గాలకు 120 మందిని మాత్రమే పరిశీ లకులను నియమించటం పట్ల తమ పార్టీ అభ్యం తరం వ్యక్తం చేస్తోందన్నారు. వెంటనే అన్ని నియో జకవర్గాలకు పరిశీలకులను నియమించాలని లేఖ రాయాలని ఈసందర్భంగా నిర్ణయించినట్టు చంద్రబాబు తెలిపారు..

ఓటమికి వైఎస్సార్సీ నేతలు కారణాలు వెతుకుతు న్నారని, ఇసి, పోలీసుల తీరుపై వైఎస్సార్సీ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. శుక్రవారం పార్టీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశం ఉంటుంద న్నారు. జూన్ 1న జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వాలని నేతలకు చంద్రబాబు ఆదేశించారు.. కౌంటింగ్ రోజు బందోబస్తుపై ఇసి, డిజిపికి లేఖ రాయాలని నిర్ణయించినట్టు తెలిపారు. పోస్టల్ బ్యాలట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు. వైఎస్సార్సీ చేస్తున్న రాద్ధాంతం పట్ల అప్రమత్తంగా ఉండాలని బాబు తన పార్టీ శ్రేణులకు దిశా,నిర్దేశం చేశారు. ఇదిలా ఉండగా, శుక్రవారం నాడు టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ భేటీ కానున్నారని తెలిసింది.

## చత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

### మహిళసహా ఇద్దరు మావోయిస్టులు మృతి

### దంతెవాడలో 10 మంది నక్సల్స్ లొంగుబాటు

### మహిళా నక్సల్ అరెస్టు

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో బుధవారం ఉదయం ఏడు గంటల సమ యంలో బందెపొర కొరంజెడ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులకు భద్రతా బలగాలకుమధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఓ మహిళా మావోయిస్టుఉంది. ఆమె మనీలాగా పోలీ సులు గుర్తించారు. ఆమెపై ఎనిమిది లక్షల రివార్డు ఉంది. ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు పేలుడు పదార్థాలు సామాగ్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ ఎదుట 10మంది మావోయిస్టులు లొంగిపో యారు. లొంగిపోయినవారు గతంలో పలు విధ్వం సకర సంఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పోలీ సులు తెలిపారు.

మావోయిస్టు ఉద్యమంలో ఉండలేక ఛత్తీస్‌ఘఢ్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆకర్షితులై లొంగిపోయినట్లు వారు తెలిపారని ఎస్పీ వెల్లడించారు. సుకుమా జిల్లా కేర్లపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిమెల్ అటవీ ప్రాంతంలో ఒక మహిళ మావోయిస్ట్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.



బుధవారం తాడేపల్లి, కొల్లిపర మండలాల్లోని ఇసుకరీచ్‌లను తనిఖీ చేసిన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ తుషార్ దూడీ, జెసి రాజకుమారి తదితరులు

## అక్రమ ఇసుకపై ఉక్కుపాదం

### ఎన్‌జిటి నిబంధనలు పూర్తిగా అమలు చేయాలి

### ఇసుక రీచ్‌ల తనిఖీల్లో కలెక్టర్ ఆదేశం

**అమరావతి, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో ఇసుక తవ్వకాలు జరగకుండా మైనింగ్, రెవెన్యూ, పోలీసు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్‌రెడ్డి ఆదేశించారు.. బుధవారం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ తుషార్ దూడీ, జెసి రాజ కుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో కలిసి సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు తాడేపల్లి, కొల్లిపర మండలాల్లోని ఇసుక రీచ్‌లను తనిఖీ చేశారు. తొలుత కొల్లిపర మండలంలోని బొమ్ముువానిపాలెం 14,15 ఇసుక రీచ్‌లను పరిశీలించారు. అనంతరం మున్నంగిలోని ఇసుక రీచ్‌ను, తాడేపల్లి మండలంలోని గుండెమెడ ఇసుక రీచ్‌లను పరిశీలించారు. రీచ్‌ల వద్ద 24 గంటలు పర్యవేక్షించేందుకు రెండు షిప్టు >>2

## మళ్లీ కచ్చితంగా అధికారంలోకి

### - సజ్జల రామకృష్ణా రెడ్డి



**విజయవాడ, మే29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ కచ్చితంగా అధికారంలోకి వస్తున్నాం, జూన్ 9న సిఎంగా జగన్ రెండవ సారి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ఈ విషయంలో పార్టీ కార్యకర్తలంతా సిద్ధంగా ఉండి, మన విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించాల న్నారు. మళ్లీ ప్రజా ప్రభుత్వానికే జన నీరాజనాలు లభిస్తున్నాయన్నారు.రాష్ట్రంలో మరో అయిదేళ్లు సంక్షేమం కొనసాగుతుందన్నారు. ఎన్నికల కమి షన్‌ను గుప్పెట్లో పెట్టుకుని డ్రామాలు ఆడాలని బాబు ప్రయత్నిస్తున్నాడన్నారు.ఓట్లు లెక్కింపుకు వెళ్లే ప్రతి కౌంటింగ్ ఏజెంట్ అత్యంత అప్రమ త్తంగా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.ఇదే సమయంలో ఎన్నికల కమీషన్ నిబంధనలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

వైఎస్సార్సీ రాష్ట్ర కౌంటింగ్ ఏజెంట్ల సమావేశంలో సజ్జల స్ఫూర్తిదాయక ప్రసంగం చేసారు. కూటమికి ఈ ఎన్నికలు తీవ్ర భంగపాటును కలిగిస్తాయ న్నారు. ఈ ఎన్నికలో వైనాట్ 175అనే నినాదంతో ప్రజల మధ్యకు వెళ్ళామన్నారు.సజ్జల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోను,కేంద్రంలోను ఇసి పనితీరు అనుమానం కలిగించేదిగా ఉందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలు మళ్లీ అమలు చేయాలంటే జగనే ఉండాలని ఆశించార >>2

## కలుషిత నీటి ఘటన

### ఆరుగురు విఎంసి అధికారులపై వేటు

**విజయవాడ,వేం29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మొగల్రాజపురంలో కలుషిత నీటి ఘటనలో ఆరుగురు విఎంసి అధికారులకు కమిషనర్ సస్పెండ్ చేసారు.ఈ ప్రాంతంలో పైపు లైన్లు ద్వారా వచ్చే నీటిని తాగవద్దని ఆదేశించారు. ప్రాంతానికి మంచినీటిని కుళాయిల ద్వారా అందించేందుకు నగరపాలక సంస్థ ఏర్పాట్లు చేసింది. మెగల్రాజపురంలోని సిఆర్ నగర్, పట మట వారి వీధి, శివగిరి,సున్నపు బట్టీలు, సమాధుల దగ్గర నివాశితుల్లో నివాశితులు కుళా యిలో వచ్చే నీరుతాగి అస్వస్థతకు గుర య్యారు. ముగ్గురు ఈ ప్రాంతవాసులు >>2

# పోలింగ్ విధులకు గైర్హాజర్

### 65 మంది ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు

### చిత్తూరు జిల్లా కలెక్టర్ పంజా

**చిత్తూరు, మే 29 ప్రభాతవార్త:** ఎన్నికల విధులకు గైర్హాజరైన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిపై చిత్తూరు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పంజా విసిరారు. చిత్తూరు జిల్లాలో ఈ నెల 13వ తేదీ సార్వత్రిక ఎన్నిల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల పోలింగ్ విధులకు గైర్హాజరైన 65 మంది ఉద్యోగులు, సిబ్బందిపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ సస్పెన్షన్ వేటు వేశారు. ఎన్నికల షెడ్యూల్ జారీ అయిన వెంటనే జిల్లా అధికార యంత్రాంగం మొత్తం ఎలక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో విధులు నిర్వర్తించాల్సి వుంటుంది. ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తారు.

ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల సమయంలో అప్పట్లో జిల్లాకు కలెక్టర్‌గా ఎవరు వుంటారో వారు జిల్లా ఎన్నికల అధికారిగా విధులు నిర్వర్తిస్తారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశం కీలకంగా వున్నప్పటికీ ఇందులో పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియ మరింత కీలకంగా వుంటుంది. జిల్లా ఎన్నికల అధికారి ఎన్నికల పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు ప్రక్రియను పక్కాగా చేపట్టి పూర్తి చేయడానికి ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అవసరమైన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని గుర్తించి వారికి ఎన్నికల పోలింగ్ విధులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారు. ఎన్నికల విధులకు నియమితులైన ఉద్యోగులు, సిబ్బంది తప్పనిసరిగా ఎన్నికల విధులకు హాజరు కావాల్సి వుంటుంది. ఈ మేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ జిల్లాలో పోలింగ్ పక్కాగా నిర్వహించడానికి అవసరమైన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని గుర్తించి వారికి ఎన్నికల విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల యంత్రాంగం ఎన్నికల పోలింగ్ విధుల హాజరుకు జారీ చేసిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో కలిసి 228 మంది ఎన్నికల పోలింగ్ విధులకు గైర్హాజరు అయ్యారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ తన వద్ద వున్న మిగులు సిబ్బందిని ఎన్నికల పోలింగ్ విధులకు వినియోగించి పోలింగ్ ప్రక్రియను పక్కాగా పూర్తి చేశారు.

ఈ క్రమంలో ఎన్నికల విధులకు హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేసిన వారిలో 228 మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది విధులకు హాజరు కాకుండా గైర్హాజరు అయ్యారని జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం తేల్చింది. వీరందరు ఎన్నికల పోలింగ్ విధులకు ఎందుకు గైర్హాజరు అయ్యారో సమాధానం ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ షోకాజ్ నోటీసులకు స్పందించిన ఉద్యోగుల్లో కొంతమంది తాము ఎన్నికల విధులకు ఇతర చోట్ల హాజరయ్యామని ఈ మేరకు తాము ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉత్తర్వులను జత చేసి సమాధానం పంపారు. మరికొంత మంది ఉద్యోగులు, సిబ్బంది ఎన్నికల విధులకు తాము గైర్హాజరు కావడానికి గల కారణాలను వివరిస్తూ సమాధానం ఇచ్చారు. షోకాజ్ నోటీసులు జారీ చేసిన వారి నుండి వచ్చిన సంజాయిషీలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ సంతృప్తికరంగా సమా ధానం ఇవ్వని 65 మంది ఉద్యోగులు, సిబ్బందిని గుర్తించి వారిపై సస్పెన్షన్ వేటు వేశారు.

## పాక్‌లో లోయలో పడిన బస్సు 28 మంది మృతి

5లో

## సామాజిక పెన్షన్లు రూ. 1939 కోట్లు విడుదల

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నెలవారి వృద్ధులకు, వితంతువులకు, దివ్యాం గులకు చెల్లించే పెన్షన్ మొత్తాలు రూ.1,939 కోట్లును ఎపి ప్రభుత్వం విడుదల చేసింది.ఈ మొత్తాలను 65,30,808 మంది పెన్షనర్లుకు చెల్లిస్తారు.ఈ విషయాన్ని ఏపీ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ మీడియాకు ఒక సమాచార పత్రం ద్వారా వెల్లడించారు.జూన్ 1న నగదు బదిలీ ద్వారా 47,74,733 మంది బ్యాంకు ఖాతాలకు డిబిటీ విధానంలో ఫించను సొమ్ము జమచేయనున్నటు తెలిపారు. జూన్ 1వ తేది నుంచి 5వ తారీఖు వరకు ఇంటింటికి వెళ్ళి 17,56,105 మంది లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు.

ఎన్నికల నియమావళి పాటిస్తూ ఫించన్లు పంపిణీ చేయాలని ఈ మేరకు జిల్లా కలెక్టర్లుకు ఆదేశాలు జారీ చేసారు.సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఫించను నగదు ఇచ్చే సచివాలయాల్లో పంపిణీ చేసింది.

మే లో బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి వారిని మరింత ఇబ్బందులు పెట్టింది. ఇప్పుడూ అదే విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఏ కారణం చేతనైనా డిబిటీ విధానం చెల్లింపు పరిధిలో ఉన్నవారికి ఇబ్బంది కలిగితే,వారికి ఇంటికి వచ్చి పెన్షన్ చెల్లిస్తారని సమాచారం. అందరికి పెన్షన్ అందుతుంది కాబట్టి సంబంధిత సమాచారాన్ని అనుసరించి బ్యాంకులకు వెళ్లడం మంచిది.ఎండలో పెన్షన్ దారులు వారి మాటలు విని ఎండల్లో అక్కడిక్కడికి ఎండలో వెళ్లనవసరం లేదని అధికారులు చెబుతున్నారు.



దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన ఆర్టీసీ డ్రైవర్

# విజయవాడలో రెచ్చిపోయిన గంజాయి బ్యాచ్

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి, డ్రైవరు పరిస్థితి ఆందోళనకరం

**విజయవాడ,మే29,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలోను, పరిసరాల్లోను గంజాయి బ్యాచ్ రెచ్చిపోతుంది. ఎవ్వరిపై పడితే వారిపై దాడులకు పాల్పడుతుంది. బుధవారం వేకువ జాములో నగరానికి చెందిన ఆర్టీసీ డ్రైవరుపై 65వ జాతీయ రహదారిపై గంజాయి మూక అకారణంగా దాడి చేసింది. తలపై తీవ్రంగా గాయపరిచింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత (తెల్లవారితే బుధవారం) వరంగల్ నుంచి కార్గో వాహనం నడుపుతూ విజయవాడకు వస్తున్న స్థానిక గవర్నర్‌పేట డిపో-1కి చెందిన ఆర్టీసీ డ్రైవర్ సిహెచ్‌ఎస్ రావుపై అల్లరి మూకలు దాడి చేసాయి. ఇబ్రహీంపట్నం కూడలి దాటిన తరువాత దాడి జరిగింది. నిందితులంతా గంజాయి మత్తులో జోగుతూ రన్నింగ్‌లో ఉన్న బస్సుకు కారును అడ్డంగా పెట్టారు. డ్రైవరు బస్సు దిగి వారిని కారు పక్కకు పెట్టమని అడుతుండగా అతని తలపై పదునైన ఆయుధంతో దాడి చేసారు. చేతులపైనా మరణాయుధాలతో దాడి చేసారు. కిందపడేసి విక్షణ లేకుండా తొక్కారు. దగ్గరకు రాబోయిన ఆటూగా వచ్చిన వారిని బెదిరించారు. అయిన పుటికి వారు తెగించి ముందుకు రావడంతో కారులో ఎక్కి పరారయ్యారని సమాచారం. నందిగామ శివారు అనాసాగరం నుంచి బైపాస్ రోడ్డు నుంచి ఇబ్రహీంపట్నం కూడలి,ఆపై వరకు గంజాయి బ్యాచ్ తరచు అర్ధరాత్రి పలు వాహనాలపై దాడి చేయడం,వలువులని గాయ పరుస్తున్నట్లు ఆ ప్రాంతాల వారు చెబు తున్నారు. నైట్ పెట్రోలింగ్ సిబ్బంది ఈ సమాచారాన్ని పట్టించుకోవడం లేదని, కనీసం సిసి పుటేజీలు చూస్తున్నట్లు లేదనిఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో డ్రైవరుపై దాడి జరిగింది. తీవ్రంగా గాయపడిన అతనికి విద్యాధరం ఆర్టీసీ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స జరిపి, మెరుగైన వైద్యం కోసం విజయవాడ జిజిహెచ్‌కు తరలించారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

# భారీగా కేంద్ర బలగాలు

>> పునకు సుశిక్షితులైన సిబ్బందిని నియ మించుకోవాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపు ఎంపిక అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ముందుగానే నిర్వహించాలన్నారు. అదే విధంగా హై స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యంతో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లను కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. కౌంటింగ్ అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది మొబైల్ ఫోన్స్ డిపాజిట్‌కు ప్రత్యేకంగా కౌంటర్లనుకూడా ముందుగానే ఏర్పాటు చేసుకోవాల న్నారు. గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను, అనధికార వ్యక్తులను, ఇతరుల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంగణాల్లోకి అనుమతించకుండా పటిష్టమైన పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఐపిఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూముల వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో పటిష్టమైన మూడు అంచెల భద్రత కొనసాగుతున్నదని, ఓట్ల లెక్కింపులో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సంబంధిత వివరాలను అంటే ఏ రౌండు, ఎన్ని గంటలకు, ఎన్ని టేబుళ్లపై ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతున్నది అనే వివరాలను రాతపూర్వకంగా సంబంధిత అభ్యర్థులకు, ఎన్నికల ఏజెంట్లకు ముందుగానే తెలియజేయాలన్నారు. పాత్రికేయు లకు ప్రత్యేకంగా మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు పోలింగ్ యంత్రాలను తరలించే మార్గాలు, అభ్యర్థులు, ఏజెంట్లు వెళ్లడానికి వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామన్నారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సంబంధించి సాధారణ ఓట్ల లెక్కింపు విషయంలో ఆయా రాజకీయ పార్టీల లెక్కింపు ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని పునరుద్ఘాటించారు. పోస్టల్ బ్యాలెట్లపై రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిశీలిస్తా మన్నారు. వారికి వివరణాత్మకంగా సమాచారం ఇస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు ఓటు వేసుకున్న అల్లర్లలో ఎవ్వరిని అన్యాయంగా కేసుల్లో ఇరికించలేదని స్పష్టం చేసారు. ప్రతి కేసుకు సంబంధించి ఫిర్యాదులతో పాటు, నేరారోపణలకు సంబంధించి కచ్చితమైన సాక్ష్యాధారాలున్నాయ న్నారు. నిందితులు నేరానికి పాల్పడుతున్న అంశాలకు సంబంధించి సిసి పుటేజీలు, వెబ్ కాస్టింగ్, వీడియోలు అన్ని పరిశీలించిన తరువాతే కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో అనుచిత విమర్శలు సరికాదన్నారు. పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసుకున్న ఘటనలపై పల్నాడు డిపిఒ, గోప్యతను పాటించి నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దానిపై ఆయనకు నోటీసును ఇచ్చామన్నారు. ఆయనపై ఫిర్యాదులు నిజమైతే చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కౌంటింగ్‌కు ముందస్తు ఏర్పాట్లపై వర్చువల్‌గా నేడు కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ విలువైన మార్గదర్శకాలు జారీ చేసారన్నారు. రాష్ట్ర పోలీసు నోడల్ అధికారి అడిషనల్ డిజిపి బాగ్చి, అదనపు సిఈఓ ఎమ్.ఎన్.హరేంధ్రప్రసాద్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఉక్కుపాదం

>> లుగా నియమించిన బృందాల్లోని సిబ్బందితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించా లన్నారు. ఎన్జీటీ నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో రీచ్‌ల్లో తవ్వకాలు జరగకుండా అనుమతులు పొందిన పరిధిలోనే మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలుజరిగేలా మైనింగ్ శాఖ అధికారుల తోపాటు పోలీసు, రెవెన్యూ, శాండ్ కమిటీలోని ఇతర శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించా లని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నట్లు గుర్తించితే, వెంటనే పోలీసు శాఖ అధికారులు కేసులు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కమిటీ అయినందున కమిటీలోని సభ్యులందరూ అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, జిల్లాలో ఎన్జీటీ తీర్పునకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. అక్రమంగా ఇసుక తవ్వకాలపై వచ్చే ఫిర్యాదులపై కమిటీ సభ్యులందరూ క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన నిర్దేశించిన ఫార్మాట్‌లో నివేదిక ఇవ్వాలని అన్నారు. అనుమతి పొందిన ఇసుక రీచ్‌లతోపాటు ఇతర ప్రాంతాల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక త్వకాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ, మైనింగ్, రవాణా, ఇతరశాఖల అధికారులు నిరంతరం పెట్రో లింగ్ నిర్వహించాలన్నారు. ఇసుకరీచ్‌ల తనిఖీ కార్యక్రమంలో గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీకర్, జిల్లా ఇసుక కమిటీ కన్వీనర్, మైనింగ్ శాఖ డిడి చంద్రశేఖర్, జిల్లా ఎస్ఇబి అదనపు సూపరింటెండెంట్ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీదేవి, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వందనం తదితరులు పాల్గొన్నారు.



రాజ్‌కోట్‌లో బుధవారం గేమ్‌జోన్ మృతుల అంత్యక్రియలకు పెద్ద సంఖ్యలో హాజరైన జనం

# నేడు కేరళకు రుతుపవనాలు

## జూన్ 1,2 తేదీల్లో పలు రాష్ట్రాల్లోకి...

## 2 రోజుల్లో ఎపి, తెలంగాణలో భారీ వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే29:** దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రజలు ఎండ తీవ్రతతో సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ (ఐఎండీ) శుభవార్త తెలిపింది. మే 30వ తేదీన ఎప్పుడైనా రుతు పవనాలు భారత సరిహద్దుల్లోకి ప్రవేశించవచ్చని పేర్కొంది. గురువారం సాయంత్రం కల్లా రుతుపవనాలు కేరళకు చేరుకోవచ్చు. ఈసారి రుతుపవనాలు కేరళలో సమయం కంటే ముందే వస్తున్నాయి. అయితే ఇప్పటికే భారీ వర్షాలు,సీటి ఎద్దడితో కేరళ అల్లాడిపోతోంది. కేరళలో రుతుపవనాలకు ముందు కురిసిన వర్షాలు త్వరలో రుతుపవనంగా మారను న్నాయని ఐఎండీ పేర్కొంది. బుధవారంనాడు కొట్టాయం, ఎర్నాకులం జిల్లాల్లో రెడ్ అలర్ట్,మరో మూడు జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అంతేకాకుండా కేరళతో పాటు పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్,అస్సాంలోని కొన్ని ప్రాంతాలకు జూన్ 1,2 తేదీల నాటికి చేరుతాయి. మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎగువభాగం,పశ్చిమ బెంగాల్‌కు మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయి. మొత్తంగా జూన్ 10లోపు రుతుపవనాలు పూర్తిగా దేశమంతటా విస్తరించనున్నాయని ఐఎండీ తెలిపింది. నైరుతి రుతుపవనాలు సాధారణంగా జూన్ 1 నాటికి కేరళలోకి ప్రవేశిస్తాయి. కానీ ఈసారి రెండు రోజుల ముందు ప్రవేశిస్తున్నాయి. సాధారణంగా ఇది ఉప్పెనతో ఉత్తరంవైపు కదులుతుంది. జూలై 15 నాటికి దేశం మొత్తాన్ని కవర్ చేస్తుంది. దీనికి ముందు మే22న రుతుపవనాలు అండమాన్, నికోబార్‌ను దీవులను తాకాయి. దేశంలో ఎల్‌నినో వ్యవస్థ బలహీనపడి లా నినా పరిస్థితులు చురుగ్గా మారుతున్నాయని, ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. సమయానికి ముందే రుతుపవనాలు దేశంలోకి రావడమే దీనికి కారణమని తెలిపింది. అదే సమయంలో ఈ నినాతో పాటు హిందూ మహాసముద్ర ద్విధ్రువం(ఐఒడి) పరిస్థితులు కూడా అనుకూలంగా ఉంటాయి.

# అధికారంలోకి

>> న్నారు. అందుకే వృద్ధులు,మహిళలతో సహా పెద్ద ఎత్తున తరలివచ్చి తమ పార్టీకి ఓటు వేశారన్నారు. పెరిగిన పోలింగ్ శాతం తమ పార్టీకి అనుకూలమన్నారు. ఎన్నికల్లో గెలవడానికి చంద్రబాబు అమలు సాధ్యంగాని వాగ్దానాలతో మేనిఫెస్టో జనం ముందుకు తీసుకుని వచ్చా రన్నారు. ప్రజలు ఈ విషయాన్ని నమ్మలేదన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏ వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. ఈ విషయం ప్రజలకు తెలుసునన్నారు. తామేప్పుడు వర్గ రాజకీయాలు చేయలేదన్నారు. అందుకే ప్రజలందరూ తమతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో మూడు జిల్లాల్లో చోటు చేసుకున్న అల్లర్లకు టిడిపి బాధ్యత వహించాలన్నారు. మళ్లీ జగన్ సిఎం కావడాన్ని చంద్రబాబు ఆపలేరన్నారు. ప్రజా నిర్ణయాన్ని తలకిందులు చేసే శక్తి అతని లేదన్నారు. సిఎం జగన్‌పై పనికిమాలిన చోటా నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. వారికి ఎన్నికల ఫలితాలే గట్టి బుద్ధి చెబుతాయన్నారు. మాచర్ల పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో వాస్తవాలను బయటకు రాకుండా ఏకపక్షంగా ఈసి నిర్ణయాలు తీసుకుంటున్నారు. మనం మంచి మెజార్టీతో రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకుంటామన్నారు. రాష్ట్ర ప్రజలు మనతోనే ఉంటారని సిఎం జగన్ విశ్వసనీయత తగినట్టుగానే మన 161 సీట్లు లభిస్తాయన్నారు. 23 ఎంపీ సీట్లు గెలుచుకుంటామన్నారు. విశాఖలోనే మన ప్రమాణ స్వీకారం జరుగుతుంద న్నారు. వాలంటీర్లకు, ఇతర ఒప్పంద, తాత్కాలిక ఉద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు.

# అటు వానమబ్బులు



రెమాల్ తుఫాన్‌తో అల్లకల్లోలంగా మారిన సముద్రం

>> చేసారు. అలాగే దేశరాజధానిలో విద్యుత్ డిమాండ్ కూడా గణనీయంగాపెరిగింది. 8302 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉన్నట్లు తేలింది. వేసవి వడగాడ్పులతో విద్యుత్వినియోగం భారీగాపెరిగింది. కూలర్లు, ఎయిర్‌కండిషనర్ల వినియోగం భారీగాపెరిగింది. ఇక థార్ ఎడారి ప్రాంతం రాజస్థాన్‌లో కూడా 51 డిగ్రీలు నమోదు కాగా ఫలోడిలో 50.8 డిగ్రీలు నమోదైంది. హర్యానాలోని సిర్సాలో 50.3డిగ్రీలు సెల్సియస్ ఉన్నట్లు వాతావరణశాఖ ప్రకటించింది. దక్షిణ రాజస్థాన్ జిల్లాలో బార్మెర్, జోధ్‌పూర్, ఉదయ్‌పూర్; సిరోహి, జాలోర్ జిల్లాల్లో నాలుగు డిగ్రీలు తగ్గి నమోదయింది. అరేబియా సీనుంచి పవనాలు ఎక్కువ వీస్తుండటంతో కొంతమేర వడగాడ్పులు తగ్గాయి. వాయవ్య భారతంలో కొంత మేర వేసవి వడగాడ్పులు తగ్గుముఖం పట్టాయని వాతావరణశాఖ అంచనావేసింది. బంగాళా ఖాతంలో రుతుపవనాల రాక పెరుగుతుండగా, గుడుపారం నుంచి ఉత్తరప్రదేశ్‌లో గరిష్ఠఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని అంచనావేసారు. ఓవైపు వేసవి ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు ఇబ్బందులే బయటకు రాలేనిపరిస్థితి ఉండే మధ్యాహ్నం రెండున్నర గంటల తర్వాత ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో వర్షం కురవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఢిల్లీ, యుపి, రాజస్థాన్‌లోవేసవి తాపం జనజీవ నాన్ని అతలాకుతలంచేస్తుంటే ఈశాన్యరాష్ట్రాల్లో రెమాల్‌తుఫాను భీభత్సంతో అక్కడి జనజీవనం అస్తవ్యస్తం అయింది. మిజోరామ్‌లోనిఐజ్వాల్ జిల్లాలో రాళ్లక్వారీలో కొండచరియలు విరిగిపడి 29 మంది చనిపోయారు. అలాగే అసోం, మణిపూర్ వంటి ఈశాన్యరాష్ట్రాల్లో వర్షాలు ఆకలాకుతలం చేస్తున్నాయి. మణిపూర్‌లోని కాంగ్పోక్పీ జిల్లా మొత్తందేశంలోని ఇతరప్రాంతంతో రాకపోకలు కట్ అయిపోయాయి. రేమాల్ తుఫాను భీభత్సంతో విద్యుత్, మంచి నీరు, ఇతర అత్యవసర సర్వీసులన్నీ నిలిచిపో యాయి. అసోంలో అయితే బ్రోర్నాని నదికి వరదలు ఉధృతంగా రావడంతో అనేక గ్రామాలు నీటమునిగాయి. రాష్ట్రంలోని నాగోన్ జిల్లాలోని కామ్‌పూర్‌ప్రాంతంలో పరిస్థితి అధ్వాన్నంగా తయారయింది. హైడ్రో ఎలక్ట్రిక్ విద్యుత్‌ప్రాజెక్ట్ లకు సంబంధించి రెండుప్రాజెక్టుల వరదగేట్లను తెరవడంతో లోతట్టు గ్రామాలన్నీ నీటమునిగాయి. రేమాల్ తుపానుతో రాష్ట్రంలో అతిభారీ వర్షాలు అపారనష్టం కలిగించాయి. కామ్‌పూర్‌ప్రాంతంలోని ఒక చెక్కువంతెన కొట్టుకునిపోయింది. దిమా హసావో జిల్లాలోకూడా ఇదేపరిస్థితి నెలకొంది. ఒకరు చనిపోగా 17 మందికి తీవ్రగాయాలయినట్లు రెవెన్యూ అధికారి లెక్కలు తేల్చారు.

## అధికారులపై వేటు

>> ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ మరణించి నట్లు వారి కుటుంబసభ్యుల ఆరోపణ. ప్రస్తుతం ఈ ప్రాంతంలోని 30మందికిపైగా వాంతులు, విరోచనాలు, జ్వరం వంటి లక్షణాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఘటనపై ప్రజా సంఘాలు, ఆ ప్రాంత వాసుల ఆందోళన నేపథ్యంలో అక్కడ ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసారు. ఈ క్రమంలో మంచినీటి కుళాయిల నీటిని నమూనాలు తీసి, పరి క్షించిన అధికారులు అవి కలుషితమైనట్లు నిర్ధార ణకు వచ్చారు. ఇందుకు ఆరుగురు ప్రజారోగ్య శాఖ లోని అసిస్టెంట్ అధికారులనుబాధ్యులను చేస్తూ నగరపాలకసంస్థ కమిషనర్‌సస్పెండ్ చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 30-05-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి ఉ.11.44,
ధనిష్ఠ ఉ.7.30,
వర్జ్యం మ.2.19-3.50,
దు.ఉ.10.02-10.54, 2) మ.3.16-4.08
శుభసమయం ఉ.7.30-8.18,
సా.6.00-6.45
రాహుకాలం మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభించి విజయం సాధిస్తారు.

**వృషభం :** తాగాదాలకు దూరంగా వుండండి. అన్ని విధాలా మౌనంగా వుండటం మంచిది.

**మిథునం :** ఆర్థిక పరిస్థితిలో ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగులకు అదనపు పనిభారం పెరుగుతుంది.

**కర్కాటకం :** గ్రహ ఫలిస్తుంది. వ్యవ హారాలలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**సింహం :** పనులలో ఎదురైన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి. కోప తాపాలకు దూరంగా వుండండి.

**కన్య :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో పనుకుంటూ పాల్గొంటారు.

**తుల :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో పనుకుంటూ పాల్గొంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు :** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**మకరం :** అనుకోని ప్రయాణాలు లాభి స్తాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**కుంభం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**మీనం :** ఉద్యోగ, వివాహ యత్నాలు, సాగిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

- శ్రీమతి మలుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఆధునీకరించిన రైల్వే సీనియర్ డిపిఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిఆర్ఎం వినీత్‌సింగ్

## రైల్వే కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

### - డిఆర్ఎం వినీత్ సింగ్

**గుంతకల్లు రైల్వే, మే 29 ప్రభాతవార్త:** రైల్వే కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసి, సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిఆర్ఎం వినీత్ సింగ్ కోరారు. రాబోయే రోజుల్లో వస్తున్న ఆధునిక, సాంకేతిక అవసరాలను, ఆధునికతను దృష్టిలో ఉంచుకుని రూ.52లక్షల రూపాయలు వ్యయంతో ఆధునికరించిన సీనియర్ డిపిఓ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక ప్రపంచంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఉంచుకోవాలన్నారు. విశ్రాంతి, అల్పాహార కేంద్రాన్ని రైల్వే మహిళా సంక్షేమ సంఘం డివిజనల్ అధ్యక్షురాలు అంజనీ సింగ్, ఉపాధ్యక్షురాలు సునితలు ప్రారంభించారు. అదనపు డిఆర్ఎం సుధాకర్, రైల్వే ఉన్నతాధికారులు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జయశంకర్ చౌహాన్, రామకృష్ణ, కుందా ప్రదీప్‌బాబు, అక్కిరెడ్డి, మనోజ్, శ్రావణ్‌కుమార్ కార్పిల్ అరోరా, జి.వలీ, రాజశేఖర్‌నాయక్, రంజిత్ కుమార్, రామస్వామి, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని

## 'పిన్నెల్లి' పైశాచికత్వం



బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో పుస్తకావిష్కణ చేసిన పార్టీ నేతలు దేవినేని, అశోక్‌బాబు,బుద్ధా వెంకన్న తదితరులు

### - జగన్‌రెడ్డి అండ చూసుకునే 'పిన్నెల్లి' దుర్మార్గాలు

### - 'పిన్నెల్లి పైశాచికత్వం' పుస్కావిష్కరణలో టిడిపి నేతలు

**అమరావతి, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం అండ చూసుకుని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పైశాచికత్వం తారాస్థాయికి చేరిందని టిడిపి నేతలు ఆరోపించారు. 'పిన్నెల్లి' అరాచకాలు, దోపిడీ విధానాలు అంటూ 'పిన్నెల్లి పైశాచికత్వం' అనే పుస్తకాన్ని టిడిపి రూపొందించింది. ఈ పుస్తకాన్ని టిడిపి నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, పరుచూరిఅశోక్‌బాబు, బుద్దా వెంకన్న, పిల్లి మాణిక్యరావు, మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, దారూనాయక్, హైకోర్టు న్యాయవాది పారా కిశోర్ తదితరులు బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడారు. మాజీ మంత్రి దేవినేని మాట్లాడుతూ, టిడిపి పాలనలో ప్రశాంతంగా ఉన్న పల్నాడులో వైఎస్సార్సీ పాలనలో పల్నాడు వల్లకాడుగా మారిందన్నారు. పిన్నెల్లి పైశాచికత్వం, రూ.2లక్షల ఆదాయం, నుంచి రూ.2వేల కోట్ల స్థాయికి ఎలా ఎదిగారో జగన్ నేర సామ్రాజ్యానికి సంబంధించిన ఓ కేస్ కస్టడీ అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షం లేకుండా చేసేందుకు పిన్నెల్లి ఏ విధంగా నామినేషన్లు లేకుండఆ చేశారో , అదే విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంభించాలంటూ పిన్నెల్లిని ఆదర్శంగా జగన్ తన ఎమ్మెల్యేలకు చూపించారన్నారు. మాచర్లలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సమయంలో పిన్నెల్లిని ఉద్దేశించి జగన్ మోహన్ రెడ్డి మాట్లా డుతూ, నా స్నేహితుడు, మంచి వాడు, సౌమ్యుడు, .. మీరు గెలిపిస్తే మరింత పైకి తీసుకెళ్తానని ప్రజలతో చెప్పారని గుర్తుచేశారు. అందుకే పిన్నెల్లి ఈవిఎంలను ధ్వంసం చేసేందుకు సాహించారన్నారు. ఈవింఎలను బద్దలు కొట్టినవారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి.. పిన్నెల్లి వీడియో బయటకు వెలా వచ్చిందో విచారణ చేయాలని సిగ్గువిడిచి మాట్లాడారని అన్నారు. పిన్నెల్లి చేసిన అరాచకాల్లో 79 కేసులు, ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీలపై చేసిన దాడులకు సంబంధించినవే అని అన్నారు. చేరెడ్డి మంజుల అనే టిడిపి పోలింగ్ ఏజెంట్‌పై పిన్నెల్లి అనుచరులు గొడ్డలితో దాడి చేసినా మంజుల ఎక్కడా వెనక్కి తగ్గకుండా పోలింగ్ ప్రక్రియలో పాల్గొందని తెలిపారు. పల్నాటి పౌరుషాన్ని తెలియజేసిందని దేవినేని అన్నారు. సరస్వతి పవర్ భూముల కుంభకోణంలో పిన్నెల్లి సోదరులు రైతులపై దాడులు చేశారని, అప్పట్నుంచి పిన్నెల్లి అరాచకాలు మొదల య్యాయని అన్నారు. సిఐపై పిన్నెల్లి దాడులు చేసినా వైఎస్సార్సీ పాలనలో పట్టించుకోలేదని అన్నారు. ఇలాంటి పిన్నెల్లికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. రానున్న కాలంలో పిన్నెల్లి తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. పిన్నెల్లిపై ఉన్న కేసులన్నింటినీ కోర్టులో నిరూపించి తగిన శిక్షణ పడేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

మాచర్లలో 'పిన్నెల్లి' అరాచకాలు: బుద్ధా వెంకన్న మాచర్ల నియోజకవర్గంలో వైఎస్ హయాంలో దేవాల యాల్లో విగ్రహాలను దొంగతనం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇచ్చారని అన్నారు. ఆ ఎన్నికల్లో ఆయన గెలిచాడని, అప్పటి నుంచి ఆయన, అతని సోదరుడు చేసే అరాచకాలుకు అడ్డు రాకుండా ఏకచత్రాధిపతిగా ఏలుతు న్నారన్నారు. పిన్నెల్లి పైశాచికత్వానికి అంతులేకుండా పోయిందన్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని పినెనల్లి రూ.2వేల కోట్లు దోపిడీ చేశారన్నారు. పిన్నెల్లి పాలనలో 8 హత్యలు, 79 దాడులు జరిగాయన్నారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలపై దాదాపు 51 దాడులు జరిగాయని తెలిపారు. ఎన్నికల రోజుల మేం మాచర్లకు వెళితే మా తరపున వచ్చిన లాయర్ కిశోర్‌పై కూడా దాడి చేసి తల పగలగొట్టార న్నారు. అందుకే పిన్నెల్లిపై పైశాచికత్వంపై నేడు ఓ పుస్తకాన్ని విడుదల చేసినట్టు తెలిపారు.

# తిరుమల సమాచారం

## నేడు తిరుమలకు కేంద్ర మంత్రి అమిత్‌షా

### - వేకువజామున వెంకన్న దర్శనం



**తిరుమల, మే 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులకోసం కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షా నేటి సాయంత్రం(గురువారం)తిరుమలకు వస్తున్నారు. ఆయన రాకకోసం జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి అధికార యంత్రాంగం ,విజిలెన్స్ విభాగం భద్రత చర్యలు చేపట్టింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియడంతో దేవదేవుని ఆశీస్సులకోసం వస్తున్నారు. హోమ్‌మంత్రి అమిత్‌షా కుటుంబంతో సహా తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. నేటి సాయంత్రం 6గంటలకు తిరుమలలోని వకుళమాత అతిథిగృహంలో బసచేయనున్నారు. ఆ ప్రాంతం అంతా భద్రత వలయంలో ఉంది. బుధవారం సాయంత్రం బిడిటీమ్, భద్రత దళాలు వకుళమాత ప్రాంతంలో నిశితంగా తనిఖీలు చేశారు. గదులను పరిశీలించారు. పూర్తిభద్రత వలయంలో షా పర్యటన సాగనుంది. గురువారం సాయంత్రం తిరుమలకు వస్తున్న కేంద్రహోమ్‌మంత్రి రాత్రికి ఇక్కడే బసచేస్తారు. శుక్రవారం వేకువజామున స్వామివారి అభిషేకసేవలో పాల్గొనే అవకాశంఉంది.

## తిరుమలలో ఆక్రమణలపై కొరడా




**తిరుమల, మే 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లోని ఎస్వీషాపింగ్ కాంప్లెక్స్ ప్రాంగణంలో రెవెన్యూ విభాగం కేటాయించిన దుకాణాల స్థలం కంటే అదనంగా ఆక్రమించుకుని వ్యాపారాలు సాగిస్తున్నవారిపై టిటిడి విజిలెన్స్, రెవెన్యూ అధికారులు కొరఢా ఝుళిపించారు. బుధవారం సాయంత్రం షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంగణంలో పుట్‌పాత్‌లను ఆక్ర మించుకుని అడ్డదిడ్డంగా వ్యాపారాలు చేస్తు న్నారు. అనధికార వ్యాపారాలపై దాడులు చేశారు. ఆక్రమించుకున్న వ్యాపారాల వస్తు వులు, అనేక రకాల ఫర్నీచర్స్, ఇతరత్రా వస్తువులను విజిలెన్స్ అధికారులు రెవెన్యూ గోడౌన్‌కు తరలించారు. ఇదివరకే ఆక్రమణలపై హెచ్చరికలు చేసినా తాజాగా జరిగిన ఆక్రమణలపై కొరడాతో వ్యాపారుల్లో ఆందోళన ఎక్కువైంది.

## శ్రీవారి సేవలో అమెరికన్ కౌన్సిల్

**తిరుమల, మే 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం అమెరికన్ కౌన్సిల్ జనరల్ ఎరిన్ ఎలెజిబిత్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆమె ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు ఆమెకు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



# పోస్టల్ బ్యాలట్‌తో వైఎస్సార్సీ గల్లంతు

### - 90శాతం వ్యతిరేకంగా ఓట్లు పడ్డాయని ఓట్లు తగ్గించే కుట్ర

### - ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు

**అమరావతి, మే29, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఓట్ల లెక్కింపులో పోస్టల్ బ్యాలట్‌తోనే వైఎస్సార్సీ గల్లంతు అవ్వటం ఖాయమని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు అన్నారు. రాష్ట్రానికి పట్టిన వైఎస్సార్సీ క్యాన్సర్‌కు మందు జూన్ 4న రాబోతోందని అన్నారు. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు.. ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలట్‌మీద ఇచ్చిన సర్క్యులర్‌పై వైఎస్సార్సీ నాయకులకు వచ్చిన భాషలో మాట్లాడుతున్నారని అన్నారు. ఏదైనా కాగితం ఇచ్చినపుడు దాన్ని ముందు వైఎస్సార్సీ నాయకులు చదవాలని, లేకపోతే ఎవరితోనైనా చదించుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ లాంటి వ్యవస్థతో పిచ్చి పిచ్చిగా మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. అసలు టిడిపి నేతలు ఏమడిగారు? ఎన్నికల కమిషన్ ఏం ఇచ్చింది? అని వైఎస్సార్సీ నాయకులు పూర్తిగా తెలుసుకుంటే మంచిదని అన్నారు. అవేవి తెలియకఉండా, ఏదో 10 మంది వైఎస్సార్సీ నాయకులు వెళ్లి ఎన్నికల కమిషన్‌కు ఒక కాగితం ఇచ్చి బయటకు వచ్చి టిడిపి, ఎన్నికల కమిషనర్ కలిసిపోయిందని మాట్లాడుతున్నారని అన్నారు. టిడిపి వైరస్ ఎన్నికల కమిషన్‌కు సోకిందని 'సజ్జల' మాట్లాడటం సమంజసం కాదన్నారు. టిడిపి వైరస్ కాదని అన్నారు. వైఎస్సార్సీనే క్యాన్సర్ అని అన్నారు. పలానా రూల్స్‌లో బ్యాలట్ పేపర్ మీద ఆర్వో పాస్‌మెయిల్, సిగ్నేచర్ లేకపోతే రిజక్ట్ చేసే ప్రొవిజనల్ లేదని మేం ఎన్నికల కమిషన్‌ను అడిగామని గుర్తుచేశారు.. ఎన్నికల కమిషనర్ ఇచ్చిన సర్క్యులర్ రూల్‌లో ఉందని, కౌంటింగ్ అపుడు ఆర్వోలకు తెలియకుండా ఇన్‌వాలిడ్ అని పక్కన పెడతారని ముందుగా చెప్పామన్నారు. పోస్టల్ బాలట్ ఇచ్చినపుడు 13(ఏ) ఉందని, గజిటెడ్ ఆఫీసర్ స్టాంప్ వేయకపోవటంతో



ఓటరు తప్పుకాదని, అది ప్రభుత్వ బాధ్యత కాబట్టి ఇలాంటి వాటిపై ఎన్నికల కమిషన్ క్లారిఫై చేయాలని, అందుకోసం సర్క్యులర్ ఇవ్వాలని అడిగినట్టు తెలిపారు. తాము మరలా మే18న ఎన్నికల కమిషన్‌ను కలిసి దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. అందుకే ఎన్నికల కమిషన్ సానుకూలంగా స్పందించి ఢిల్లీ అధికారులతో మాట్లాడి మే25న క్లారిఫై ఇచ్చారన్నారు. ఈమేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన సర్క్యులర్‌లో పేరా 3లో పార్ట్10లో ఈ అంశానికి సంబంధించిన రూల్ ఉందన్నారు.

## హత్యాయత్నం కేసులో టిటిడి డిప్యూటీ ఇఇ శ్రీలక్ష్మి అరెస్టు

**తిరుపతి, మే 29ప్రభాతవార్తప్రతినిధి:** నివాస ముంటున్న అపార్టుమెంట్ ప్రాంతంలో గొడవలు పడి, చివరకు ఎదురింట్లో నివాసముంటున్న వ్యక్తిపై కాపుకాచి హత్యాయత్నానికి పాల్పడిన కేసులో టిటిడిడిప్యూటీ ఇఇ శ్రీలక్ష్మిని తిరుపతి పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి ఎన్జీఓ కాలనీలో శ్రీనివాస నిలయంలో నివాస ముంటున్న ఎన్.వెంకటశివారెడ్డి ఎదురింట్లో టిటిడి డిప్యూటీ ఇఇ శ్రీలక్ష్మి, ఆమె భర్త తిప్పన గిరీశ్‌చంద్రారెడ్డి కాపురముంటున్నారు. వీరికి పలురకాలుగా ఆర్థిక విషయాలపై అప్పులు ఉన్నాయి. అప్పులు ఇచ్చినవారు అపార్టు మెంట్‌కు చేరుకుని గొడవపడుతుండటంతో వెంకటశివారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయమని ప్రోత్సహించేవాడని ఆరోపణలు. ఈ ఆరోపణ లతో తరచూ వారి మధ్య వివాదాలు చెలరేగాయి. దీంతో ఆయనపై కక్షపెంచుకున్న శ్రీలక్ష్మి కుటుంబం వెంకటశివారెడ్డిని హతమార్చాలని పథకం పన్నాడు. ఇందుకు కాపుకాచి ఎన్జీవో కాలనీలో ద్విచక్రవాహనంపై వస్తున్న అతనిని శ్రీలక్ష్మి, గిరీష్‌చంద్రరెడ్డి, కొర్లగుంట రమేశ్, ధర్మలింగం కేశవన్ మచ్చుకత్తితో దాడిచేశారు. ఆపై హత్యాయాత్నానికి పాల్పడ్డారు. దీనిపై అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో నలుగురు నిందితులుగా తేలడంతో బుధవారం అరెస్టు చేసినట్లు తిరుపతి డిఎస్పీ రవిమనోహరాచారి తెలిపారు.

## తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో

### 61 రోజులకు రూ.38,02 లక్షల హుండీ ఆదాయం

**జగ్గయ్యపేట, మే 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి స్వయంభూ శిలావల్మీక శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలోని హుండీలను 61 రోజుల అనంతరం బుధవారం దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారులు లెకి ్కంచారు. పర్య వేక్షణాధికారి వేదాద్రి దేవస్థాన కార్య నిర్వ హణాధికారి ఎస్ హేమలత, భక్తుల సమక్షంలో హుండీలు తెరిచి కానుకలను లెక్కించారు. శ్రీస్వామివారి దేవస్థాన హుండీల ద్వారా రూ.37,40,590లు, శ్రీమల్లేశ్వం స్వామి వారి దేవస్థానం ద్వారా రూ.51, 791లు, అన్నదాన హుండీ ద్వారా రూ.9,740లు, వెరసి మొత్తం రూ.38,02, 121ల నగదు ఆదాయం లభించినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సి జయప్రకాష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో పరిటాల సేవాసమితి, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ఆలయ సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన చెప్పారు.

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి జాతీయ ర్యాంక్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అతిపెద్ద విశ్వవిద్యాలయం సరసన నిలుస్తున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి చెందుతూ తన ప్రత్యేకతను చాటుకుంటుంది. ఈ క్రమంలో గడిచిన నెల రోజుల్లోపే మరోకసారి జాతీయ స్థాయిలో తన ఉనికిని చాటుకుని మెరిసింది. ది వీక్-హాన్సా రీసెర్చ్-బెస్ట్ యూనివర్సిటీ సర్వే - 2024 ర్యాంకింగ్స్ లో మల్టిడిసిప్లినరీ యూనివర్సిటీ కేటగిరిలో జాతీయ స్థాయిలో 16వ ర్యాంకును రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకును కైవశం చేసుకుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంటెలెక్చువల్ రిసోర్సెస్ - ప్యాకల్టీ రీసెర్చ్, అకాడమిక్ ప్రోగ్రామ్స్,స్టూడెంట్స్ అడ్మిషన్స్,ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్,ఎక్స్‌ట్రా కరిక్యూలర్ యాక్టివిటీస్, ప్లేస్‌మెంట్ ఆధారంగా ద వీక్ హాన్సా రీసెర్చ్ ర్యాంకులను కేటాయించినట్లు విసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,బోధన, బోధనేతర సిబ్బంది కృషి వల్లే ఈ ర్యాంకు సాధ్యమైందన్నారు. ఇలాంటి ర్యాంకులు ద్వారా విశ్వవిద్యాలయ కీర్తి మరింత ఉన్నతస్థాయికి చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పి.రవిని విసి అభినందించారు.

ఈ సందర్భంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సిద్దయ్య,పీజీ పరీక్షల కోఆర్డినేరట్ ప్రొఫెసర్ ఎల్.ఉదయ్‌కుమార్,సిడిసి డీన్ ప్రొఫెసర్ కె.మధుబాబు,ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొఫెసర్ సంధ్యకోల ్,అసిస్టెంట్ డైరెక్టర్ డాక ్టర్ ఎం.గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయం వద్ద యువకుల హాల్‌చల్

### - వాచ్‌మెన్‌పైదాడి, కార్యాలయాన్ని తగలబెడతా మంటూ హెచ్చరికలు

### - పోలీసుల అదుపులో నిందితులు

**అమరావతి, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ నేత, సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయం వద్ద బుధవారం పొద్దుపోయాక కొందరు యువకులు మద్యం మత్తులో హాల్‌చల్ చేశారు..కార్యాలయం వాచ్‌మెన్‌పై దాడికి దిగబడ్డారు. కార్యాలయాన్ని తగులబెడతా మంటూ హెచ్చరించారు.

దీంతో భయపడి పోయిన వాచ్‌మెన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం రంగంలోకి దిగిన పోలీ సులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

## సమ్మోహానం వసుంధర భరతనాట్య అరంగేట్రం



**విజయవాడ, మే 29, ప్రభాత'వార్త' :** భరత ముని పేరిట ఆవిర్భవించి దక్షిణ భారతావనిలో ప్రసిద్ధిగాంచిన భరతనాట్య ప్రదర్శనతో ఆరంగేట్రం చేసిన వల్లభనేని శ్రీలక్ష్మి వసుంధర నృత్యశైలి ఆహుతులను సమ్మోహానపరచింది. తల్లిదండ్రులు వల్లభనేని వంశీ, డాక్టర్ పంకజశ్రీలు చిన్నవయసులోనే ఆమెకు నృత్యంలో వున్న మక్కువను గమనించి భరతనాట్యంలో శిక్షణప్పించగా 4సంవత్సరాల కఠోర సాధనతో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బుధవారం సాయంత్రం అరంగేట్రం చేసి మనోహారంగా నృత్యరీతులను ప్రదర్శించింది. వారతసత్వంగా వస్తున్న నాట్య సంపదను పరిరక్షించుకుంటూ వస్తున్న కుటుంబాల్లో భాగవతుల యఙ్ఞనారాయణశర్మ కుటుంబం ఒకటి, వారి కుమారులు భాగవతుల వేంకటరామశర్మ, వారి కుమార్తె సౌమ్యల సుశిక్షణలో వసుంధర నాట్యాభ్యాసం చేస్తూ పూర్తిస్థాయిలో ప్రదర్శననిచ్చి అందరి ప్రశంసలనందుకుంది. ఆంగికాభినయం ప్రధానంగా ఏకపాత్ర కేళికతో ఆవిర్భావం నుండి వచ్చిన సంప్రదాయాన్ని పోషిస్తూ వసుంధర భరతనాట్యం అంశాలను భావ తాళ లయాత్మకంగా ప్రదర్శించి తన కృషిని, ప్రతిభాపాటవాలను ప్రకటించింది. పుష్పాంజలితో ప్రారంభించి చతురస్ర నడకలో అలరింపు, తోడి రాగంలో జతిస్వరం, రాగమాలికలో సరసిజాక్షులు శబ్దం, ధన్యాసిలో ఏ మగువ పద వర్ణం, మాధ్యమావతి రాగంలో నగుమోము కీర్తన, కామవర్ధిని రాగంలో అష్టపది, అఠాణ రాగంలో థిల్లాన ఇత్యాది కీర్తనలకనుగుణంగా సౌమ్య తన నృత్య విన్యాసంతో వీక్షకులనబ్బురపరచింది. భాగవతుల వేంకటరామశర్మ, భాగవతుల సౌమ్యలు నట్టువాంగం చేయగా, చిముడూరి సుధా శ్రీనివాస్ గాత్రసహకారం, పాలపర్తి ఆంజనేయులు వయోలిన్, కె శశిధర్ వీణతో, ఎస్‌కె బాబు వేణువుతో, బి సురేష్‌బాబు మృదంగంతో సహకారమందించారు. ఈ సందర్భంగా తనకు ఉత్తమ శిక్షణనందించిన గురుమూర్తులకు వేదఘోషలు, మంత్రపఠనాల నడుమ, సంప్రదాబద్ధంగా గురుపూజలు నిర్వహించి సత్కరించింది. కార్యక్రమానికి వల్లభనేని వంశీ ఆత్మీయులు సన్నిహితులు, శ్రేయోభిలాషులు, చిన్ననాటి స్నేహితులు ఎమ్మెల్యే కొడాలి నాని, వంగవీటి రాధ సతీమణి తదితర ప్రముఖు పాల్గొని చిన్నారి సౌమ్యను ఆశీర్వదించారు.

# నేటి నుండి హానుమజ్జయంతి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, మే 29, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అనుబంధ ఆలయమైన సీతానగరంలోని శ్రీ మద్వీ రాంజనేయ సమేత శ్రీ కోదండ రామస్వామివార్ల దేవాలయం నందు ఈనెల 30 నుండి హానుమజ్జయంతి వేడుకలను జూన్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈనెల 30, 31వ తేదీల్లో ఉదయం 9.30 గంటలకు పంచామృతాభిషేకం, అలం కారం అనంతరం మంత్రపుష్పం, తీర్ధప్రసాద వితరణ, సాయంత్రం 6.30 గంటలకు మన్యుసూక్తహోమం, మంత్రపుష్పం, తీర్ధప్రసాద వితరణ, అలాగే జూన్ 1వ తేదీ హాను మజ్జయంతి సందర్భంగా ఉదయం 1100 మామిడి పండ్లతో చూత ఫలసహస్ర నామా ర్చన, మన్యుసూక్తహోమం అనంతరం పూర్ణా హుతి, సాయంత్రం 7 గంటలకు శ్రీ సువర్చలా సమేత శ్రీ వీరాంజనేయ స్వామివార్లకు శాంతికళ్యాణం నిర్వహిస్తా మన్నారు. జూన్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు గ్రామోత్సవం నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఇఓ తెలిపారు. దుర్గమ్మను బుధవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. అనంతరం న్యాయమూర్తి దంపతులు ఖడ్గమాలార్చన సేవలోపాల్గొన్నారు. అనంతరం వారికి ఇఓ దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరంకిలోని స్మార్త వేదపాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల సౌక ర్యార్థం షెడ్డు నిర్మాణం చేయడానికి ఇఓ కెస్ రామారావు ఆ షెడ్డును బుధవారం శంకుస్థాపన లో పాల్గొన్నారు. సుమారు రు.8లక్షల వ్యయంతో నిర్మించడానికి చంద్రశేఖర్ అను దాత ముందుకు వచ్చి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ ఇఇ లింగం రమాదేవి, వేదపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సుప్రీంకోర్టు న్యాయమూర్తి సందీప్ మెహతా దంపతులకు దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న ఇఓ

## పల్నాడు జిల్లాలో నాటుబాంబుల కలకలం

### -వలంటీర్ ఇంట్లో గుర్తింపు

**అమరావతి, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లాలో తాజాగా మరోసారి నాటుబాంబులు కలకలం రేపాయి. వివరాలిలా ఉన్నాయి. బెల్లంకొండ మండలం నాగిరరెడ్డిపాలెంలో ఏకంగా ఓ ప్రభుత్వ వాలంటీర్ ఇంటిలోనే ఈ బాంబులు కన్పించటం శోచనీయం,. ఎన్నికల తరుణంలో పోలీసులు వివిధ ప్రాంతాల్లో పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో పలుచోట్ల పోలీసులు సోదాలు చేపట్టారు. ఈమేరకు బుధవారం నాగిరెడ్డిపాలెంలో పోలీసులు పలు సోదాలుచేపట్టారు. ఓ వలంటీర్ ఇంటిలో నాటు బాంబులు గుర్తించారు..దీంతో వాటిని సీజ్ చేసి సంబంధిత వాలంటీర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా వలంటీర్ తండ్రి అధికారి వైఎస్సార్సీకి చెందిన నాయకుడని తెలిసింది. వలంటీర్‌ను, ఆతని తండ్రిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.


**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 05.06.2024 వ సమయం 10 గంటలకు Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

MANDATPETA : MAND-58939, MAND-39230, MAND-28736, MAND-80925. NARASANNAPETA VIZAG: NARA-84157, NARA-11757. SRIKAKULAM OBS : SRIK-01016. SRIKAKULAM VIZAG : SRIK-47329, SRIK-29328, SRIK-96496, SRIK-83059, SRIK-13438, SRIK-57722, SRIK-63417, SRIK-38193, SRIK-09892. VIZAG : VIZA-67031, VIZA-23355, VIZA-28178, VIZA-06943, VIZA-11605, VIZA-99949, VIZA-46436, VIZA-74442, VIZA-17119, VIZA-89783, VIZA-03926, VIZA-42305.

For More Details, Please Contact:
VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

వార్త

బలహీనులు అదృష్టాన్ని నమ్ముకుంటే బలవంతులు కృషిని నమ్ముకుంటారు.

-ఎమర్సన్

# విత్తన కష్టాలు


దురుగ్గొట్టం వాడు ఊడుతూ ఉంటే చల్లారుడు గొట్టం వాడు చల్లారుతున్నట్టుగా ఉంది నకిలీ, నాసిరకం విత్తనాల పరిస్థితి. కృత్రిమంగా విత్తనాల కొరత సృష్టించి నకిలీ, నాసిరకం విత్తనాలను మార్కెట్లోకిదించి రైతులను నిలువునా మోసం చేసేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని, పీడీ చట్టాన్ని ఉపయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నా కొందరు విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. గత మూడునాలుగు యేళ్లుగా నకిలీ, నాసిరకం విత్తనాల వ్యాపారం తెలుగు రాష్ట్రాల్లో తారాస్థాయికి చేరుకున్నదని చెప్పవచ్చు. ప్రతి యేడాది వేలాది నకిలీ, నాసిరకం విత్తనాల పట్టుబడుతూనే ఉన్నాయి. కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా ఈ దగా ఆగడంలేదు. శిక్షలు అనుభవించిన వారు సైతం తిరిగివచ్చి అదే వ్యాపారంలో ఏదో రకంగా కొనసాగుతున్నారు. ఈ నకిలీ, నాసిరకం విత్తనాలను కొని మోసపోయిన రైతులు పడిన బాధలు అన్నీ ఇన్నీకావు. వ్యవసాయానికి మూలం విత్తనాలే. ఆ విత్తనాలే నకిలీ,నాసిరకమైనప్పుడు పంటకు పెట్టుబడి అంతా పెట్టి అవి మొలవకపోవడంతో అన్నదాతలు గుండెపగిలి తనువులు చాలిస్తున్నారు. ప్రతి యేడాది ఇదే జరుగుతున్నది. ఈసారి ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా ఉన్నట్టు వాతావరణం అనుకూలంగా కన్పిస్తున్నదని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనా వేయడంతో రైతులు ఉత్సాహంతో సాగుకు సమాయత్తం అవుతున్నారు. ఈ సమయంలో వారికి ముందుగా కావలిసింది విత్తనాలు. ఖరీఫ్ మొన్న ఇరవైవదన రోహిణికార్తెతో ఆరంభమైంది. వర్షాలు కూడా అక్కడక్కడ పడుతున్నాయి. ఈ వర్షాలకు రైతులు దుక్కులు చేసుకుంటున్నారు. ఇప్పుడు వారికి కావలసింది విత్తనం. అది దొరకడం గగనమైపోతున్నది. ఈసారి అంతర్జాతీయ మార్కెట్ను దృష్టిలో ఉంచుకొని పత్తికి మంచి ధర వస్తుందని అంచనాలు వెలువడడంతో ఆ వైపు రైతులు మొగ్గుచూపుతున్నారు. కానీ పత్తి విత్తనాల కోసం వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఆదిలాబాద్ జిల్లాలో రాశి-659 పత్తివిత్తనాలకు భారీగా డిమాండ్ ఉంది. డిమాండ్‌కు అనుగుణంగా విత్తనాలు సరఫరా లేకపోవడంతో రైతులు గంటల తరబడి తీవ్రమైన ఎండలో సైతం లైన్‌లో నిలబడాల్సి వస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా కూడా పత్తి విత్తనాలకు ఈసారి డిమాండ్ పెరిగిందని చెప్పొచ్చు.కానీ అధికార యంత్రాంగం అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించి విత్తనాల సరఫరాకు ఏర్పాట్లు చేయలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డిమాండ్‌లో సగానికి వంతు కూడా ఇప్పటివరకు సరఫరా చేయలేకపోతున్నారు. మరోవక్క నకిలీ విత్తనాలు భారీఎత్తునే పట్టుబడుతున్నాయి. మంగళవారం ఐదున్నర క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. రాష్ట్రంలో పత్తివిత్తనాల కొరత లేదని, విత్తనాల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రకటించింది. దాదాపు కోటిఇరవైలక్షల లక్షలపత్తివిత్తనం ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటికే దాదాపు యాభై లక్షల విత్తన ప్యాకెట్లను ఆయా కేంద్రాలకు సరఫరా చేసినట్లు అందులో తొమ్మిది లక్షల ఇరవై వేల ప్యాకెట్లు రైతులకు విక్రయించినట్లు వ్యవసాయ శాఖ ప్రకటిస్తున్నది. అయితే ఈ కృత్రిమ కొరత ఎందుకు, ఎవరు సృష్టిస్తున్నారు? రైతుకు పదిప్యాకెట్లు అవసరమైతే కేవలం రెండే ప్యాకెట్లు ఎందుకు ఇస్తున్నారు? ఇవన్నీ జవాబులేని ప్రశ్నలే. ఒక్క పత్తి విత్తనాలే కాదు వరిపైరొట్టగా ఉపయోగపడే జీలుగ, జనుము అలాంటి విత్తనాల కొరకు కూడా రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఇక కూరగాయలకు సంబంధించిన నకిలీ విత్తనాలకు అడుపే లేకుండాపోతున్నది. ఈసీదులు బిల్లులు, ఎలాంటి ఆధారాలు లేకుండా వందలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగు రాష్ట్రాలకు తెప్పించి ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు ఆకిరిన రసీదులు కానీ, మరే ఇతర ఆధారాలు లేకుండా వర్తలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపారం బాహాటంగా జరుగుతున్నా అధికారులు అందరికి తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు అన్నదాతలనే సమదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయడం లేదు. ఎక్కడో మారుమూలలో ఈ నల్లవ్యాపారం జరగడం లేదు. హైదరాబాద్‌తోసహా తెలంగాణలోని కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ తదితర జిల్లాలతో పాటు అటు ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, ప్రకాశం, కృష్ణా, ఒక్కటేమిటి అన్ని ప్రాంతాల్లోనూ జీరోవ్యాపారం ఒకపక్క, ఇంకోపక్క నకిలీ, నాసిరకం విత్తనాల అమ్మకాలు జోరందుకున్నాయి. ఈసారి ప్రకృతి సహకరించే ధోరణి కన్పిస్తున్నది. అందుకు తగినట్లుగా ప్రణాళిక సిద్ధం చేసి రైతుల అవసరం మేరకు విత్తనాలు, ఎరువుల సరఫరాకు ఏర్పాట్లు చేసినట్లు వ్యవసాయ శాఖ ఏనాటి నుంచో చెప్తున్నది. ఎలాంటి కొరతలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు కూడా వివరిస్తున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా కన్పిస్తున్నాయి. అప్పటికే విత్తనాల కొరత అనేక జిల్లాల్లో సృష్టంగా కన్పిస్తున్నది. దీనిని ఆసరాగా తీసుకొని నకిలీ, నాసిరకం వ్యాపారులు విజృంభిస్తున్నారు. అన్నదాతల పట్ల పాలకులు మాటల్లో చూపే వాత్సల్యం చేతల్లో కన్పించడం లేదు. రైతులను దగా చేస్తున్న నకిలీ వ్యాపారులపై ఉక్కుపాదం మాటల్లో కాదు చేతల్లో చూపాలి.

క్రమశిక్షణ నుండే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితవు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరువళ్లువర్

పనిని మరచిపోవడం నేరం, సోమరిగా ఉండటం మరింత నేరం, పనిని విస్మరించి కుంటిసాకులు చెప్పటం మహానేరం.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## పెరుగుతున్న కుక్కకాటు మరణాలు

**పార్వతీపురం** మన్యం జిల్లా, జియ్యమ్మ వలస మండలంలో నెలరోజుల వ్యవధిలో వీధికుక్కల దాడిలో ఇరువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఒక వృద్ధురాలు ప్రాణాలు కోల్పోయి రెండు వారాలు గడవకముందే ఇంకో యువకుడికి అదేదుర్గతి పట్టడంవిషాదం. ఈరెండు దుర్ఘటనలు కుక్కలు గుంపుగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన కారణంగా సంభవించినవి. యేటేటా కుక్కకాటు వల్ల రేబిస్‌సోకి జరుగుతున్న మరణాలకు, ఇలా దాడి ద్వారా కూడా మరణాలసంఖ్య కలవడం సామాజికసమస్య. వెంటనే ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన తీవ్రత కలిగిన సమస్య. వీధి కుక్కల కాట్లు విషయంలో దేశానిది ప్రపంచంలో మొదటిస్థానం. ఒక అంచనాప్రకారం దేశంలో వీధికుక్కల సంఖ్య ఆరుకోట్లు.యేటేటా నమోదవుతున్న కాట్లు పాతిక లక్షల పైమాటే. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం, అందరూ చేయి కలపాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## భారతరత్న ప్రకటించాలి

**ఓ సాధారణ** కుటుంబపు నేపథ్యం నుంచి బయలుదేరి తన అకుంఠిత దీక్షతో, శ్రమతో,నటనా కౌశల్యంతో విశ్వవిఖ్యాత నట సార్వభౌమగా ఎదిగి సినిమాల్లో ఎంతో మంది గొప్ప గొప్ప నటులకు స్ఫూర్తిని ఇస్తూ, తెలుగువారి ఆత్మగౌరవం కోసం,నిరుపేదల బతుకురాతలను మార్చటం కోసం సామాజిక బాధ్యతగా రాజకీయరంగంలోకి ప్రవేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలచేఎన్నుకోబడి రెండురూపాయలకే బియ్యంపథకంతో నిరుపేద కుటుంబాల ఆకలిని తీర్చి, ఎన్నో సంక్షేమ పథకాలతో నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారు నందమూరి తారకరామారావు. ఎన్టీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలి.

-ఫిజిక్స్ అరుణ్‌కుమార్, నాగర్ కర్నూలు

## బిల్లుల అమలులో జాప్యమెందుకు?

**భారత ప్రభుత్వం** సామ్రాజ్యవాద బిల్లులను తొలగిస్తూ కొత్త న్యాయ బిల్లులను తేవడం మంచిదే. అయితే వాటి అమలు పోకడలు కూడా మారవలసిఉంది. పేర్లు మారితే ఏమిలాభం. కానీ వాటి అమలులో మానవీయతను అద్దాలి.టైంలోపల ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు తయారు చేయడం,చార్జిషీట్ దాఖలుచేయడం సాక్ష్యాలు సేకరించడంలో టెక్నాలజీని వాడడం లాంటివి చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి

**తరతరాలుగా** మహిళలు ఇంటికి, వంటింటికి పరిమితమయ్యారు. కాని గత 75 సంవత్సరాల నుండి సావిత్రిబాయిఫూలే బాలికలకు పాఠశాలలు స్థాపించడం వలన మహిళలు విద్యావంతులై వివిధ శాఖలలో ఉద్యోగాలు చేయడం మనకందరికీ తెలిసినవిషయమే. ఈనాడు మహిళా సాధికారత సావిత్రిబాయి ఫూలే కారణంగా జరిగిందని చెప్పకతప్పదు. ఈ రోజు అన్ని శాఖలో మహిళలు రాణిస్తున్నారు.ఉపాధ్యాయులుగా, పరిశ్రమలలో, వ్యవసాయరంగంలో ఇతర రంగాల్లో కూడా మహిళలు రాణిస్తున్నారు.ప్రజాప్రతినిధులుగా మహిళలు ఎక్కువగా రావలసిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయ పార్టీలు మహిళలను ప్రోత్సహించాల్సిన అవసరంఎంతైనా ఉంది.చట్టసభలలో ముఖ్యమైన విషయాలలోనిర్ణయాలు తీసుకునేటప్పుడు సుమారుగా 50 శాతం జనాభా మహిళలైనప్పుడు వారికే ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉంది. మహిళలు సమాజ అభ్యుదయానికి ఎంతో దోహదపడతారు అనడంలో సందేహం లేదు.

-కంఠంశెట్టి లక్ష్మణ్‌రావు, న్యూఢిల్లీ

## నాణ్యతా, నైపుణ్యం లేని విద్య

**గత కొన్నేళ్ల** నుండి ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు బాగా ఎక్కువైన తరుణంలో ఫీజు రాయితీతో చాలా మంది బిటెక్ డిగ్రీ పూర్తిచేశారు. కానీ ఎన్నో కారణాల ప్రభావంగా మార్కులు 60శాతం ఉన్నా జాతీయ పోటీ పరీక్షల్లోనూ, రాష్ట్రంలో తక్కువ పోస్టులవల్ల ఉద్యోగం పొందలేకపోతున్నారు. ఒక్క సాఫ్ట్‌వేర్‌లో ప్రతిభ చూపించినవారు మినహా. ఇటీవల రాష్ట్రంలో ఆ విధంగా హెచ్చు ఉద్యోగాలు పొందారు. సాంకేతిక శాఖ ఇంకా కృషి చేస్తే ప్రాంగణ ఎంపికలు కూడా తోడవుతాయి.

–బొల్లోజు మేఘానథామ్, విశాఖపట్నం

## తెలంగాణ ఔన్నత్యాన్ని చాటిచెప్పాలి

**తెలంగాణ సమాజంలో** నారీశక్తి త్యాగంతో కూడుకున్న అత్యంత విశిష్టమైనది. తెలంగాణ సమాజం మొన్న జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రధానంగా ప్రభుత్వ మార్పును కోరి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చింది. మహిళా శక్తియే కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి, మహిళలు అంటే అత్యంత గౌరవం. కోఠిమహిళా విశ్వవిద్యాలయానికి బతుకమ్మ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణంచేసి తెలంగాణ ఔన్నత్యాన్ని జాతీయ, అంతర్జాతీయ దృష్టికి తీసుకుపోవాలి.

- దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# గతం గుణపాఠాలు నేర్పేనా?

*ప్రస్తుత పరస్పర హనన పోటీలో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రకుఎంతవరకు న్యాయం చేయగలదనే భ యాందోళనలు ఇక్కడ నిజాయితీగల నాయకులలో, మేధావి వర్గాల్లో చోటుచేసుకుంటున్నాయి. ఒకవేళ అందుకు ప్రస్తుత అక్కడముఖ్యమంత్రి పరస్పర సత్సంబంధాల కొరకు సుము ఖంగా ఉన్నా అక్కడికి విపక్షంలో ఉన్న బిఆర్ఎస్ అడుగడు గునా తప్పక అడ్డుతగులుతుంది. ఇదివారి రాజకీయ ప్రయో జనాలరీత్యా వాస్తవం. దీనిపై ఇంతవరకు ఏవైపు నుండి ఎలాంటి స్పష్టత లేదు. రేపువచ్చే ఎన్నికలఫలితాల్లో ఎవరు అధికారంలోకి వచ్చినా దీనిపై తప్పకదృష్టి పెట్టాలి.అందుకు అందరూ తరతమ విభేదాలు మరచి తప్పక సహకరించాలి.*

బి.లలితానంద ప్రసాద్

కారణాలు ఏమైనా, ఎన్నైనా, ఎవరైనా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాత్రం తనదైన ఒదశాబ్దాన్ని తమది కాకుండా కోల్పోయారు. ఇది ఎన్నటికీ పూడ్చలేనిది. దీని పర్యవసానాలు రానున్నకాలంలోనూ ప్రభావశీల భరితం. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. అలాగే వ్యక్తులు వారి తాలూకా సంస్థలు. అనుశృతంగా ఉండేది, నిలిచేది సమాజం. అందులోని ప్రజలు. వారి బాగోగులు శాశ్వతమైనవి. వాటికి ఎవరు ఏ రూపంలో భంగం కలిగించినా క్షమార్హులు కారు. కపట,స్వార్థ వంచన రాజకీయాల నుండి ప్రజలను వారి శాశ్వత ప్రయోజనాల్ని నిజాయితీతో దీక్షతో కాపాడవలసిన మీడియాలో సైతం అధికశాతంగల ఓ వర్గం పాక్షిక ప్రయోజనాలకు పాల్పడడం ఆందోళనకరం. ఈ ప్రక్రియలో ఆయా ప్రజల దీర్ఘకాల ప్రయోజనాలను పణంగా పెట్టి పాలకులుపాలితుల పాలిట శాపంగా వివిధ రూపాల్లో నిర్విఘ్నంగా కొనసాగటం, కోరివారి కొమ్ముకాయడం సమస్త విలువలకు తిలోదకాలు ఇవ్వడమే. స్వీయ అంతరంగానికి తెలిసిన నైతికత నైరూప్యతను నిలువ లోతున పాతిపెట్టడమే. ఇది పరవంచన మాత్రమే కాదు. ఆత్మవంచన, ఆత్మద్రోహానికి పాల్పడటమే. ఎవరు ఎంతగా కప్పి పెట్టినప్పటికీ అందుకు ఎంతగా ప్రయత్నించినా వాస్తవాలు వాస్తవాలే. అసత్యాలు అసత్యాలే. అవి సత్యాలు ఎన్నటికీ కాలేవు. కావు. ఇందుకు గల అనేక దృష్టాంతాలలో రాజధానిఅంశం ఒకటి.నూతనంగా పది సంవత్సరాలక్రితం జూన్2, 2014 ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌పై రెండు రాష్ట్రాలకు పది సంవత్సరాల వరకు హక్కు ఉన్నది. అది ఈ జూన్ రెండుతో ముగుస్తోంది. పరస్పర ఆరోపణలతో అనుదిన కాలక్షేప అధికార విపక్షాలు ఏనాడు దీని ప్రస్తావన తెచ్చిన పాపాన పోలేదు. పైకి నిత్యం ఎంతగా ఒకరిపై ఒకరు కత్తులునూరుకున్నా ఈ విషయంలో మాత్రం అనన్య సామాన్య ఏకత్వాన్ని సాధించి తమ తెరవెనుక అపూర్వ ఐక్యతను అసమానంగా చాటుకున్నారు.దానికి సాంకేతికంగా అధికారం ఉన్నప్పుడే ఉపయోగించుకోనప్పుడు అసలీ ప్రస్తావనే ఎన్నడూ తీసుకురానప్పుడు ఇక దాన్ని ఏవిధంగా కొనసాగించమని కోరగలరు? వ్యక్తుల రాజకీయపక్షాల, వాటి మద్దతుదారుల, ఏకపక్ష మీడియా ధోరణికి, వేగిరపాటుకు, దార్శనిక రాహిత్యానికి, ప్రజల శాశ్వత విశాల ప్రయోజనాల విస్మరణకు ఇవి, ఇలాంటివి నిలువెత్తు నిదర్శనాలు. కనీసం దీని తాలూకు గుణపాఠాలు అయినా రాబోవు కాలంలో రాబోవు పాలకుల కళ్లు తెరిపించాలి.అందుకు ఇది గుణపాఠం కావాలి. మనకళ్ల ముందు పంజాబ్, హర్యానాలకు రాజధాని చండీగఢ్ ఉంది. అది కేంద్రపాలిత ప్రాంతం అయినప్పటికీ ఈ గడచిన పది సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ని అదే రీతిన ఉమ్మడి రాజధానిగా కొనసాగించి ఉండి కొన్ని కార్యకలాపాలైన అక్కడి నుండి నిరంతరం అమలు జరిపి ఉంటే ఈ వేళ ఈ పరిస్థితి లేక దుస్థితి దాపురించి ఉండేది కాదనేది తిరుగులేని యదార్థం. ఈ అభిప్రాయం నిష్పాక్షిక రాజకీయ, సామాజిక పరిశీలకుల, ఆలోచనాపరుల అనేక మందిలో గుప్తంగా నిశ్చయంగా నిక్షిప్తమై ఉంది. దీన్ని సక్రమ పంథా విశ్లేషకులు ఎవరు కాదనలేరు. ఇలా జరగకుండా ఉండటానికి ఉండవలసిన వారెవరూ ఉండాల్సిన రీతిలో లేకుండడం అసలు కారణం. అందుకు అనుగుణంగానే వారి స్థాయికి, సమర్థతకు తగినట్లే చేయాల్సినవి చేయకపోవడమే కాక చేయకూడనివి చేయడం ముఖ్య కారణాలు. ఇవి చర్విత చరణం, గత జల సేతు బంధనం అనిపించవచ్చు. కానీ నిజానికి ఏమాత్రం కాదు. అందుకు ఈ అంశాలు పునర్వివేచన తప్పనిసరి. దీనిపై సర్వత్రానెలకొన్న స్తబ్దత వెనుకగల పూర్వాపరాలలోకి వెళ్తే విభజన చట్టం2014 సెక్షన్ 5 ప్రకారం హైదరాబాద్ ఉభయ రాష్ట్రాలకు 10సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధాని 2 జూన్ 2014 నుండి. అది అధికారికంగా రాష్ట్ర



విభజన జరిగిన తేదీ. ఈ పది సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ తనరాజధాని నిర్మించుకుంటుంది అనే ఉద్దేశ్యంతో బహుశా ఈ అంశం అందులో పొందుపరిచారు. కానీ మనం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుఉన్న చోటనే ఉన్నాం. బయలుదేరిన చోటనే ఆగిపోయాం. మన ప్రత్యేకతను ప్రపంచానికి తిరుగులేని విధంగా ప్రదర్శించాం. గత దశాబ్ద కాలంగా రెండు పాలకపక్షాలు చెరోవైపు లాగడం జగద్విదితం. మొదటి అర్థ దశాబ్దంలో ప్రపంచస్థాయి రాజధాని, ప్రజారాజధాని పేరుతో రూ.51వేల కోట్లఅంచనా వ్యయంతో 33వేల ఎకరాల భూమి రైతులు నుండి సేకరణ జరిగిన తంతు అంతా అందరూ వీక్షించారు. ఈ రాజధాని అభివృద్ధిలో వారు భాగస్వాములుగా ప్రణాళికల్లో చూపించారు. ఈ ప్రాజెక్టు నిమిత్తం వేలాది కోట్లు సింగపూర్ వారికి సమర్పించారు. హడ్కో (హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్) నుండి 7,500 కోట్లు పొందారు. అలాగే కొన్ని వందల కోట్లు ప్రపంచబ్యాంకు నుండి 1500 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి రాబట్టారు. కానీ 2019లో రాష్ట్రంలో అధికార పక్షం మారడంతో పరిస్థితి అంతా తారుమారు అయింది.అన్ని స్తంభించిపోయాయి.ఎక్కడివి అక్కడ నిలిచిపోయాయి. దీనికి బడ్జెట్ కేటాయింపులు కేవలం 500 కోట్లకు పరిమితం చేశారు. దీనితో ప్రపంచ బ్యాంకు, సింగపూర్‌లు ఈ ప్రాజెక్టు నుండి తప్పుకున్నాయి. ఇక కొంత కాలంగా నడుస్తున్న మూడు రాజధానుల భాగవతం నిత్యం పలు రూపాల్లో సాక్షాత్కరిస్తూనే ఉంది. అక్కడవారి పోరాటాల నేపథ్యంలో న్యాయస్థానాలు చలువతో ఇంకా ఎంత కాలం ఈ సందిగ్ధత కొనసాగుతుందో! ఏ న్యాయ దేవతకు ఎప్పటికైనా ఎంతవరకు తెలుసునో? లేదో తెలియదు. అంతుబట్టదు. నిత్యం నిద్రహారాలు మానిఎవరో ఒకరిని నెత్తినపెట్టుకొని మోసేవారిని మినహాయిస్తే ప్రజానీకంలో అత్యధికులు ఈ పరిణామాల పట్ల ఎంతగానో కలత చెందుతున్నారు.తమ సమస్యలు, ఆవేదనలు, ఉద్వేగాలు పట్టని, పట్టించుకోని వారి స్పందనరాహిత్యాన్ని అసహ్యంచుకుంటున్నారు. వారి పాపాలు తమ పాలిట శాపాలుగా మారుతున్నాయని ఆవేదనతో పాలకులను బోనులో నిలబెడుతున్నారు. ఇదే సమయంలో దీనికంతటికీ కారణమైన అప్పటి అధికారపక్షం కాంగ్రెస్‌ని కసితీరా ఆడిపోసుకుంటున్నారు. ఇదిలావుంటే ఈ పది సంవత్సరాల లో మొదటి అర్థభాగం ఇక్కడ ముఖ్యమంత్రి ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌లో ఉన్నది. పాలించినది కేవలం ఒకే ఒక సంవత్సరం లోపే. అదీ విజయవాడ తరలివచ్చేవరకు మాత్రమే. అందుకు ఆవేగిరపాటుకు ప్రేరణ, 'ఓటుకు నోటుకేసు'కారణమనేది జగద్విదితం. ఉమ్మడి హైదరాబాద్ రాజధాని అనే మాటనే కావాలని పూర్తిగా విస్మరించడం దాన్ని ధృవీకరిస్తున్నది. అని విజ్ఞులు భావిస్తున్నారు. అలాకాక అక్కడే కొనసాగి ఉంటే ఇప్పుడు ఈ రాజధాని వెతుకులాటసమస్య ఉత్పన్నం అయ్యేదికాదని నిష్పాక్షిక, నిష్కపట మేధావుల ఉవాచ. ఈవిధంగా ఓ సువర్ణ అవకాశం మట్టికొట్టుకుపో యింది.ఇక గడువు దగ్గర పడుతుండటంతో తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు సహజంగానే రెండురాష్ట్రాల ఆస్తుల,సంస్థల పంపకానికిసిద్ధమైంది.ఏకీభావం లేని అంశాలకు సంబంధించి ద్వైపాక్షిక సంప్రదింపులు ఒక కొలిక్కిరాక కొన్నింటి విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఆస్తుల అప్పులు సక్రమ పంపిణీ నిమిత్తం. ఈ ప్రక్రియలో మొత్తం 245 సంస్థలకు చెందిన రూ.1.4లక్షల కోట్ల విలువైన స్థిరాస్తులు సందిగ్ధంలో పడ్డాయి.వీటిలో 91విభజన చట్టంలో షెడ్యూల్ 10లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన కిందకి వస్తాయి.మరో 12 సంస్థలు సంబంధించి పంపక చట్టంలో పేర్కొనలేదు. అవి వివాద గ్రస్తం. ప్రస్తుత పరస్పర హనన పోటీలో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రకుఎంతవరకు న్యాయం చేయగలదనే భయాందోళనలు ఇక్కడ నిజాయితీగల నాయకులలో, మేధావి వర్గాల్లో చోటుచేసుకుంటున్నాయి. ఒకవేళ అందుకు ప్రస్తుత అక్కడముఖ్యమంత్రి పరస్పర సత్సంబంధాల కొరకు సుముఖంగా ఉన్నా అక్కడికి విపక్షంలో ఉన్న బిఆర్ఎస్ అడుగడుగునా తప్పక అడ్డుతగులుతుంది. ఇదివారి రాజకీయ ప్రయోజనాలరీత్యా వాస్తవం. దీనిపై ఇంతవరకు ఏవైపు నుండి ఎలాంటి స్పష్టత లేదు. రేపువచ్చే ఎన్నికలఫలితాల్లో ఎవరు అధికారంలోకి వచ్చినా దీనిపై తప్పకదృష్టి పెట్టాలి.అందుకు అందరూ తరతమ విభేదాలు మరచి తప్పక సహకరించాలి. సంపూర్ణంగా,మానవీయ, నైతిక విలువలతో, అంకితభావంతో, త్రికరణశుద్ధిగా, నిరంతరం కృషి సల్పినప్పుడే అధికారానికి సార్థకత, విలువ. శాశ్వత గుర్తింపు లభిస్తాయి. వారే ప్రజాహృదయాలలో చిరకాలం జీవిస్తారు. ఆదిశగా త్వరలో నూతనంగా రాష్ట్రంలో ఏర్పడేప్రభుత్వం గతం నుండి నేర్చుకున్న పాఠాలతో,అనుభవాలతో తమ పాలన ద్వారా ఎంపిక చేసుకున్న ప్రజలకి ఈ ఉమ్మడి రాజధాని లాంటి ఉదంతాల గతంలో లాగా శాపం కారాదని ఆశిద్దాం. ●

# జువైనల్ నేరాలను అరికట్టడమెలా?

ఐ.ప్రసాదరావు

ఇటీవల ఏలూరు జిల్లాలో అలజడి సృష్టించిన పదవ తరగతి అమ్మాయిపై జరిగిన అఘాయిత్యం బాలల నేర ప్రవృత్తికి అద్దంపడుతుంది. ముఖ్యంగా కోవిడ్ సమయంలో సెల్‌కు బానిసలైన యువత పలు చెడు వ్యసనాలకు లోనైంది. ముఖ్యంగా మద్యపానం, ధూమపానం వివిధ రకాల మత్తులకు లోనవుతున్నారు. సెల్‌లో ఇరవై నాలుగు గంటలూ లభ్యం అవుతున్న హింస, దోపిడీ, లైంగిక నేరాలు, అదుపులేని అసభ్యకరమైన చిత్రాలు, నేరాలు బాల్య దశలో తీవ్రమైన ప్రభావం చూపుతున్నది.అదే సమయంలో తల్లిదండ్రులు అజమాయిషీ కరవైంది.దీంతోపిల్లలు దాదాపు చెడు వ్యసనాలకు చేరవవుతూ సమాజంలో అనేక సమస్యలకు కారణం అవుతున్నారు. పద్దెనిమిది సంవత్సరాల లోపు వారిని సహజంగా బాలలుగా పరిగణిస్తారు. ముఖ్యంగా పదమూడు సంవత్సరాల వయసు నుంచే వివిధ చెడు వ్యసనాలకు బానిస అవుతూ, వివిధ నేరాలు చేస్తూ పట్టుబడుతూ జైళ్లలో మగ్గుతున్నారు. జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయి. సామాజిక మాధ్యమాలు ఒకపక్క, మద్యపానం మరోపక్క అందరికీ అందుబాటులోకి రావడంతో సకల నేరాలకు బాల్యంలోనే బాటలు పడుతున్నాయి. అదే విధంగా తినే తిండి కూడా కొంతమేరకు కారణం అవుతుంది. తినడానికి తిండి లేకపోయినా, మీసాలకు సంపెంగ నూనే అన్నట్లు యువత వేలంవెర్రి పనులు, తాహతుకు మించిన పనులు చేయడం జరుగుతుంది. తల్లిదండ్రులను బెదిరించి మరీ ఖరీదైన సెల్‌ఫోన్లు, వేగంగా ప్రయాణించేకార్లు, మోటార్ సైకిళ్లు కొనడం,వేగంగా నడుపుతూ పలురోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారు. అమాయకులైన ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమవుతున్నారు. మరికొందరు పిల్లలు తమ తెలివితేటలు, సైబర్‌క్రైమ్స్ చేయడానికి వినియోగిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న మనదేశంలో రాబోయే 2047సంవత్సరం నాటికి సెచ్చునరీ



సెలబ్రేషన్స్‌కు 'వికసిత భారత్' సాధించడానికి దోహదపడుతుంది అని అనుకుంటుంటే ధనిక కుటుంబాల నుంచి పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేక మంది యువత పలు నేరాల్లో నిందితులుగా మారడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో అమ్మాయిలపై అఘాయిత్యాలు చేయడంలో, సైబర్ క్రైమ్స్ చేయడంలో రోజురోజుకు బాలల సంఖ్య పెరగడం భవిష్యత్తు భారత్‌కు పెను ప్రమాదం పొంచి ఉంది. ఇకనైనా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంలో తగు శ్రద్ధ తీసుకోవాలి. పిల్లల అలవాట్లు, వారి స్నేహాలపై దృష్టి సారించాలి. మితిమీరిన గారాబం మంచిది కాదు. స్థాయికి మించి ఏ పని చేయరాదు. మొక్కై వంగనిది మ్రానై వంగదు కదా? కష్టార్జితం విలువ నేర్పాలి. శారీరక శ్రమ వ్యాయమం చేయాలి. యోగా ధ్యానం చేయాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమపిల్లలతో ప్రతీరోజూ కొంత సమయం గడపాలి. నైతిక, మానవ విలువలు నూరిపోయాలి. పొరుగు వారికి సహాయం చేసే గుణం అలవర్చాలి. ముఖ్యంగా మానసిక ఆరోగ్యం కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలి. చదువుతోపాటు ఆటపాటలకు అవకాశం ఇవ్వాలి. పుస్తక పఠనం చేయాలి. చదువుతోపాటు కొత్తకొత్త విషయాలు కనుగొనే ప్రయత్నం చేయాలి. పిహెచ్‌డి రీసెర్చ్ పేపర్స్ తయారు చేయడం కొత్త కొత్త స్టార్టప్‌లు ప్రవేశపెట్టడంపై దృష్టి సారించాలి. మంచి ఆహారంతో మంచి ఆరోగ్యం, మంచి భవిష్యత్తు అనే భావనతో ముందుకు సాగాలి. ఊబకాయం బారిన పడకుండా చూసుకోవాలి. ఈ విధంగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు స్నేహితులు ఉపాధ్యాయులు బాలల సంరక్షణ కోసం తమవంతు కృషి చేయాలి. అవసరం మేరకు నెట్, సెల్‌ఫోన్ వాడే విధంగా చూడాలి. ఒలింపిక్ క్రీడలలో మంచి ప్రావీణ్యత చూపే విధంగా, మంచి భవిష్యత్తు నిర్మించుకునే విధంగా నేటి యువతను తయారు చేయడం అందరి కర్తవ్యం అని గ్రహించాలి. 2047 నాటికి మన భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలబడటానికి నేటి బాలలను తయారు చేయాలి. నేటి బాలలే రేపటి పౌరులు కదా మరి. ●

# ప్రాణాలు తీస్తున్న కల్తీ ఆహారం

మహమ్మద్ ఆరిఫ్

ఇటీవల ఫుడ్ సేఫ్టీ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు హైదరాబాద్‌లోని రెస్టారెంట్లు, ఫైవ్ స్టార్ హోటళ్లలో తనిఖీలు చేపట్టారు. ఆహార పదార్థాల శాంపిల్స్‌ను సేకరించి అక్కడ ఫుడ్‌సేఫ్టీ రూల్స్ పాటించడం లేదని గుర్తించారు. స్ట్రీట్ ఫుడ్ అమ్మే ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి వారికి కనిపించింది.పురుగులు పట్టిన కాలం చెల్లిన ఆహార పదార్థాలు, కల్తీ మసాలాలు, మళ్లీమళ్లీ కాచి వాడుతున్న నూనెలు, అపరిశుభ్రమైన వంటశాలలు ఉన్నట్లు నిర్ధారించారు. 40కిపైగా హోటళ్లపై కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌లోనే కాదు తెలంగాణలోని అన్ని పట్టణాల్లో ఇలాంటి పరిస్థితే ఉన్నది. ఇది ప్రజలకు ప్రాణాంతకంగా మారుతున్నది. ఫుడ్ సేఫ్టీ స్టాండర్స్ అథారిటీఆఫ్ ఇండియా ప్రకారం హోటళ్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. వంటశాల పరిశుభ్రంగా ఉంచడమేకాకుండా పక్కాగా డ్రైనేజీ వ్యవస్థ ఉండాలి. వంటపాత్రల నుంచి వంట చేసే వ్యక్తి, వడ్డించే వారు పరిశుభ్రత పాటించాలి. అంటువ్యాధులు లేవని వారు వైద్యుల నుంచి ధ్రువీకరణ పొందాలి. ప్రతి హోటల్‌కు లైసెన్సు తప్పనిసరి. కానీ చాలాహోటళ్లు నిబంధనలు పాటించడం లేదు. ఒక రిజిస్ట్రేషన్‌తోనే ఆ చుట్టుపక్కల రెండు,మూడు హోటళ్లు నడుపుతున్నారు. దీంతో హోటళ్లలో కలుషిత ఆహారం వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. దీర్ఘకాలంపాటు కలుషిత ఆహారం తింటే జీర్ణకోశ పాడైపోవడం, చూపు మందగించడం, కీళ్లనొప్పులు, కేన్సర్, గుండెపోటు, పక్షవాతం వంటి రోగాలు వచ్చే ప్రమాదమున్నదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కలుషిత ఆహారం తినడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి యేటా 60 కోట్ల మంది అనారోగ్యం పాలవుతున్నారు. 4.2లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అందులో 40 శాతం ఐదేళ్లలోపు చిన్నారులే ఉంటున్నారు. ఇంటి భోజనాన్ని కాదని బయట ఫుడ్‌తినే ప్రతి పది మందిలో కచ్చితంగా ఒక్కరైనా తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారని డబ్ల్యూహెచ్ఓ పలు దేశాల్లో నిర్వహించిన సర్వే ద్వారా



స్పష్టం చేసింది. భారత దేశ సగటు ఆయుర్దాయం 69 సంవత్సరాలు కాగా చైనాలో అది 76గా, అమెరికాలో 79గా ఉంది. కల్తీ ఆహారం వల్లే దేశప్రజల ఆయు ప్రమాణం పెరగడం లేదనే చర్చ జరుగుతున్నది. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో ఫుడ్‌సేఫ్టీ స్టాండర్స్ ఆఫ్ ఇండియా ప్రతి యేడాది వివిధ రాష్ట్రాల్లో పాటిస్తున్న ఆహార ప్రమాణాలను పరిశీలిస్తుంది. పెద్ద, చిన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేటగిరిలుగా విభజించి, 2018 నుంచి ఫుడ్‌సేఫ్టీలో రాష్ట్రాల వారీగా ర్యాంకింగ్‌ను కేటాయిస్తున్నది. 2020-21లో విడుదల చేసిన జాబితాలో తెలంగాణ రాష్ట్రం 36 పాయింట్లతో పదో స్థానంలో నిలిచింది. 2021-22లో 20 పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ 15వ స్థానంలో నిలిచింది. మొత్తం ఐదు కొలమానాల్లో వంద పాయింట్స్‌కుగాను రాష్ట్రానికి కేవలం 34.5 పాయింట్సే వచ్చాయి. 2022-23లో తెలంగాణ 12వ స్థానంలో నిలిచింది. 2006లో కేంద్ర ప్రభుత్వం ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్‌ను తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం నాణ్యతా ప్రమాణాలను పాటించడం లేదని పిస్తే వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చు.స్థానిక మున్సిపల్ కార్పొరేషన్, జిహెచ్ఎంసిలోని ఫుడ్‌సేఫ్టీ అధికారులను నేరుగా కలిసి కంప్లయింట్ ఇవ్వవచ్చు. ఫిర్యాదు వచ్చిన వెంటనే ఆ ప్రాంత పరిధిలో ఉన్న ఫుడ్ ఇన్స్పెక్టర్ సదరు హోటల్‌కు వెళ్లి తనిఖీ నిర్వహిస్తారు. సేకరించిన వంటకాలను ల్యాబ్‌లకు పంపించి నివేదికను సదరు హోటల్ యజమానులకు పంపిస్తారు. ఆ నివేదికను సవాలు చేసుకునేందుకు హోటల్ యాజమాన్యానికి 30 రోజులు సమయం ఉంటుంది.నెలరోజుల్లో యజమానులు స్పందించని పక్షంలో సంబంధిత అడ్జ్యుడికేషన్ ఆఫీసర్ దగ్గర కేసు నమోదు చేస్తారు. అన్‌సేఫ్ (సురక్షితం కానివి) అని వస్తే క్రిమినల్ కోర్టులోనూ, సబ్‌స్టాండర్డ్ అనివస్తే కేసు ఫైల్ చేస్తారు. సబ్ స్టాండర్డ్ (నిర్దేశిత ప్రమాణాల కంటే తక్కువ స్థాయి) వస్తే హోటల్ స్థాయి, ఆదాయం, సిబ్బందిని బట్టి రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తారు. అన్‌సేఫ్ అని నివేదిక వస్తే ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు జరిమానా లేదా కోర్టు ద్వారా శిక్ష ఉంటుంది.ఒకే హోటల్ మీద పదేపదే ఫిర్యాదులు వస్తేవాటిని పరిశీలించి సదరురెస్టారెంట్లు తగిననివారణ చర్యలు తీసుకోకపోతే వాటి లైసెన్స్ కూడా రద్దుచేస్తారు. ●

# పదేళ్లలో మూడో బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్



## కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, మే 20:** ప్రధాని మోడీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత వచ్చే పదేళ్లలో భారత్ ప్రపంచవలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 2014 నుంచి 2024 మధ్య కాలంలో మోడీ దేశ ఆర్థికవ్యవస్థకు స్పష్టమైన మార్గాన్ని వేశారు. పాలసీ ద్రవ్యోల్బణం, బడ్జెట్ నష్టాలు, మౌలిక సదుపాయాల ఖర్చులు, పిఎస్‌యు బ్యాలెన్స్ షీట్లు, షేర్ మార్కెట్ పరిస్థితి మొదలగు వాటిని మేము మా పరిపాలన కాలంలో సరైన మార్గంలో ఉంచాము. మేము అధికారం చేపట్టక ముందు డీమ్యాట్ ఖాతాల సంఖ్య 2.20 కోట్లుగా ఉండగా, ఇప్పుడు అది 15కోట్లకు చేరుకుంది. భారత్‌ను తయారీ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం అనేక విధానాలను రూపొందించిందని షా అన్నారు. గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రికల్ వాహనాలు, ఇథనాల్ ఉత్పత్తి వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా మార్చడానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. ఈ రంగాలు రాబోయే 25యేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తాయి. తద్వారా భారత దేశం అగ్రగామిగా నిలుస్తుంది. వాటి ప్రయోజనాలను 25 సంవత్సరాల పాటు పొందుతాము. సెమీకండక్టర్, రక్షణ ఉత్పత్తి, అంతరిక్ష సాంకేతికత, స్టార్టప్‌లకు గణనీయమైన ప్రోత్సహాలను అందించాం.

బిజెపి ప్రభుత్వం జిడిపికి హ్యూమన్ టచ్ ఇచ్చిందని హోంమంత్రి అన్నారు. 14 కోట్ల మరుగుదొడ్ల నిర్మిస్తే, 14 కోట్ల కుటుంబాలు గౌరవంగా జీవించాయి. 10 కోట్ల కుటుంబాలు వంట గ్యాస్ కనెక్షన్ పొందినప్పుడు, 50కోట్ల మంది ప్రజలు పొగ రహిత, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. మంచి నీటి సరఫరా ద్వారా ఫ్లోరైడ్ రహిత మంచినీటిని 14 కోట్ల కుటుంబాలు పొందుతున్నాయన్నారు. జిడిపి పెరిగితే ప్రజల ఆరోగ్యంకూడా మెరుగుపడుతుందని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వంలోనే ఐదు కిలోల ఉచిత బియ్యం రేషన్‌ప్రతి కుటుంబానికి అందుతున్నదన్నారు. ప్రతి కుటుంబం తమ హయాంలో విద్యుత్ కనెక్షన్ పొందగలిగిందని, నాలుగుకోట్ల పక్కాగృహాలు నిర్మించామని, మరో మూడు కోట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. భారత్‌ను ఉత్పత్తిరంగ హబ్‌గా తీర్చి దిద్దడంతోపాటు భారత్ మార్కెట్‌ను 60నుంచి 70 కోట్ల టర్నోవర్‌ను 130 కోట్లకు తీసుకెళ్ల గలిగామన్నారు. గతంలో ప్రజల్లో కొనుగోలుశక్తి మందగించిందని, వారి ప్రాథమిక అవసరాలు నెరవేర్చడంతోమోడీ ప్రభుత్వ హయాంలో వారిలో కొనుగోలుశక్తి పెరిగిందని అన్నారు. యుపిఏ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ నెమ్మదిగా ఉండగా, మాజీ ప్రధాని అటల్ జీ దానిని 11వ స్థానంలో ఉంచారు. మన్మోహన్ సింగ్ దానిని 11వ స్థానంలోనే ఉంచారు. ఇప్పుడు మోడీ 11నుంచి 5వస్థానానికి తీసుకెళ్లారు. మూడోసారి మోడీ ప్రభుత్వ హయాంలో భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థ ఉన్న మూడోదేశంగా మారుతుందని అమిత్‌షా చెప్పారు.

# 'పోల్' పదనిసలు



హిమాచల్‌లోని మండీలో బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కంగనా రనౌత్

## క్షీణిస్తున్న పట్నాయక్ ఆరోగ్యంపై కమిటీ వేస్తాం!

### ఒడిశా ఎన్నికల ప్రచారంలో ప్రధానిమోడీ



**బారిపద,(ఒడిశా), మే 29:** ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆరోగ్యం ఆకస్మికంగా క్షీణించిన వైనంపై దర్యాప్తుచేయాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని బారిపదలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ 77 ఏళ్ల నవీన్‌పట్నాయక్ ఆరోగ్యం క్షీణించడం వెనుక ఏమైనా కుట్ర ఉందా? ప్రస్తుతం ప్రభుత్వాన్ని నడుపుతున్న లాబీ ఇందుకు సమాధానం చెప్పాల్సి ఉందని ధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన వెంటనే ఒక ప్రత్యేక కమిటీని వేసి ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆరోగ్యం క్షీణించడంపై విచారణజరిపిస్తామని సంచలన ప్రకటన చేసారు. ఇదే తీరులో హోంమంత్రి అమిత్‌షా, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మలు కూడా ఇదేవిధమైన ఆరోపణలు, విమర్శలు సంధించారు. తమిళనాడుకు చెందిన బిజెడి నేత వికెపాండ్యన్ ముఖ్యమంత్రికి కుడిభుజంగా చెపుతుంటారు. ఎన్నికల ప్రచారం ప్రసంగాల్లో తన బాస్ వణుకుతున్న చేతులను కవర్‌చేయడానికి ప్రయత్నించారని బిజెపినేతలు సైతం గుర్తించారు. ఒడిశాలో ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు పాండ్యన్‌కే ఉన్నాయని అమిత్‌షా ఇప్పటికే వ్యాఖ్యలుచేసారు.

అయితే ఒడిశాలో తమిళ్‌బాబుకు ఛాన్స్‌లు లేవని అమిత్‌షా ఎద్దేవాచేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలను పాండ్యన్‌కూడా కొట్టిపారేసారు. నవీన్‌బాబు తమిళ అధికారిని పాలకుడిగా తెస్తున్నారని, బిజెడిని గద్దెదించి ఒడియా మాట్లాడే ముఖ్యమంత్రిని ఎన్నుకోండి అంటూ ర్యాలీల్లో పిలుపునివ్వడం కూడా నవీన్ ఆరోగ్యం టార్గెట్‌గానే నడిచింది. బిజెపి అధికారంలోకి వస్తే ఈ గడ్డపై పుట్టిన భూమిపుత్రునికే పట్టం కడతామని అన్నారు. అయితే ఈ విమర్శలు, దాడులను పట్నాయక్ తీవ్రంగా తప్పికొట్టారు. అబద్దాలు ప్రచారంలో బిజెపి నేతలు ముందువరుసలో ఉన్నారన్నారు. అబద్దాలకు కూడా కొంత పరిమితి ఉంటుందని, ప్రస్తుతం తన ఆరోగ్యానికి వచ్చిన ప్రమాదం ఏమీ లేదన్నారు. మోడీ ప్రత్యేక టార్గెట్‌గా చేస్తున్న విమర్శల దాడులు ఈసారి రాష్ట్రంలోను, పార్లమెంటు స్థానాల్లోను బిజెపి మెజార్టీస్థానాలు గెలవాలన్న లక్ష్యంతోనే ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభపరంగా బిజెపి ముందున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష కాంగ్రెస్ ఇండియా కూటమినుంచి గట్టిపోటీ ఉన్నప్పటికీ నెగ్గుకు రాగలమని భావిస్తోంది. 2019లో బిజెడి 21 స్థానాల్లో 12 లోక్‌సభ సీట్లు గెలిచింది. ఎనిమిది స్థానాలు బిజెపి గెలిచింది. కాషాయ పార్టీకి 16.9శాం ఓటుబ్యాంకు లభించింది. ఈసారి మరింతగా ఓటుబ్యాంకు వస్తుందని అంచనా. అంతేకాకుండా రాష్ట్రంలో ఇప్పటివరకూ బిజెపి ప్రభుత్వం ఏర్పడలేదు. ఈసారి ఖచ్చితంగా బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేయాలన్న లక్ష్యంతోనే మోడీ, అమిత్‌షా బిజెపి హైకమాండ్ అతిరథ మహారథులు రాష్ట్రంపై ఫోకస్‌పెంచారు. చివరి విడత ఎన్నికల్లో ఉన్న అన్ని స్థానాలు గెలుచుకునే లక్ష్యంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు.

## చివరి విడతలో పోటీపడుతున్న కోటీశ్వరులు

### అగ్రస్థానంలో కేంద్రమాజీ మంత్రి హర్‌సిమ్రత్‌కౌర్ బాదల్



**న్యూఢిల్లీ, మే 29:** సార్వత్రిక ఎన్నికల్లో చిట్టచివరిదశ ఎన్నికలకోసం అధికార విపక్ష నేతలు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. ఏడో విడత పోటీచేస్తున్న అభ్యర్థుల్లో బిలియనీర్లు కూడా ఉన్నారు. మొత్తం 57 పార్లమెంటు నియోజకవర్గాల్లో 904 మంది అభ్యర్థులుపోటీచేస్తున్నారు. ఎనిమిది రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో ఈ స్థానాలు ఏడో విడత పోలింగ్‌లోకి వచ్చాయి. శనివారం అంటే జూన్ ఒకటవ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు యధావిధిగా నాలుగోతేదీనే జరుగుతుంది. పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో మూడో వంతు అభ్యర్థులు కోటి రూపాయలకు పైగానే తమకు ఆస్తులున్నట్లు తెలిపారు. మొత్తం 904 మందిలో 299 మంది తమ ఆస్తులు కోటికిపైగా ఉన్నాయని ప్రకటించారు. 111 మంది అభ్యర్థులు తమ ఆస్తులు ఐదు కోట్లకుపైగా ఉన్నాయని, 84 మంది అభ్యర్థులు రెండుకోట్లనుంచి ఐదు కోట్లకుపైబడి ఉన్నాయని వెల్లడించారు. 257 మంది అభ్యర్థులు తమ ఆస్తులు పదినుంచి 50 లక్షలమధ్యలోనే ఉన్నాయని, 2289 మంది అభ్యర్థులు తమ ఆస్తులు పదిలక్షలలోపే ఉన్నట్లు తమతమ అఫిడవిట్లలో వెల్లడించారు. పంజాబ్‌నుంచి ఎక్కువ మంది ఉన్నారు. 328 మందిపోటీలో ఉంటే వారిలో 102 మంది కోటీశ్వరులే. ఉత్తరప్రదేశ్‌లోని 144 మంది అభ్యర్థుల్లో 55 మంది ఉన్నారు. బీహార్‌లో 134 మంది అభ్యర్థుల్లో 50 మంది కోటీశ్వరులుంటే పశ్చిమబెంగాల్‌లో 124 మందిలో 31 మంది కరోడ్‌పతిలున్నారు. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లో 37 మందిపోటీచేస్తే 23 మంది కోటీశ్వరులున్నట్లు తేలింది. ఛండీఘర్, జార్ఖండ్, ఒడిశాల్లో తొమ్మిది మందిచొప్పున రెండురాష్ట్రాల్లోను, 20 మంది అభ్యర్థులు ఒడిశాలోను కోటీశ్వరులున్నారు. బిజెపిలో ఎక్కువ మంది ఉన్నారు. 51 మంది పోటీ చేస్తే 44 మంది ఉన్నారు. కాంగ్రెస్‌లోకూడా 31మందిలో 30మంది అభ్యర్థులు కోటికిపైగా ఆస్తులున్నవారున్నారు. బహుజన్ సమాజ్‌పార్టీ 22 మంది ఉన్నారు. శిరోమణి అకాలిదళ్, ఆమ్ ఆద్మీపార్టీల్లో 13మందిచొప్పున కోటీశ్వరులుంటే స్వతంత్ర అభ్యర్థుల్లోకూడా మొత్తం 375 మందిలో 80మంది కోటీశ్వరులున్నారు. ఇక అభ్యర్థులపరంగాచూస్తే పంజాబ్‌నుంచి హర్‌సిమ్రత్‌కౌర్ బాదల్‌కు ఎక్కువ ఆస్తులున్నాయి. ఆమెకు 198 కోట్లవరకూ ఉన్నట్లుతెలిపారు. బిజెపికి చెందిన బైజయంత్ పాండా 148 కోట్లతో రెండోస్థానంలో ఉన్నారు. కేంద్రపారనుంచి పోటీచేస్తున్నారు. ఛండీఘర్‌నుంచి పోటీలో ఉన్న సంజయ్‌టాండన్ 111 కోట్లు, హిమాచల్‌లోని కాంగ్రెస్‌నుంచి పోటీచేస్తున్న విక్రమా దిత్యసింగ్ 100 కోట్లు ఆస్తులున్నట్లు తేలిపారు. ఇక బాలివుడ్‌నటి కంగనారనౌత్ 91 కోట్ల ఆస్తులున్నట్లు అఫిడవిట్ ఇచ్చారు. ఇక ఏడోదశలో అందరికంటే తక్కువ ఆస్తులున్నవారు ఒడిశాలోని జగత్‌సింగ్‌పూర్ ఎస్సీ అభ్యర్థి భానుమతిదాస్ తన ఆస్తులు కేవలం 1500 మాత్రమే ఉన్నట్లు తెలిపారు. జనసేవా డ్రైవర్‌పార్టీ లూథియాన అభ్యర్థి రాజీవ్‌కుమార్ మెహ్రా కూడా తన ఆస్తులు మొత్తంగాచూసినా 2500 రూపాయలు దాటిలేవన్నారు. జాదవ్‌పూర్ మలరామ్ మండల్, కోల్‌కత్తా ఉత్తరస్థానంలో ఉన్న స్వపన్‌దాస్, లూథియానానుంచి పోటీచేస్తున్న కనియలాల్‌లు 2500 నుంచి 3100 రూపాయలు మాత్రమే తమ ఆస్తులని వెల్లడించారు.



పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్‌లో ఎన్నికల బహిరంగసభలో ప్రధాని మోడీ

## పాక్‌లో లోయలో పడిన బస్సు

### 28 మంది మృతి!

**ఇస్లామాబాద్, మే 29:** పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకొంది. బస్సులోయలో పడిపోవడంతో 28 మంది ప్రాణాలు కోల్పోయారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడమే అందుకు కారణమని తెలుస్తోంది. బలూచిస్థాన్ రాజధాని క్వెట్టా సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మీడియా కథనాల ప్రకారం .. టర్బాన్ నుంచి క్వెట్టాకు బస్సు బయలుదేరింది. కనుమ మార్గంలో ప్రయాణిస్తుండగా అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 28 మంది అక్కడిక్కడే మృతి చెందగా .. 22 మందికి తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగాత్రుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతంలో భీతావహ వాతావరణం నెలకొంది. డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం కారణంగానే వాహనం అదుపు తప్పి ఆ లోయలో పడినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలానికి చేరుకున్న రెస్క్యూ బృందం సహాయక చర్యలు చేపట్టింది. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇటీవల బాల్టిస్థాన్ లోనూ ఈ తరహా ఘటనే చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు బస్సులోయలో పడిపోవడంతో 20 మంది ప్రయాణికులు మృతి చెందారు.



## రాధికా సేన్‌కు ఐక్యరాజ్యసమితి అవార్డు

**న్యూయార్క్, మే 29:** డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ స్టెబిలైజేషన్ మిషన్‌లో పనిచేసిన భారతీయురాలైన మహిళా శాంతి పరిరక్షకురాలు మేజర్ రాధికా సేన్‌ను ఐక్యరాజ్యసమితి మిలిటరీ జెండర్ అడ్వొకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డుతో సత్కరించనుంది. మే 30న ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శాంతి పరిరక్షకుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమెకు ఈ అవార్డు అందించనున్నారు. 2019లో మొదటిసారిగా ఈ అవార్డును మేజర్ సుమన్ గవానీ అందుకోగా, రెండోసారి మేజర్ రాధికాసేన్ అందుకోనున్నారు. విధి నిర్వహణలో బలిదానం చేసిన శాంతి రక్షకులకు అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితి శాంతి రక్షకుల దిన్సోతవం సందర్భంగా ఈ నెల 30న డ్యాగ్ హామర్ షోల్డ్ పతకాలను ప్రదానం చేయనున్నట్లు సమితి ప్రకటించింది.

## నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా

### ఢిల్లీ సర్కార్ నిర్ణయం!

**న్యూఢిల్లీ, మే 29:** నీటి కొరత వేధిస్తుండటంతో ఢిల్లీ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. నీటి వృధాను అరికట్టేందుకు పలు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశ రాజధాని నగరంలో ఎండ తీవ్రత, పలుచోట్ల తాగునీటి కొరత వంటి పరిస్థితుల్ని అధిగమించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఎవరైనా నీటిని వృధా చేస్తే రూ.2000 జరిమానా విధించనున్నట్లు మంత్రి అతిశీ తెలిపారు. నీటి పైపులతో కార్లను కడగడం, వాటర్ ట్యాంకర్లు ఓవర్‌ఫ్లో కావడం, వాడుక నీటి నిర్మాణ, వాణిజ్యపరమైన అవసరాలకోసం వినియోగించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలని అధికారుల్ని ఆదేశించారు. ఇందుకోసం ఢిల్లీ వ్యాప్తంగా 200 బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. మే 30 ఉదయం 8గం.ల నుంచి ఈ బృందాన్ని రంగంలోకి దించేలా చర్యల చేపట్టాలని ఢిల్లీ జల్‌బోర్డు సిఇఒకు రాసిన లేఖలో అతిశీ పేర్కొన్నారు. నిర్మాణ స్థలాలు, వాణిజ్య సంస్థల్లో ఏవైనా అక్రమ నీటి కనెక్షన్లు ఉంటే తొలగించాలని అధికారుల్ని ఆదేశించారు.

## టిపిఒ, ఫైర్‌ఆఫీసర్లను అదుపులోకి తీసుకున్న సిట్



### రాజ్‌కోట్ గేమింగ్‌జోన్ ప్రమాదంపై దర్యాప్తు ముమ్మరం

**రాజ్‌కోట, మే 29:** రాజ్‌కోట్ గేమింగ్‌జోన్ ప్రమాదంలో పట్టణప్రణాళికాధికారి ఎండి సగాతియా, అగ్నిమాపక అధికారి బిజె థేబా ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణచేస్తున్నారు. రాజ్‌కోట్ క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు బుధవారం వీరిని అదుపులోకి తీసుకుని తమ కార్యాలయాలకు తరలించారు. టిఆర్‌పి గేమింగ్‌జోన్‌కు వినోదరంగ లైసెన్సు ఉందా, ఎన్‌ఒసి ఉందా అన్న ప్రశ్నలతోపాటు లేఔట్‌కు ఆమోదం ఉందా, ఫైర్‌క్లియరెన్సులు ఇచ్చారా, బిల్డింగ్ వినియోగానికి సంబంధించి లైసెన్సులు ఉన్నాయా అన్న అంశంపై ఎక్కువ ప్రశ్నలు వేసారు.

సంస్థకు సంబంధించి నలుగురు యజమానులున్నారు. యువరాజ్ సింగ్ సోలంకి, రాహుల్ రాథోడ్, ధావల్ థక్కర్; కిరిట్‌సింహ్ జడేజాలు యజమానులుగా ఉన్నారు. అరెస్టుచేసిన ఐదుగురిలో వీరుకూడా ఉన్నారు. ఐదో వ్యక్తి ప్రకాష్ హిరన్‌గా ఉన్నారు. మేనేజర్ నితిన్‌జైన్ కూడా పోలీస్ కస్టడీలోనే ఉన్నాడు. వీరందరిపైనా ఐపిసి 304, 308, 337, 338, 114 సెక్షన్లను నమోదుచేసారు. సిట్ చీఫ్‌కు సీనియర్ ఐఎఎస్,ఐపిఎస్ అధికా రులనైనా ప్రశ్నించే అధికారాలనిచ్చారు.

సిట్ ఛీఫ్ సుభాష్ త్రివేది మాట్లాడుతూ రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన అధికారులు, పోలీస్, విద్యుత్ అధికారులను సైతం విచారించే అధికారాలిచ్చారన్నారు. హోంశాఖ సహాయ మంత్రి సంఘవితమకు స్పష్టమైన ఆదేశాలిచ్చారని, సీనియర్ ప్రభుత్వ ఉద్యోగులనయినా సరే ప్రశ్నించాల్సివేస్తే పిలవచ్చని స్వేఛ్ఛ ఇచ్చారన్నారు. ఏడు ప్రభుత్వశాఖల్లోని ఉద్యోగులందరినీ కూడా విచారణకు పిలుస్తామని, వీరిలో ఇద్దరు పోలీసు అధికారులున్నారని తెలిపారు. ఈ ఇద్దరినీ ఇప్పటికే సస్పెండ్‌చేసినట్లు తెలిపారు. రాజ్‌కోట్ పోలీసులు ఈకేసును మళ్లీ వేరుగా విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. గుజరాత్ హైకోర్టు ఇప్పటికే రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్‌పై ఆగ్రహం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. రాజ్‌కోట్ మున్సిపల్‌కమిషనర్ ఆనంద్ పటేల్, పోలీస్ కమిషనర్ రాజుభార్గవలను ఇప్పటికే అక్కడినుంచి బదలీచేసారు.

## చైనాలో లంచం తీసుకున్న బ్యాంకు అధికారికి మరణశిక్ష!

**బీజింగ్, మే 29 :** లంచం తీసుకున్న కేసులో ఓ బ్యాంకు మాజీ అధికారికి మరణశిక్ష విధిస్తూ తూర్పు చైనాలోని ఓ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అవినీతికి పాల్పడే అధికారులపై చైనా ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమంలో భారీ స్థాయిలో లంచాలు తీసుకున్న కేసులో ఓ బ్యాంకు మాజీఅధికారి దోషిగాతేలాడు. అభియోగాలు రుజువు కావడంతో అతడికి మరణశిక్ష విధిస్తూ తూర్పు చైనాలోని ఓ న్యాయస్థానం తీర్పును వెలువరించింది. అదే బ్యాంకుకు చెందిన ఉన్నతాధికారికి మూడేళ్లక్రితం అదే కోర్టు మరణశిక్ష విధించడం గమనార్హం. చైనా ముహారోంగ్ ఇంటర్నేషనల్ హోల్టింగ్ అనేది చైనా హువారోంగ్ అసెట్ మేనేజిమెంట్ ఆఫ్‌షోర్ కంపెనీ. ఇందులో బెయ్ తియాన్‌హుయ్ అనే వ్యక్తి గతంలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వర్తించారు. ఆ సమయంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనేక ప్రాజెక్టులకు అక్రమంగా అనుమతులు ఇచ్చారు. ఇందులో భారీ స్థాయిలో నగదు చేతులు మారాయని వెల్లడైంది. మొత్తంగా 1.1 బిలియన్ యువాన్ (రూ.1264 కోట్లు)లను లంచం రూపంలో ఆయన తీసుకున్నట్లు తేలింది. విచారించిన స్థానిక న్యాయస్థానం మరణశిక్షను విధిస్తూ తీర్పు వెలువరించింది. అయితే, దీనిపై అప్పీలుకు వెళ్తాడా? లేదా అనే విషయంపై స్పష్టత లేనప్పటికీ .. మరణశిక్ష నుంచి బయటపడటం కష్టమనే చెబుతున్నారు. దశాబ్ద క్రితం చైనా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్.. దేశంలో అవినీతి వ్యతిరేక చర్యలను ముమ్మరం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక మంది అవినీతి అధికారులు పట్టుబడ్డారు. ఇలాంటి వారికి మరణ శిక్ష విధించడం అత్యంత అరుదనే చెప్పవచ్చు. అయితే, సీహెచ్ఐ హెచ్‌లో అవినీతికి పాల్పడి మరణశిక్ష పొందిన రెండో వ్యక్తిగా బెయ్ నిలిచారు. జనవరి 2021 బెయ్ మాజీ బాస్ అయిన లాయ్ షయోమిన్ ఇదే కోర్టు మరణశిక్ష విధించింది. మరుసటి నెల అతడికి ఉరిశిక్ష అమలు చేశారు

# రతన్ టాటాకు హ్యాట్సాఫ్



## తాజ్‌మహల్ హోటల్లోకి వీధికుక్కలకూ అనుమతి!

**ముంబయి, మే 29:** తాజ్ మహల్ హోటల్ ఈ పేరు వింటే గుర్తుకొచ్చేది సంపదే. దేశంలోనే పేరున్న వ్యాపార దిగ్గజాలు, అంతర్జాతీయ సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, సంపన్నులు ముంబయిలో సేదదీరడానికి వచ్చే ప్రదేశం. అడుగడుగునా రాజరికం ఉట్టిపడుతుంటుంది. ఇందులో ఓ మానవీయ కోణం కూడా ఉంది. రతన్ టాటా మూగజీవాలపై చూపే ప్రేమకు ఈ హోటల్ ఓ నిదర్శనంగా నిలిచింది. ఈ విషయాన్ని ప్రముఖ హెచ్ఆర్ నిపుణురాలు రుబీఖాన్ తన లింక్డిన్ పోస్టులో వెల్లడించారు. తాను ఆ హోటల్‌కు వెళ్లినప్పుడు ఓ వీధి శునకం ప్రవేశద్వారం పక్కనే నిద్రపోవడాన్ని గమనించినట్లు రూబీ పేర్కొన్నారు. చాలా విలాసవంతమైన ఆ ప్రదేశంలో అది ఎందుకు ఉందా అనే సందేహం రావడంతో అక్కడే ఉన్న సిబ్బందిని దాని గురించి ప్రశ్నించినట్లు వెల్లడించారు. వారు చెప్పిన సమాధానం విని రతన్ టాటాపై గౌరవం మరింత పెరిగినట్లు పేర్కొన్నారు. ఆ శునకం పుట్టినప్పటి నుంచి అక్కడే పెరిగింది. హోటల్‌లో ఓ భాగమైపోయింది. అక్కడికి వచ్చే ఏ మూగజీవాన్నైనా జాగ్రత్తగా చూసుకోవాలని రతన్‌టాటా నుంచి విస్పష్టమైన ఆదేశాలున్నాయి అని సిబ్బంది వెల్లడించినట్లు రాసుకొచ్చారు.

నిత్యం విఐపిలు వచ్చే ప్రతిష్టాత్మక సంస్థ వద్ద ఆ శునకం ప్రశాంతంగా నిద్రపోవడం తన మనసును తాకిందని రూబీ పేర్కొన్నారు. చాలా మంది అతిథులు అసలు దానిని గమనించి ఉండరన్నారు. ఇంత గందరగోళం మధ్య కూడా ఆ ప్రదేశాన్ని అది సొంతదిగా భావించిందని ముచ్చటపడ్డారు. మనం తరచూ చెప్పే కలుపుగోలుతనం, సైకలాజికల్ సేఫ్టీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ వంటివి ఇక్కడ కార్యాచరణలో కనిపించాయన్నారు.

## పుణె కారు ప్రమాదం కేసు:

# జువైనల్ బోర్డు సభ్యులపై విచారణ

**ముంబయి, మే 29:** పుణె రోడ్డుప్రమాదం కేసులో జువైనల్ జస్టిస్ బోర్డు వ్యవహారశైలి వివాదాస్పదంగా మారడంతో రాష్ట్ర ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టింది. మహిళా, శిశు అభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ నేతృత్వంలో అయిదుగురు సభ్యుల కమిటీని నియమించింది. మద్యం తాగి రోడ్డు ప్రమాదానికి కారణమైన బాలుడికి అతి తేలిగ్గా బెయిల్ ఇవ్వడంపై విచారణ జరపనున్నారు. ఈ విషయంలో నిర్ణయం తీసుకున్న జువైనల్ బోర్డు అధిపతి డాక్టర్ ఎల్ఎన్ దన్వాడే పాత్రపై దర్యాప్తు చేయనున్నారు. ఈ ప్రమాదం కేసు జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుటకు రాగానే 300 పదాలతో వ్యాసరచన చేయమడనం, 15 గంటలు ట్రాఫిక్ పోలీసులకు సాయం తదితర నిబంధనలతో తక్షణమే బెయిల్ ఇచ్చేసింది. ఈ నిర్ణయంతో



దేశవ్యాప్తంగా విమర్శలు మొదలయ్యాయి. దీంతో తిరిగి నిందితుడిని అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు, డాక్టర్లు నిందితుడికి సాయం చేసినట్లు తేలడంతో ఇప్పుడు జువైనల్ బోర్డుపై ప్రభుత్వం దృష్టి పడింది. దీంతో అయిదుగురు సభ్యుల కమిటీని నియమించింది. ఇది విచారణ జరిపి వచ్చే వారం మహిళా శిశు అభివృద్ధి శాఖకు నివేదికను సమర్పించనుంది. పోర్ష్ కారు ప్రమాదం జరిగిన సమయంలో బాలుడు మద్యం తాగి ఉన్నట్లు తాజాగా అతడి మిత్రులు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. వారిని దర్యాప్తు అధికారులు ఆరుగంటలపాటు విచారించారు. ప్రమాద సమయంలో నిందితుడు కారు డ్రైవ్ చేయనట్లు చూపించాలని అతడి కుటుంబ సభ్యులు తీవ్రంగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు వైద్యులు డబ్బుకు కక్కుర్తిపడి నిందితుడి రక్తనమూనాలను మార్చేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. దీంతో వారిని అరెస్టు చేశారు. ఇద్దరు పోలీసు అధికారులు ఇప్పటికే సస్పెండ్ అయ్యారు.

30-5p6exHMNWJQE.qxd:30-5p6exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1



# హాసన్ ఎంపి ప్రజ్వల్‌కు ముందస్తు బెయిల్ తిరస్కరణ

## బెంగళూరుకు రాగానే అరెస్టుకు కసరత్తులు



**బెంగళూరు, మే 29:** మహిళలపై లైంగి దౌర్జన్య ఆరోపణలు ఎదుర్కొంటున్న హాసన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ప్రజాప్రతి నిదులప్రత్యేక కోర్టు తిరస్కరించింది. ప్రజ్వల్ తరపు న్యాయవాది అరుణ్‌కోర్టులోముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా న్యాయస్థానం దాన్ని కొట్టివేసింది. మరోవైపు మ్యూనిచ్‌నుంచి ప్రజ్వల్‌మే 30న బెంగళూరు వచ్చేందుకు విమానం టికెట్లు బుక్‌చేసుకున్నట్లు తెలుస్తోంది. మే 31న ఆయన బెంగళూరులో అడుగుపెట్టే అవకాశం ఉంది. దీనితో అందరి దృష్టి ఇపుడు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంపైనే పడింది. విమానాశ్రయంలో దిగిన వెంటనే సిట్ అధికారులు ఆయన్ను అరెస్టుచేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది అశ్లీల విడియోల కేసులో ప్రధాన నింది తుడుగా ఉన్న ప్రజ్వల్‌ను స్వదేశానికి రప్పించేందుకు పోలీసులు ముమ్మరప్ర యత్నాలుచేస్తున్నారు. ఈక్రమంలోనే పోలీసులకు లొంగిపోవాలంటూ మాజీ ప్రధాని దేవెగౌడ హెచ్చరికల నేపథ్యంలో ముంద స్తుప్రణాళికప్రకారమే తాను విదేశీ పర్యటనకువెళ్లానని, మే 31న ఉదయం పది గంటలకు సిట్ ఎదుట హాజరవుతానని ప్రకటించారు. ఈకేసు లో దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తానని ఇప్పటికే ఒక సెల్ఫీ విడియో విడుదల చేసారు. తనపై నమోదయిన కిడ్నాప్ కేసులో అరెస్టుచేస్తారనే భయంతో ఇపుడుప్రజ్వల్ తల్లి భవానీ రేవణ్ణ ప్రత్యేక కోర్టులోముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలుచేసారు. దీనిపై బుధవారం కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సిట్‌తరపు న్యాయ వాది ఆమెకు ముందస్తు బెయిల్‌పై అభ్యంతరం తెలిపారు. ఇదేక ఏసులో ఆమెభర్త హెచ్‌డి రేవణ్ణ మద్యంతర బెయిల్‌ను సైతం రద్దుచేయాలనికోర్టునను కోరారు. ఇరువర్గాలువాదనలు విన్న న్యాయస్థానం భవానికి ముందస్తు బెయిల్‌పై తీర్పును మే 31వ తేదీకి రిజర్వుచేసింది.


# ఉద్యమం సమయంలో కెసిఆర్ ఫోన్ సైతం ట్యాప్

## కెసిఆర్‌ను బద్నాం చేయడం తప్ప మరేం లేదు: మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే29:** రాష్ట్రంలో సంచలనం రేపుతోన్న ఫోన్ ట్యాపింగ్ కేసుపై బిఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలం గాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే సమయం సిఎం రేవంత్‌రెడ్డికి లేదని... ఎంత సేపు పక్కవారిపై నిందలు వేయడమే ఆయన పని అని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో ప్రజాప్రతినిధిని కొనుగోలు చేయడానికి వెళ్లి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. లైవ్‌లో దొరికిన రేవంత్‌కు లై డికెట్టర్ పెడితే ఎలా ఉంటుందని ప్రశ్నించారు. కెసిఆర్‌కు లై డిటెక్టర్ పెడితే కాళేశ్వరం విషయాలు బయటకు వస్తాయని రేవంత్ మాట్లాడటం అవివేక మన్నారు. సిఎం పదవిలో ఉండి మాజీ ముఖ్య మంత్రిగా ఉన్న వారిని మాట్లాడతారా? అని అసహనం వ్యక్తం చేశారు. చంద్ర బాబు,వైఎస్ హయాంలో జరిగిన ఎన్‌కౌంటర్ ఫలానా వాళ్లు చెబితే చేశామని ఎవరైనా పోలీసు అధికారుల చెప్తారా? అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ , లీగల్ సెన్స్‌లేని నానెన్స్ అని వ్యాఖ్యానించారు. ఉద్యమ సమయంలో కెసిఆర్ ఫోన్ ట్యాపింగ్ చేసిన విషయం తెలిసినా దాన్ని పట్టించుకోలేదు. ఫోన్ ట్యా పింగ్ వ్యవహారాన్ని సిల్లీ ఇష్యూగా పక్కన పెట్టామని తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాలు తెరమీదకు రాగానే డైలీ సీరియల్లా ఏదో ఒక లీకు విడిచి ప్రజల అటెన్షన్ డైవర్షన్ చేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ అనేది వ్యవస్థలో భాగంగా ఆయా సంస్థల పరిధిలో జరిగేదని స్పష్టం చేశారు. రోజు వారీ లీకులతో వార్తలు రాయిం చడం కూడా నేరమని, వార్తలు రాయించడంతో పాటు తీర్పులు కూడా ఇచ్చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్‌ను,బిఆర్ఎస్ నేతలను బద్నాం చేయడమే లక్ష్యంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడుస్తుందని మండి పడ్డారు. ట్యాపింగ్ కేసులో లీకు వార్తలు ఇలాగే కొనసాగితే లీగల్‌గా ముందుకెళ్తామని హెచ్చరిం చారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన ఆరు నెలల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వంపైన విమర్శలు చేయటం తప్ప చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ హామీలు అమలు కాలేదని విమర్శిం చారు. కాంగ్రెస్ ఇస్తామన్న బోనస్ బోగస్‌లా అయ్యిందని ఎద్దేవా చేశారు. రైతులపై లాఠీ చార్జీ చేయటం సరికాదన్నారు. గతంలో రైతులు విత్తనాల కోసం లైన్‌లో ఎక్కడ నిలబడ లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇప్పుడే ఎందుకు లైన్‌లో నిలబడే పరిస్థితి వచ్చిందని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలు మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# పిఎంఎల్ అధ్యక్షుడిగా మళ్లీ నవాజ్ షరీఫ్ ఎన్నిక



**ఇస్లామాబాద్, మే 29:** పాకిస్థాన్ ముస్లింలీగ్ నవాజ్ అధ్యక్షుడిగా పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ మళ్లీ ఎన్నికయ్యారు. లాహోర్ వేదికగా నిర్వహించిన పార్టీ జనరల్ కౌన్సిల్ సమా వేశంలో ఏకగ్రీవంగా ఆయన పేరును ఖరారు చేశారు. మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆయన పనామా పేపర్ల కేసులో పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.

దాంతో నాలుగేళ్ల క్రితం లండన్ వెళ్లిపోయి, గతేడాది అక్టోబర్‌లోనే స్వదేశానికి తిరిగొచ్చారు. దాదాపు ఆరేళ్ల తర్వాత పార్టీ బాధ్యతలు ఆయన చేతికి వెళ్లడం గమనార్హం. నవాజ్ పదవిలో ఉండగా 1998, మే 28న పాక్ తొలిసారి అణు పరీక్షలు చేపట్టగా ఆ చారిత్రక ఘట్టానికి 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రోజే ఆయన పార్టీ బాధ్యతలు చేపట్టడం గమనార్హం.

# అమెరికాలోను చెత్తనగరాలు



**వాషింగ్టన్, మే 29:** అమెరికా అంటే ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలు, పరిశుభ్రమైన రోడ్లు, సుందరమైన బీచ్‌లే కాదు. అగ్రరాజ్యంలో కూడా చెత్తాచెదారం, కాలుష్యం, బొద్దింకలు, ఎలుకలు రాజ్యమేలే ప్రాంతాలు కూడా ఉన్నాయి. లాన్ స్టార్టర్ అనే సంస్థ చేసిన సర్వేప్రకారం టెక్సాస్ రాష్ట్రంలోని హ్యూస్టన్‌నగరం అమెరికాలో కెల్లా అత్యంత చెత్తనగరంగా నిలిచింది. ఈ నగరంలో గాలి నాణ్యత దారుణంగా ఉందని సంస్థ వివ రించింది. ఎప్పుడు కూలతాయో అన్నట్లుగా భవనాలు ఉంటాయని, ఎటుచూసినా బొద్దింకలు నగరమంతా కనిపిస్తుంటాయని వివరించింది. అలాగే శాన్ ఆంటోనియో, టాంపా నగరాల్లోనూ బొద్దింకల సమస్య తీవ్రంగా ఉందని నివేదిక తెలిపింది. ఈ మూడు నగరాలకు బొద్దింకల రాజధానులుగా చెప్పవచ్చని సర్వే ప్రస్తావించింది. ఇక బోస్టన్,ఫిల డెల్ఫియా, బాల్టిమోర్ నగరాల్లో ఎలుకలు దండయాత్ర చేస్తాయని తేల్చింది. ఎలుకలు అంటే భయపడేవారు ఈనగరాలకు వెళ్లకపోవడమే మంచిదని సర్వేసూచించింది. న్యూయార్క్‌నగరం కూడా అంత అందంగా ఏమీ ఉండదట. పరిశుభ్రత విషయంలో ఈనగరం 12వ స్థానానికే పరిమితమని సర్వేసంస్థ పేర్కొంది. ఈ రాష్ట్రంలోని శాన్ బెర్నార్డినో నగరాన్ని నాలుగో చెత్తనగరంగా ఎంపికచేసింది. దీన్ని కాలిఫోర్నియా రాష్ట్రానికి 'చంకోగా ఉం టుందని వర్ణించింది. ఆ నగరంలో గాలి నాణ్యత దారుణంగా ఉంటుందని లాన్‌స్టార్టర్ తెలిపింది. అలాగే రివర్‌సైడ్, ఒంటారియో నగరాల్లో భరించలేని దుర్గంధం వ్యాపిస్తుందని, స్వచ్ఛమైన మంచినీరు లభించే నగరాలను వేళ్లపై లెక్కపెట్ట వచ్చని సర్వేసంస్థ ప్రకటించింది. చెత్తనగరాల జాబితాలో మొత్తంగా 19వ స్థానంలో నిలిచిన లాస్‌వేగాస్‌లో రక్షిత తాగునీరు ఎండమావేనని తెలిపింది. ఇక్కడినీరు తాగేందుకు ఎంతమాత్రం సురక్షితం కాదనివివరించింది. మరోవైపు ఓహాయో రాష్ట్రంలోని ఐదు నగరాల్లో సిగరెట్‌ప్రియులు ఎక్కువని ఉటంకించింది. అందుకే అక్కడ రోడ్లన్నీ సిగరెట్ పీకలతో నిండి పోతుంటాయి. ఫ్రీమౌంట్, క్యాలిఫోర్నియా, విన్‌స్టన్ సేలం, నార్త్ కరోలినా లోనూ పరి శుభ్రత గాలిలో దీపం చందమే నని లాన్‌స్టార్టర్ తెలిపింది. గాలి నాణ్యత మౌలికవసతుల చెద సమస్యలు, స్థానికుల అసంతృప్తి తదితర అంశాల ఆధారంగా లాన్‌స్టార్టర్ సంస్థ అమెరికాలోని నగరాలకు ర్యాంకులు కేటా యించింది. స్వచ్ఛత విషయంలో వర్జీనియా బీచ్ తొలిస్థానంలో నిలిచింది.

# నేడు కేరళకు రుతుపవనాలు

### జూన్ 1,2 తేదీల్లో పలు రాష్ట్రాల్లోకి..

### 2 రోజుల్లో ఏపీ,తెలంగాణలో భారీ వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే29:** దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రజలు ఎండ తీవ్రత తో సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ(ఐఎండీ) శుభవార్త తెలిపింది. మే 30వ తేదీన ఎప్పుడైనా రుతు పవనాలు భారత సరిహద్దులోకి ప్రవేశించవచ్చని పేర్కొంది. గురువారం సాయంత్రం కల్లా రుతుపవనాలు కేరళకు చేరుకోవచ్చు. ఈసారి రుతుపవనాలు కేరళలో సమయం కంటే ముందే వస్తున్నాయి. అయితే ఇప్పటికే భారీ వర్షాలు,నీటి ఎద్దడితో కేరళ అల్లాడిపోతోంది. కేరళలో రుతుపవనాలకు ముందు కురిసిన వర్షాలు త్వరలో రుతుపవనంగా మారనున్నా యని ఐఎండీ పేర్కొంది. బుధవారంనాడు కొట్టా యం, ఎర్నాకులం జిల్లాల్లో రెడ్ అలర్ట్,మరో మూడు జిల్లాల్లో అరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అంతేకాకుండా కేరళతో పాటు పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, అస్సాంలోని కొన్ని ప్రాంతాలకు జూన్ 1,2 తేదీల నాటికి చేరుతాయి. మహా రాష్ట్ర, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ఎగువభాగం,పశ్చిమ బెంగాల్‌కు మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయి. మొత్తంగా జూన్ 10లోపు రుతుపవనాలు పూర్తిగా చేరుకుంటాయని ఐఎండీ తెలిపింది. నైరుతి రుతుపవనాలు సాధారణంగా జూన్ 1 నాటికి కేరళలోకి ప్రవేశిస్తాయి. కానీ ఈసారి రెండు రోజుల ముందు ప్రవేశిస్తున్నాయి. సాధారణంగా ఇది ఉప్పెనతో ఉత్తరంవైపు కదులుతుంది. జూలై 15 నాటికి దేశం మొత్తాన్ని కవర్ చేస్తుంది. దీనికి ముందు మే22న రుతుపవనాలు అండమాన్, నికోబార్‌ను దీవులను తాకాయి. దేశంలో ఎల్‌నినో వ్యవస్థ బలహీనపడే లా నినా పరిస్థితులు చురుగ్గా మారుతున్నాయని, ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. సమయానికి ముందే రుతుపవనాలు దేశంలోకి రావడమే దీనికి కారణమని తెలిపింది. అదే సమయంలో లా నినాతో పాటు హిందూ మహాసముద్ర ద్విధ్రువ (ఐఒడి) పరిస్థితులు కూడా అనుకూలంగా ఉంటాయి.

# శాసనకర్తలు లేకుండా టీచర్ల బదలీ చట్టం ఎలా చేస్తారు?

- సిఇఒకు ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షుడు సూర్యనారాయణ ఫిర్యాదు

**అమరావతి, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్నికలకోడ్ అమలులో ఉన్నప్పటికీ, పాఠశాల విద్యాశాఖలో టీచర్ల బదలీచట్టంచేస్తామని కొందరు అధికారులు ప్రతిపాదించటం సహేతుకం కాదని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సిఇఒకు ఫిర్యాదు చేసింది.. అసలు శాన సభ కాలపరిమితి ముగిసిందని, శాసనకర్తలు లేకుండా అధికారులు ఈ రకమైన చట్టం ఎలా చేస్తారని ప్రశ్నించింది. ఈమేరకు ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షుడు కెఆర్ సూర్యనారాయణ బుధవారం సిఇఒకు ఫిర్యాదు చేశారు.. పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయుల బదలీలపై చట్టానికి ప్రతిపాదించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల విద్యాశాఖలో జెడిగా ఉన్న రామలింగం సర్వాంతర్యామిలా వ్యవహరిస్తూ, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ ఫిర్యాదు చేశారు. సిసిఏ నిబంధనల ప్రకారం పాఠశాల విద్యాశాఖ జెడీపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హిందీ అమలుకై ఆలోచనా ధోరణి మార్చుకోవాలి

## ఎస్‌బిఐ సిజిఎం రాజేష్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** హిందీ అమలు కోసం మన ఆలోచనలు, ధోరణిని మార్చుకోవాలిసన అవసరం ఎంతైనా ఉందని ఎస్‌బిఐ సిజిఎం రాజేశ్‌కుమార్ అన్నారు. హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో అధికార భాష అమలుపై ఆయన సమీక్షించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాజభాష అమలులో వేగాన్ని కొనసాగించి, నిరంతర పురోగతిని సాధించాలన్నారు. డిసి బిస్వాస్ మాట్లాడుతూ అధికార భాష అమలుకు సంబంధించి రికార్డుల నిర్వహణపై తెలుసుకోవాలన్నారు. అధికార భాష డేటా విషయంలో సీరియస్‌గా ఉండాలని సూచించారు. అంతకు ముందు గత అర్థ సంవ త్సరంలో అమలు చేసిన కార్యాచరణపై సమీక్షించారు. అనంతరం హిందీ అమలుపై నిర్వహించిన పోటీల్లో విజేతలు, కార్యాలయా ల్లో అమలులో అత్యుత్తమ పనితీరు కనపరచిన సిబ్బందికి సర్టిఫికెట్లు, రాజ్‌భాష షీల్డ్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




పోటీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్‌బిఐ అధికారులు

# ఎసిబి కస్టడీకి ఎసిపి ఉమామహేశ్వరరావు

## మూడు రోజుల పాటు కొనసాగనున్న విచారణ

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో అరెస్టయిన సిసిఎస్ ఎసిపి ఉమామహేశ్వరరావును ఎసిబి అధికారులు బుధవారం నాడు కస్టడీలోకి తీసుకు న్నారు. చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న ఉమామహేశ్వరరావును ఎనిమిది రోజుల కస్టడీకి ఇవ్వాలని ఎసిబి అధికారులు నాంపల్లి కోర్టును కోరగా న్యాయమూర్తి కేవలం మూడు రోజుల కస్టడీకి ఇవ్వడం తెలిసిందే. కోర్టు ఆదేశాల ప్రకారం బుధవారం ఉదయం ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైలుకు వెళ్లి ఆయనను తమ కస్టడీ లోకి తీసుకుని నేరుగా ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి అనంత రం బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయానికి తరలించారు. మొదటి రో జున ఉమామహేశ్వ రరావును ఎసిబి అధికారులు ఆరు గంటల పాటు విచారించారని సమాచారం. ఉమామహేశ్వరరావు వద్ద 50 కోట్ల రూపాయలకు పైగా అక్రమాస్తు లు బట్టబయలవగా ఇందులో మెజారిటీ ఆస్తులు బినామీల పేర్లమీదే వున్నట్లు ఎసిబి అధికారులు గుర్తించారు. కాగా ఉమామహేశ్వరరావుకు సంబంధించిన బ్యాంకు లాకర్లను తెరిచేందుకు ఎసిబి అధికారులు యత్నిస్తున్నారు. ఇందులో అక్రమాస్తుల చిట్టా వుండివుంటుందని వారు భావిస్తున్నారు. గతంలో ఇబ్రహీంపట్నం ఎసిపిగా పని చేసిన సమయంలో ఉమామహేశ్వరరావు కోట్లాది రూపాయల అక్రమాస్తులను సంపాదించాడని ఆరోపణలు రావడంతో దీనిపై ఎసిబి అధికారులు ఆరా తీయసాగారు. కాగా ఉమామహేశ్వరరావు కస్టడీ విచారణ గురువారంతో ముగియనుంది.

## మేడిగడ్డ ఏడు, ఎనిమిది బ్లాకులలో వరద నియంత్రణకు కరకట్టలు

**హైదరాబాద్,మే29,ప్రభాతవార్త:** మేడిగడ్డ మరమ్మతులకు ఆటకం కలుగ కుండా ఏడు ఎనిమిది బ్లాకులవైపు వరద ప్రవాహం జరగకుండా కరకట్ట పనులు బుధవారం మొదలు పెట్టారు. భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలోని మేడిగడ్డ బరాజ్ కు గ్రౌటింగ్ చేసేందుకు బోర్‌హోల్ వేయడం ప్రారంభించారు.

ఇసుకలో కాపర్ షీట్‌పైల్స్‌ను కూడా యంత్రాల సహాయంతో అమర్చుతున్నారు. ఏడోబ్లాక్‌లో కుంగిన పియర్స్‌లో సాండ్ బాయిలింగ్ జరిగిన చోట 20,21 గేట్లు కట్టింగ్ కూడా చేపట్టారు. నీటిపారు దలశాఖ ఇఇ తిరుపతిరావు పర్యవేక్షణలో మరమ్మతు పనులు కొనసాగు తున్నాయి.

# పార్కింగ్‌లో ఉన్న విమానాన్నే విసిరికొట్టేంత గాలి!

## అమెరికాలోని టెక్సాస్‌లో చోటుచేసుకున్న ఘటన




**వాషింగ్టన్, మే 29:** అమెరికాలోని టెక్సాస్, ఒక్లహోమా, ఆర్కన్సాస్‌లను శక్తిమంతమైన టోర్నడోలు కుదిపే శాయి. వీటి భీభత్సానికి సంబంధించిన ఓ వీడియో వైరల్‌గా మారింది. డల్లాస్ ఫోర్ట్ వర్త్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఓ బోయింగ్ విమానం గాలి దెబ్బకు కదిలిపోయింది. ఆ సమయంలో ప్రయాణికులు ఎవరూ అందులో లేరు. విమానాశ్రయ నిఘా కెమెరాల్లో ఈ దృశ్యం నిక్షిప్తమైంది. ఎయిర్‌పోర్టులో గేట్ సి21 వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో దాదాపు గంటకు 80మైళ్ల వేగంతో గాలులు వీచాయి. ఆ దెబ్బకు దాదాపు 202 విమానాలను రద్దు చేయగా మరో 500 విమాన సర్వీసుల్లో తీవ్ర జాప్యం నెల కొంది. ఇక ఈ తుఫాను కారణంగా టెక్సాస్‌లో చాలా ఇళ్లు దెబ్బ తిన్నాయి. బేస్‌బాల్ సైజె వడగళ్లు పడినట్లు చెబుతు న్నారు. ఇటీవల కురిసన వర్షాలతో భారీగా ఆస్తినష్టం సంభవించింది. దాదాపు 10 లక్షల కుటుం బాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఇప్పటివరకు టెక్సాస్, ఒక్లహోమా, ఆర్కన్సాస్, మిస్సోరీ, కెంటకీ, ఉత్తర కరోలినా, వర్జీనియా రాష్ట్రాల్లో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. హూస్టన్ ప్రాంతంలో వచ్చిన వరదల్లో భారీ సంఖ్యలో కార్లు కొట్టుకుపోయాయి. మూడు లక్షల ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపో యింది. నిర్మాణంలో ఉన్న ఇళ్ల కూలి 16 ఏళ్ల బాలుడు చనిపోయాడు. ఇక తమ రాష్ట్రంలో అయిదుగురు చని పోయినట్లు కెంటకీ గవర్నర్ ఆండీ బెషెర్ వెల్లడించారు.

ఇక్కడ ఏడు లక్షల ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఇటీవల కాలంలో టెక్సాస్ వంటి చోట్ల ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనికితోడు గాల్లో తేమ కూడా ఎక్కువగా ఉండటం ఈ పరిస్థితికి కారణమని అంచనా వేస్తున్నారు.

# బెయిల్ పొడిగింపు అభ్యర్థన.. కేజ్రీవాల్‌కు ఎదురు దెబ్బ!

**న్యూఢిల్లీ, మే 29:** మధ్యంతర బెయిల్ పొడిగింపు అభ్యర్థన చేసుకున్న ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. తన మధ్యంతర బెయిల్ అంశంలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించలేదు. బెయిల్‌ను మరో ఏడురో జుల పాటు పొడిగించాలంటూ ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే పిటిషన్ కోర్టు విచారించే అవకాశం లేదు. ఆ పిటిషన్ లిస్టింగ్‌కు సుప్రీం రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ కోసం ట్రయల్‌కోర్టు వెళ్లేందుకు ఆయనకు స్వేచ్ఛ ఉందని, అందుకే ఈ పిటిషన్ విచారణకు అర్హమైనది కాదని వెల్ల డించింది. మధ్య కుంభకోణం కేసులో మనీ లాం డరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే పిటిషన్‌ను కోర్టు విచారించే అవకాశం లేదు.ఆ పిటిషన్ లిస్టింగ్‌కు సుప్రీం రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టు వెళ్లేందుకు ఆయన స్వేచ్ఛ ఉందని, అందుకే ఈ పిటిషన్ విచారణకు అర్హమైనది కాదని వెల్ల డించింది. మద్యం కుంభకోణం కేసులో మనీలాం డరంగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# ఫోన్ ట్యాపింగ్ 'వల'లో 1200 మంది!

>> వాంగ్మూలం బయటకు రావడం సంచలనం రేపింది. వాస్తవానికి ఈ నలుగురు అధికారు ల రిమాండు రిపోర్టు, కస్టడీ రిపోర్టు ఇదివరకే బయటకు వచ్చినా ఇందులో అప్పటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారిని ఇరుకున పెట్టే విషయాలు పెద్దగా వెలుగు చూడలేదు. అయితే తాజాగా వెల్లడవు తున్న వాంగ్మూలంలో నాటి సిఎం కెసిఆర్, అప్పటి కీలక మంత్రి హరీష్ రావు, నిఘా విభాగం బాస్‌గా పనిచేసిన నవీన్ చంద్ తదితరుల పేర్లు వరుసగా వెలుగు చూ డడం విశేషం. ఒక కీలకమైన కేసుకు సంబంధించి నిందితులు అరెస్టయిన రెండున్నర నెలల తరువాత వారి వాంగ్మూలం బయటకు రావడం ఇదే తొలిసారిగా చెప్పాలి.

**ప్రభాకర్ రావు ఆదేశించారు...నేను అమలు చేశాను, అడ్డగోలు పద్ధతులు అనుసరించాను, ప్రణీత్‌రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు బహిర్గతం:** ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి మొదట అరెస్టయిన మాజీ డిఎస్‌పి ప్రణీత్ రావు వాంగ్మూలంలో తాజాగా వెలుగు చూసిన సంచలన విషయాలు ప రిశీలిస్తే ఇవి ఖచ్చితంగా నాటి బిఆర్ఎస్ సర్కారును ఇరకాటంలో పెట్టేలా వుంది. అప్పట్లో ఎస్ఐబి బాస్‌గా వున్న ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు తాను ప్రత్యేక బృ ందంతో కలిసి రెండేళ్ల పాటు ప్రతిపక్ష నేతలు, విద్యార్థి నాయకులు, జర్నలిస్టులు, అధికార పార్టీ దిక్కార నేతలు, జడ్జిలు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, రియల్టర్లు, తీవ్రమైన కేసుల్లో నిందితులుగా వున్న రియల్టర్లు, ఆర్థిక నేరగాళ్లను వరుసగా టార్గెట్ చేసి వందల కోట్ల రూపాయలను బలవంతంగా వసూలు చేసి, ఈ నిధులను బిఆర్ఎస్‌కు పార్టీ ఫండ్‌గా పంపించామని ప్రణీత్ రావు అంగీకరించారు. ఇదే సమయంలో ప్రతిపక్ష నేతల ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు వారి ఫోన్లను, వారికి వె న్నుదన్నుగా వుండే వారి ఫోన్లను, కుటుంబ సభ్యుల ఫోన్లపై నిఘా వుంచి, వారిని దెబ్బకొట్టామని ఆయన తెలిపారు. ఇదంతా చట్ట వ్యతిరేకమని తెలిసినా కూడా ప్ర భాకర్ రావు ఆదేశాల మేరకు చేయాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు మీడియా అధిపతి శ్రవణ్ రావు ను తరచూ కలిసేవాడినని, అతనిచ్చిన ఫోన్ లను కూడా ట్యాపింగ్ చేశామని, ఇందుకోసం శ్రవణ్ రావు సూచనల మేరకు కన్వర్జెన్సీ ఇన్నోవేషన్ ల్యాబ్స్ అనే సంస్థ స హాయం తీసుకున్నామని ఆయన అంగీకరించారు. ఇక అసెంబ్లీ ఎన్నికల సమయంలో అంతకు ముందు జరిగిన మూడు ఉప ఎన్నికల వేళ ప్రతిపక్ష నేతలు, వారి అను చరుల కోట్లాది రూపాయల డబ్బులను అనేకచోట్ల పట్టుకోగా వీటిని హవాలా నగదుగా చూపామని ఆయన తెలిపారు. కన్వర్జెన్సీ ఇన్నోవేషన్ సంస్థకు చెందిన శ్రీనివాస్ తో పాటు మరికొందరు ఇతరచోట్ల తమతో కలిసి పనిచేశారని ప్రణీత్ రావు తెలిపారు. ఇక ఫోన్ ట్యాపింగ్ కోసం అసెంబ్లీ ఎన్నికల వేళ 24 గంటల పాటు పనిచేశా మని, ఇందుకోసం 56 మంది సిబ్బంది ప్రత్యేకంగా నియమించబడ్డారని, తమకు 17 ప్రత్యేక కంప్యూటర్లను, రెండు గదులను ఇందుకోసం సమకూర్చారని ఆయన తె లిపారు. మొత్తం మీద తాను 1200 ఫోన్లను ట్యాపింగ్ చేశానని, ఇదంతా చట్ట వ్యతిరేకమని తెలిసినా, ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్రంలో మూడవసారి కూ డా బిఆర్ఎస్ వస్తుందనే భావనతోనే చేశామని ప్రణీత్ రావు తన వాంగ్మూలంలో తెలిపారు.

**ఎన్నికలు ముగిశాక ఫోన్ ట్యాపింగ్ నిలిపి వేశాం సెల్‌ఫోన్లు, పెన్‌డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడ వేశాం, హార్డ్ డిస్కులు నాగోల్ మూసిలో పడవేశాం**

ఫోన్ ట్యాపింగ్‌లో అక్రమాలకు పాల్పడ్డ ఎస్ఐబి సిబ్బంది గత అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే వీటిని నిలిపి వేసిందని, ఫలితాలు వెలువడిన తరువాత బిఆర్ ఎస్ సర్కారు ఓడిపోవడంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటకు రావద్దని ప్రభాకర్ రావు ఆదేశించారని ప్రణీత్ రావు తెలి పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ప్రభాకర్ రావు రాజీనామా చేశారని, దీని తరువాత ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన సమాచారాన్ని, ఇందుకు వాడిన అన్ని వస్తువులను ధ్వం సం చేయాలని ప్రభాకర్ రావు ఆదేశించారని ఆయన తెలిపారు. ఈ ఆదేశాల మేరకు ఎస్ఐబిలో సిసి కెమెరాలను నిలిపివేసి, నిమిషాల వ్యవధిలోనే ఫోన్ ట్యాపింగ్‌కు వాడిన హార్డ్ డిస్కులను ధ్వంసం చేసి వాటి స్థానంలో 50 కొత్త హార్డ్ డిస్కులను తెచ్చామని ఆయన తెలిపారు. కాగా తాము ధ్వంసం చేసిన హార్డ్ డిస్కులలో 17 అత్య ంత కీలకమైనవని, ఇందులో మావోయిస్టులకు సంబంధించిన సమాచారం వుందని ఆయన తెలిపారు. కాగా ఫార్మాట్ చేసిన ఫోన్లు పెన్ డ్రైవ్‌లను బేగంపేట నాలాలో, హార్డ్ డిస్కులు నాగోల్ మూసి వద్ద కాల్చివేసి, కొంత బూడిదను మూసీలో పడవేశామని ఆయన తెలిపారు. కాగా ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిడిఆర్, ఐడిపిఆర్ డేటా మొత్తం కాల్చివేశామని ఆయన తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాం డులో వున్న అదనపు ఎస్పిలు భుజంగరావు, తిరుపతన్నలు దాఖలు చేసిన బెయిల్ పిటిష న్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టులో వాదనలు జరిగాయి. దీనిపై స్పందించిన కోర్టు వీరిద్దరి బెయిల్ పిటిషన్లపై జూన్ మూడవ తేదీలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఈ కేసును విచారి స్తున్న పంజాగుట్ట పోలీసులను ఆదేశించింది. అనంతరం దీనిపై విచారణను వాయిదా వేసింది.

# ప్రజాభవన్‌కు బాంబు బెదరింపు కేసులో నిందితుడు అరెస్ట్

**హైదరాబాద్, మే29, ప్రభాతవార్త:** ప్రజాభవన్‌లో బాంబు పేరుతో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని 24 గంటల వ్యవధిలో పంజాగుట్ట టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని గుంటూరుకు చెందిన రామకృష్ణగా గుర్తించారు. ప్రజాభవన్, నాంపల్లి కోర్టులలో బాంబు పెట్టినట్లు మంగళవారం నిందితుడు కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేసి చెప్పడంతో నగరంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతా వరణం నెలకొంది. దాంతో ఇంటిలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీవింగ్ అధికారులు రంగంలోకి దిగారు. బాంబు విషయం తెలియగానే పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్ సిబ్బంది హుటాహుటీన ప్రజాభవన్‌కు, కోర్టుకు చేరుకుని రెండు గంటల పాటు అణువణువూ తనిఖీలు చేశారు. చివరికి బాంబు ఆనవాళ్ళు లభించకపోవడంతో ఫేక్‌కాల్‌గా గుర్తించిన పోలీసులు, బెదిరింపులకు పాల్పడిన ఫోన్‌నెంబరుని ట్రేస్ చేసి నిందితుడిని పట్టుకున్నారు. భార్యతో గొడవ పడి మద్యం మత్తులో నిందితుడు ఈ చర్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు అతడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన పోలీసులు, అతడు నిజంగానే మత్తులో ఈ చర్యకు పాల్గొన్నాడా లేక ఉగ్రవాద ముఠాలతో సంబంధాలున్నాయా అనేకోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



## జగన్ రెండోసారి సిఎం కావాలంటూ.. మేయర్ ప్రత్యేక పూజలు

- గుజరాత్‌లోని ద్వారకాలో శ్రీకృష్ణుడి ఆలయం సందర్శన

8లో



మధురవాడలో వైసిపి రాజ్యసభ ఎంపి, ఉత్తరాంధ్ర రీజియన్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన నేతలు - ప్రభాతవార్త, విశాఖపట్నం

# నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా



- 30 నుంచి 50 వేల మెజార్టీతో గెలవబోతున్నా
- రాష్ట్ర ప్రజలు ఉపాధిని కోరుకుంటున్నారు... బటన్ నొక్కడం కాదు
- యువత ఇతర రాష్ట్రాలకు ఉపాధి కోసం వెళ్లిపోతున్నారు
- బటన్ నొక్కడం తప్ప.. జగన్ చేసిందేమీ లేదు
- దక్షిణ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

8లో



నగరానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యుడు వి. విజయసాయిరెడ్డిని బుధవారం సాదర స్వాగతం పలికిన వైసిపి మహిళా జోనల్ ఇంచార్జి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి, పక్కన గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి

- ప్రభాతవార్త, విశాఖపట్నం



## చల్లని కబురు చెప్పిన వాతావరణ శాఖ

- 24 గంటల్లో కేరళ తీరాన్ని తాకనున్న నైరుతి రుతుపవనాలు

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

రైతాంగానికి భారత వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. నైరుతి రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయని తెలిపింది...రానున్న 24 గంటల్లో నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. కేరళను తాకిన ఐదు రోజుల్లో ఏపీ, తెలంగాణకు ఇవి విస్తరించనున్నాయి..! అని వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది.

## పారదర్శకంగా ఓట్ల లెక్కింపు

అనకాపల్లి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



10లో

## సిఎస్ తన నిబద్ధతను నిరూపించుకోవాలి

- గాజువాక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు



8లో

## కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట చర్యలు

- జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున




8లో

### పోస్టల్ బ్యాలెట్‌లో గెజిటెడ్ సంతకం

## సడలింపుపై హైకోర్టుకి వైసీపీ



- రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

పోస్టల్ బ్యాలెట్‌లో గెజిటెడ్ సంతకం సడలింపుపై హైకోర్టుకి వెళతామని వైయస్ఆర్‌సీపీ రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి అన్నారు. దేశమంతటా ఒక రూల్ ఉంటే... ఏపీలో మాత్రం ఈసీ ప్రత్యేక రూల్స్ అని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారం పై గెజిటెడ్ సంతకం లేకుంటే దానిని తిరస్కరించాలనేది రూల్ కానీ ఏపీలో గెజిటెడ్ సంతకం లేకపోయినా అనుమతించాలని కోరుతున్నారన్నారు. సీఈసీకి ఫిర్యాదు చేసినా స్పందన కరువు దాంతో హైకోర్టుకి వెళ్తున్నామని వివరించారు.

### కెజిహెచ్ సూపరింటెండెంట్‌పై...

## లైంగిక వేధింపుల కేసు



8లో

## జగన్ అస్మదీయులు రెచ్చిపోయారు

- బిజెపి రాష్ట్ర ముఖ్యఅధికార ప్రతినిధి లంకా దినకర్ ధ్వజం



విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

గడిచిన ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో భూ దోపిడీ రెండు రకాలుగా జరిగిందని, ఒకటి ప్రాజెక్టుల పేరుతో, రెండు వైకాపా నాయకుల ప్రోద్బలంతో భూ కబ్జాలు, బెదిరించి తక్కువ ధరకు లాగేసుకోవడం, డిపట్టా భూములు సొంతం చేసుకోవడం , అక్రమ డెవలప్మెంట్ అగ్రిమెంట్లు ద్వారా దోపిడీ జరిగిందని ఎపి బిజెపి ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ ఆరోపించారు. బుధవారం విశాఖపట్నం బిజెపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రాజెక్టుల పేరిట లేదా - మిగతా 8లో

## భానుడి భగభగలు

- ఉదయం ఎనిమిది గంటలకే ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్న జనం



10లో

## కలెక్టర్ స్ట్రాంగ్‌రూమ్‌ల పరిశీలన



8లో

## 102 వాహనాలు సీజ్

అనకాపల్లి ఎస్పీ కెవి మురళీకృష్ణ ఆదేశాల మేరకు..



10లో

## అమ్మో.. మినరల్ వాటర్

- తాగేందుకు ఎక్కువ ఇష్టపడుతున్న జనం - ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్టేనంటున్న ఆరోగ్య నిపుణులు - మేల్కోకుంటే ముప్పు తప్పదు



10లో

## తల్లి మందలించిందని బాలిక ఆత్మహత్య

పిఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన



8లో

## గొమ్ముగూడెంలో రెండిళ్లు దగ్ధం

రూ. ఆరు లక్షల ఆస్తినష్టం...కట్టుబట్టలతో బయటపడ్డ బాధిత కుటుంబం

-మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి నగదు వితరణ



8లో

## జగన్ రెండోసారి సీఎం కావాలంటూ పూజలు

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి శ్రీనివాస్ దంపతులు పూజలు కొనసాగిస్తున్నారు. జగన్ కోసం నిన్నటి వరకు విశాఖలోని పలు గ్రామదేవతలు ఆలయాల్లో మొక్కులు తీర్చుకున్న వాళ్ళు కుటుంబ సమేతంగా బుధవారం గుజరాత్ రాష్ట్రంలోని శ్రీకృష్ణ భగవానుడు పాలించిన ద్వారకలోనూ పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలంతా క్షేమంగా ఉండాలని మొక్కుకున్నట్టు తెలిపారు. అభివృద్ధి సంక్షేమాన్ని ఏకకాలంలో అమలు చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి మరోసారి సిఎం అయితే ఏపీ మరింత ప్రగతి పథంలో దూసుకుపోతుందని దర్శనాల అనంతరం మేయర్ అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో వైసీపీ భారీ విజయం సాధిస్తుందని జూన్ 9న విశాఖలో జగన్ ప్రమాణ స్వీకారం చేసి, అక్కడి నుంచే పాలన ప్రారంభిస్తారని స్పష్టం చేశారు.

## సిఎస్ జవహర్‌రెడ్డి నిబద్ధతను నిరూపించుకోవాలి

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

సిఎస్ జవహర్‌రెడ్డి నిబద్ధతను నిరూపించుకోవాలని టీడీపీ మాజీ శాసనసభ్యులు గాజువాక ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎస్ జవహర్‌రెడ్డి పైన అతని కుమారుడైనా సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సిఎస్ స్థాయిలో వున్న ఆయన తన నిబద్ధతను నిరూపించు కోవాలన్నారు. శాఖాపరంగా కూడా దర్యాప్తు చేయాలి భోగాపురం ఎయిర్‌పోర్టు పరిసరాల్లో వున్న ఎసైన్డ్ భూములను కొట్టేయాలనే ఆలోచన దుర్మార్గమని పేర్కొన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని బ్యూరోక్రసీ కూఢ దోపిడీలకు పాల్పడొ ఘోరం అని అన్నారు. జిల్లా స్థాయిలో వున్న అధికారులు కూడా దీనిపై వివరణ ఇవ్వాలని అన్నారు. జగనన్న కాలనీలపేరుతో అసైన్డ్ లాండ్స్ డేటా పూర్తిగా తీసుకుని అక్రమాలకు పాల్పడ్డారు అని ఆరోపించారు. డేటాలో వున్న ప్రకారం దళారులతో అగ్రిమెంట్లు ఎవరు చేసుకున్నారో తెలుసుకుని వారికే ఫ్రీహోల్డ్ సర్టిఫికేట్లు ఇచ్చారు. అని చెప్పారు. జీఓ వచ్చిన పది రోజుల్లోనే రిజిస్ట్రేషన్లు చకచకా జరిగిపోవడం ఆశ్చర్యకరమైన విషయం అని పేర్కొన్నారు. ప్రొసీజర్‌ను పక్కన పెట్టి పనులు చక్కపెట్టుకున్నారు. దళితులు బలహీనవర్గాల అభ్యున్నతికి గతంలో అసైన్డ్ లాండ్స్ ఇవ్వడం కూడా సంక్షేమమే దాన్ని పక్కనపెట్టి వాటిని ఇతర అవసరాలకు చేతులు మారేలా చేయడం సంక్షేమం ఎలా అవుతుందని ప్రశ్నించారు. 596 జీఓ ఇచ్చాక ఫ్రీ హోల్డ్ సర్టిఫికేట్లు ఎవరికి వచ్చిన వెంటనే భూ అక్రమణలపై పూర్తి స్థాయి విచారణ జరిపిస్తాము అని తెలిపారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాజమండ్రి నారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమ్మర్ క్యాంపు



నర్సీపట్నం, మే 29, ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంధాలయాధికారిణి పీ.దమయంతి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ కొనసాగుతుంది. ఈ మేరకు బుధవారం కొమరవోలు జెడ్పీహెచ్ఎస్ ఎస్ఎ(సోషల్) రాంకుమార్ విద్యార్థుల కు గ్రంథాలయం దాని ప్రయోజనాలపై డిబేట్ నిర్వహించారు. అనంతరం చిన్న పిల్లలకు కదల పోటీలను నిర్వహించారు. బలిఘట్టం జెడ్పీహెచ్ఎస్ క్రాఫ్ట్ ఉపాధ్యాయిని రాజేశ్వరి పేపర్స్ ఫ్లవర్స్ తయారు చేయడం నేర్పించారు.

## త్వరితగతిన, ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకు చర్యలు తీసుకోండి

### సీనియర్ డిప్యూటి ఎలెక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్



పాడేరు,మే29,ప్రభాతవార్త

భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ, ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టాలని, త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సీనియర్ డిప్యూటి ఎలెక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం న్యూఢిల్లీ నిర్వచన్ సదన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన వ్యాస్ మాట్లాడుతూ ఆయా జిల్లాలలో కౌంటింగ్‌కు చేపట్టిన ఏర్పాట్లను, శాంతి భద్రతలకు తీసుకున్న చర్యలగూర్చి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.విజయసునీత మాట్లాడుతూ జిల్లాలో మూడు అసంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వాటి ఓట్ల లెక్కింపుకు పాడేరు, రంపచోడవరంలో కేంద్రాలు ఏర్పాటుచేశామని, అరకు పార్లమెంట్ సిగ్మెంట్లకు, నియోజక వర్గాలకు సంబంధించి వేర్వేరు కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేసామని, మీడియా సెంటర్ ఏర్పాటు చేసామని, అవసరమైన భందోబస్తు ఏర్పాటు చేసామని కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని, నిరంతర విధ్యుత్ సరఫరాకు, సిసి కెమెరాల పర్యవేక్షణకు చర్యలు తీసుకున్నామని వివరించారు. అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైనందున అన్ని పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకున్నామని, గ్రేహౌండ్స్, స్పెషల్ పోలీస్, కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులను కేటాయించడం జరిగిందని, 22 చెక్ పోస్టులు, 43 పికెట్స్ ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యు అధికారి బి.పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఋతు క్రమంలో పరిశుభ్రత అవసరం : ఆర్‌జేడి చిన్మయి దేవి



పాడేరు,మే29,ప్రభాతవార్త

కౌమార బాలికలలో ప్రతినెలా వచ్చే రుతుక్రమం సమయంలో అత్యంత పరిశుభ్రంగా ఉండాలని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పి.చిన్మయి దేవి సూచించారు. బుధవారం స్థానిక పిఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మాసిక మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్‌జేడి మాట్లాడుతూ కౌమార బాలికలలో ప్రతినెలా వచ్చే రుతుక్రమం గురించి, ఆ సమయంలో పాటించవలసిన పరిశుభ్రత గురించి వివరించారు. ప్రతి బాలిక నెలవారీ వచ్చే ఋతుస్రావంలో కడుపు నొప్పి రావడం, నీరసంగా ఉండడం, వాంతులు, విరేచనాలు రావడం లాంటివి వచ్చినపుడు వెంటనే వైద్యుని సంప్రదించాలని సూచించారు. ప్రతి మూడు గంటలకు శానిటరీ రాపర్ మార్చుకోవాలని, పోషకాహారం తీసుకుంటూ బేలన్స్ ఫుడ్ తీదుకుంటే ఋతుస్రావంలో వచ్చే రుగ్మతల నుండి మనము బయట పడవచ్చని వివరించారు. కౌమార బాలికలలో పోషకారహార లోపం, ఐరన్ లోపం, రక్తహీనత అధికంగా ఉండడం లాంటి అంశాలు ఇటీవల రోజుల్లో ఎక్కువగా ఉందని, పాలు, గుడ్లు, ఆకుకూరలు, పండ్లు, మాంసాహారం సమపాలలో తీసుకోవాలని అని కోరారు. డా.శాంతి మాట్లాడుతూ సమాజంలో ఇప్పటివరకు మహిళా వెనకబాటుతనం మనం చూస్తూనే ఉన్నామని, ముఖ్యంగా కౌమార బాలికలలో ఋతుస్రావం సమయంలో ఇంట్లోకి రానివ్వకపోవడం, ఏ వస్తువులను తాకనివ్వకపోవడం ఇంకా ఇలాంటి దుష్ప్రభావాలు గ్రామాలలో ఉన్నాయని, వాటి గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పౌష్టికాహారం, రక్తహీనత తగ్గించుకొని పరిశుభ్రతతో కూడిన ఋతుస్రావం రోజులు ప్రతి ఆడపిల్లకి రావాలని ఆకాంక్షించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి మాట్లాడుతూ పిల్లలలో పరిశుభ్రత అధికంగా పాటించాలని, కౌమార బాలికల ఋతుక్రమం సమయంలో శుభ్రత పాటించాలని, ఋతుక్రమం ప్రతినెల ఎల్ఎంపి నుండి 28 రోజుల తరువాత నెలసరి సరిగా వస్తున్నది, లేనిదీ తనిఖీ చేయించుకోవాలని సూచించారు. పోషకాహారం, అధిక రక్త విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని సూస్పించారు. కౌమార బాలికలు మంచి పోషక విలువలు గల ఆహారాన్ని, మాంసాహారాన్ని, పండ్లు, ఆకుకూరలు రోజూ తీసుకొనే ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, కౌమార బాలికలు, పాల్గొన్నారు.

## తల్లి మందలించిందని బాలిక ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తల్లి మందలించిందని ఓ బాలిక ఆత్మహత్య చేసుకున్న ఘటన పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ప్రకారం జీవీఎంసీ 7వ వార్డు పరిధిలోని వాంబే కాలనీ ఎం బ్లాక్ జిఏఫ్ 5లో అన్నపూర్ణ తన కుటుంబ సభ్యులతో నివాసం ఉంటుంది. ఆమె భర్త గతంలో మృతి చెందాడు. కాగా ఆమె కుమార్తె సోనాలిక(14) తరుచు సెల్ ఫోన్ చూస్తుంటాది. దాంతో తల్లి కుమార్తెని మందలించడంతో మంగళవారం తల్లి ఇంట్లో లేని సమయంలో ఇంట్లోనే ఉన్న ఫ్యాన్ హుక్‌కు చీరతో ఊరిపోసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సీఐ తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు ఎస్ఐ సునీత కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

## ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న విద్యుత్ అధికారులు



మునగపాక, మే 29, ప్రభాతవార్త

విద్యుత్ శాఖ అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని గణపర్తి మాజీ సర్పంచ్ కర్రి జయలక్ష్మి రామ నాగేశ్వరరావు ఆరోపించారు. విద్యుత్ సరఫరా చేసే సిబ్బంది విద్యుత్ సరఫరా వైర్లను ప్రజలకు తగినంత ఎత్తులో ఉండే విధంగా విద్యుత్ వైర్లను బిగించడం ఇంతవరకు చూస్తున్నాం. అయితే గణపతి గ్రామంలో పొలాల గుండా వెళ్లే విద్యుత్ వైర్లు పశువులకు,రైతులకు తగిలే విధంగా పంపిణీ చేయడంతో గ్రామస్తులు వాపోతున్నారు. విద్యుత్ వైర్లు సరఫరాలు ప్రాణ నష్టం సంభవించే విధంగా వున్న సిబ్బంది నిర్లక్ష్యం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటివరకు ప్రాణానికి ప్రజలకు ఏ విధమైన ప్రాణాన్ని కలిగించలేని ఎత్తులో ఉండే విద్యుత్ వైర్లు ఈ విధంగా ఉంటే గ్రామ మాజీ సర్పంచ్ కర్రి జయలక్ష్మి రామ నాగేశ్వరరావు ప్రశ్నిస్తు న్నారు. ఇప్పటికైనా ప్రాణనష్టం కలగకుండా విద్యుత్ వైర్లను తగు ఎత్తులో ఉంచి ప్రాణహాని కలగకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఏ విధమైన ప్రాణహాన్ని సంభవించిన విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై గ్రామస్తులు తగు చర్యలు చేపట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

## జగన్ అస్మదీయులు రెచ్చిపోయారు

7వ పేజీ తరువాయి..

అధికారులతో కుమ్మక్కై వైకాపా నాయకుల ప్రోద్బలంతో జరిగిన భూదోపిడిపై రాబోయే దోషులను శిక్షించాలని డిమాండ్ చేసారు. పవర్ ప్రాజెక్టుల పేరిట భూదోపిడితో రాష్ట్రంలో జగన్ అస్మదీయులు రెచ్చిపోయారని, జగన్ అస్మదీయులు విండ్ సోలార్ పవర్ ప్రాజెక్టుల కోసం దాదాపు నాలుగు లక్షల ఎకరాలను రాష్ట్ర వ్యాప్తంగా దోచేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నా రన్నారు. షిరిడిసాయి ఎలక్ట్రికల్స్, ఇండో సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు రాష్ట్రంలో భూవనరులు అప్పనంగా జగన్ దోచిపెట్టారన్నారు. జగన్మోహనరెడ్డికి విశ్వేశ్వరరెడ్డి మధ్య క్విడ్ ప్రోకో నడిచిందని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వేలాది కోట్ల రూపాయలు వైకాపా అబ్యర్ధులకు షిరిడిసాయి ఎలక్ట్రికల్స్ అధినేత విశ్వేశ్వరరెడ్డి నుంచి అందినట్టు సమాచారం ఉందన్నారు. యాక్సిస్ ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆగడాలను ప్రశ్నించిన అనంతరం ఈఆర్సి 794.90 మెగావాట్ల పవర్ ప్రాజెక్టు రద్దుచేసిన మాట విదితమేనన్నారు. ఈ సంస్థ సోలార్ విండ్‌హైబ్రిడ్ పవర్ ప్రాజక్టులకు సంబంధించిన షరతులు పూర్తిగా ఉల్లంఘించి రాయలసీమలో వేలాది ఎకరాల భూములు ధారాదత్తం చేయడానికే ఉపక్రమించారన్నారు. ఇండోసోల్ సంస్థ పోలార్ ప్యానల్ తయారీ సంస్థకోసం అని చెప్పే క్యాప్టిచ్‌పవర్ అంటు 7,500 మెగావాట్ల పవర్‌ప్రాజెక్టులు చూపే లక్షల ఎకరాల భూ దోపిడి, ఈ రంగంలో ఏమాత్రం అనుభవం లేని పెట్టుబడి సామర్థ్యం లేని ఈ కంపెనీలకు ఇంతపెద్ద ఎత్తున ప్రాజక్టులను కేటాయించడం వెనకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఎంఓయులు, జిఓలు భూముల సంతర్పణ ప్రతులు పరిశీలించి ఆడిట్ చేస్తే నిర్గంతపోయే నిజాలు బట్టబయలు అవుతాయన్నారు. ఈ సంస్థలకు పెట్టుబడులు మద్యం, సాండ్ మాఫియా ద్వారా జె గ్యాంగ్ సంపాదించిన వనరులను వినియోగించారు. ఇంతపెద్ద ఎత్తున వనరుల తోపిడీతో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టులను భవిష్యత్‌లో అనుమతులతో సహా అంతర్జాతీయ కంపెనీలకు అమ్మివేయడానికి వ్యూహం రచించారని అనుమానం కలుగుతుందని దినకరన్ ఆరోపించారు. జగన్ అస్మదీయులు రాయలసీమ, ఉత్తరాంధ్ర భూముల దోపిడీకోసం వైకాపా ప్రభుత్వం మొత్తం తలుపులు తెరిచారు. ఎన్నికల ఒక సంవత్సరం ముందు నుండి చేసిన ప్రాజెట్టులం పేరుతో జగన్ అస్మదీయులకు చేసిన భూ సంతర్పణ, అంతకు ముందు ప్రాజెక్టుల అనుమతులకోసం చేసిన అకృత్యాలు పైనా విచారణ జరిగి రాష్ట్ర సంపదను కాపాడాలన్నారు. జగన్ ప్రభుత్వంలో ఆజెక్టుల పేరిట లేదా అధికారులతో కుమ్మకైవైకాపా నాయకుల ప్రోద్బలంతో జరిగిన భూ దోపిడీపై సత్వర విచాణ చేపట్టి ప్రభుత్వం దోషులను శిక్షించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో జరిగిన సారవత్రిక ఎన్నికలలో వేలాది కోట్ల రూపాయలు వైకాపా అభ్యర్ధు లకు షిరిడిసాయి ఎలక్ట్రికల్స్ అధినేత వివ్వేశ్వర్‌రెడ్డి నుంచి అందినట్టు సమాచారం ఉందన్నారు. యాక్సిస్ ఎనర్జీ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సోలార్ విండ్ హైబ్రీడ్ పవర్‌ప్రాజెక్టలకు సంబంధించిన షరతులు పూర్తిగా ఉల్లంఘించి రాయలసీమలో వేలాది ఎకరాల భూములు ధారదత్తం చేయడానికి ఉపక్రమించారు. ఇండోసాల్ సంస్థ పలోలార్ ప్యానల్ తయారీ సంస్థ కోసం అని చెప్పి క్యాప్టివ్ పవర్ అంటూ 7500 మెగావాట్ల పవర్‌ప్రాజెక్టులు చూపి లక్షలఎకరాల భూ దోపిడీ. ఈ రంగంలో ఏమాత్రం అనుభవం లేని పెట్టుబడి సామర్థ్యం లేని ఈ కంపెనీలకు ఇంతపెద్ద ఎత్తున ప్రాజెక్టులను కేటాయించడం వెనకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఎంఒయులు, జిఓలు, భూముల సంతర్పణ ప్రతులు పరిశీలించి ఆడిట్ చేస్తే నిర్ఘాంతపపోయే నిజాలు బట్టబయలు అవుతాయన్నారు. ఈ సంస్థలకు పెట్టుబడులు మద్యం, సాండ్ మాఫియా ద్వారా జెగ్యాంగ్ సంపాదించిన వనరులను వినియోగించారు. ఇంతపెద్ద ఎత్తున వనరుల దోపిడీతో ఏర్పాటు చేసిన ఈ ప్రాజక్టులను భవిష్యత్‌లో అనుమతులతో సహా అంతర్జాతీయ కంపెనీలకు అమ్మివేయడానికి వ్యూహం రచించారని అనుమానం కలుగుతుందని దినకర్ ఆవేదన వ్యక్తంచేసారు. దసపల్లా భూములు 17శాతం భూమి యజమానులకు ఇచ్చి మిగిలిన 83శాతం బలవంతంగా లాగేసుకున్న స్థానిక వైకాపా ప్రజా త్రపినిధి, దేశంలో ఎక్కడ చూసిన భూమి అభివృద్ధి అగ్రిమెంట్లు భూయజమాని వాటా 40 శాతం నుండి 60శాతం మధ్య ఉంటుందనేది విదితమే. వందల కోట్ల విలువైన మాన్సాస్ ట్రస్ట్ భూములను దోచేయడానికి రాష్ట్ర మంతులు గోతికాడ నక్కలులాగా ప్రవర్తిస్తున్నారు. విశాఖపట్నంలో రాష్ట్ర సిఎస్ తనయుడు పైన 800 ఎకరాల అసైన్డ్, డిపట్ట భూముల స్కాం ఆరోపణలు రావడం దౌర్భాగ్యంగడిచిన కొన్ని నెలలుగా భూములకు అనుసంధానం అయిన వైబ్‌సైట్లు పనిచేస్తున్న విధానం వెనుకభారీ భూదోపిడీ ఉందని ఇట్టే అర్థం అవుతంఉదన్నారు. కరోనా సమయంలోకడప నుండి తెప్పించిన మాఫియాతో స్థానిక వైజాగ్‌లో ఒక ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి వారి భూమిని లాగేసుకోవడానికి బెదిరించారు. ఆ వ్యక్తి సుప్రీంకోర్టు దాకా వెళ్ళాల్సినదుస్తితి జగన్ ప్రభుత్వం సృష్టించిందని ఎంత మంది ప్రజలు ఇంత పోరాటం చేయలరన్నారు. ఎన్నికల అనంతరం రాష్ర మంత్రులు సిఎస్ విశాఖకు ఎందుకు పర్యటించారంటే, సైరైన సమాధానం వారి నుండి రావడం లేదనాని, ప్రజలు మాత్రము వేలాది డిపట్టాభూముల దందా కోసం అంటున్నారన్నారు. సింహాచలం దేవాలయం భూములు చాలా వరకు వైకాపా నాయకులకు అన్యాక్రాంతం అయ్యాయని ఆరోపిణలున్నాయి. విశాఖ కార్యనిర్వాహక రాజధాని అని చూపించి దోచిన భూములతో ఇన్‌సైడ్ ట్రేడింగ్ వైకాపా ప్రజాప్రతినిధులు పాల్పడ్డారని, ఇప్పుడుసిఎస్ వంటి అధికారుల తనయుల పేరు పొక్కడం అనేక అనుమానాలకు తావిస్తుందని దినకర్ అన్నారు. రుషికొండను బోడి గుండు చేసిన ఉదంతం నుండి సముద్రతీరప్రాంతం భూములు, చాలా ఖరీదైన వాణిజ్య, వ్యాపార కట్టడాలను బెదడిరించి చౌకగా వైకాపా నాయకులు కొట్టేశారని విశాఖ ప్రజలు చెబుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

## కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట చర్యలు

విశాఖపట్నం,మే 29, ప్రభాతవార్త

ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణకు జిల్లాలో పటిష్టఏర్పాటు చేస్తున్నామని ,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. నిర్ణీత సమయంలోగా ఫలితాలను వెల్లడించేందుకు అనుగుణంగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రణాళికాయుత చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు ఎన్నికల ఫలితాల సమాచారం అందించేందుకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రాల సమీపంలోనే మీడియా ఫెసిలిటేషన్ సెంటర్, పబ్లిక్ కమ్యూనికేషన్ సిస్టమ్స్ ఏర్పాటు చేశామని వివరించారు. బుధవారం సాయంత్రం ఢిల్లీ నిర్వచన్ సదన్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్‌కుమార్ వ్యాస్ అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లు , సీపీలు, ఎస్పీలు, అసెంబ్లీ నియోజవర్గాల ఆర్వోలతో మీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, భద్రతా పరమైన చర్యలు ఇతర అంశాలపై సమీక్షించారు. పలు అంశాల్లో అనుసరించాల్సిన విధానాలపై చేపట్టాల్సిన చర్యలపై ఆయన మార్గదర్శకాలు జారీ చేశారు. అందరూ అప్రమత్తంగా ఉండాలని సమర్ధవంతంగా కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ ఎన్ఐసీ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ పోలీసుకమిషనర్ , జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్.విశ్వనాధన్ జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ మీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## గొమ్ముగూడెంలో రెండు ఇళ్లు దగ్ధం

కూనవరం, మే 29, ప్రభాతవార్త :

కూనవరం మండలం గొమ్ముగూడెం గ్రామంలో బుధవారం రోజున అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో రెండు ఇళ్లు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు 6 లక్షల రూపాయల మేర ఆస్తినష్టం సంభవించింది. బాధిత కుటుంబాలు ఇంటిలో లేని సమయంలో ఈ ప్రమాదం సంభవించింది. బాధిత కుటుంబాలు కట్టుబట్టలతో బైటపడ్డారు. సమీపంలోని తాటిచెట్టుకు నిప్పు పెట్టడంతో ఆ నిప్పు రవ్వలు వచ్చి ఇంటిపై పడటంతో ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో కంటి బాబురావు, కోకిరాల ఆనందరావుకు చెందిన ఇళ్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఆ సమయంలో బాధిత కుటుంబాలు ఎవరూ ఇంటి వద్ద లేకపోవడంతో కట్టుకున్న బట్టలు మాత్రమే మిగిలాయి. ఇండ్లలోని సామాన్లు, విలువైన వస్తువులు దగ్ధమయ్యాయి. ప్రమాదం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక వాహనంకు సంబంధించి వాటర్ కనెక్షన్ పైపు పనిచేయక పోవడంతో లీకేజీ అయిన నీటితోనే మంటలను ఆర్పి వేశారు. నాలుగు మండలాలకు సంబంధించిన అగ్నిమాపక వాహనానికి కొంతమేర మరమ్మతులు చేసినట్లు తెలుస్తోంది. కాలంతీరిన వాహనం స్థానంలో మంచి వాహనాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సంఘటనా స్థలాన్ని స్థానిక తతహసీల్దార్ మురళీకృష్ణ సిబ్బంది సందర్శించారు. బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యవసర వస్తువులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదిక రాయడం జరిగిందని తెలిపారు.

**బాధిత కుటుంబాలకు జమాల్‌ఖాన్ ట్రస్టు ఆధ్వర్యంలో వితరణ..**

అగ్నిప్రమాదం జరిగిన సంఘటన తెలిసిన వెంటనే ప్రముఖ ఆయుర్వేద వైదుయలు జమాల్‌ఖాన్ బాధిత కుటుంబాలను పరామర్శించి జెకెసిటీ ట్రస్టు నుండి ఒక్కొక్క కుటుంబానికి ఐదు వేల రూపాయలు నగదు వితరణగా అందజేశారు. అలాగే ఇంటి నిర్మాణానికి కావాల్సిన సామాగ్రిని కూడా త్వరలో అందజేస్తామని ప్రకటించారు.

**మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి నగదు వితరణ..**

తెలుగుదేశం పార్టీ రంపచోడవరం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి నాలుగు వేల రూపాయలు చొప్పున నగదును వితరణగా అందజేశారు. ఆమె వెంట మండల టిడిపి నాయకులు, తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

దురదృష్టం అయితే ముప్పైవేలు అదృష్టం అయితే యాభైవేలతో గెలుస్తానని దక్షిణ నియోజకవర్గం టీడీపీ జనసేన బిజెపీ ఉమ్మడి అభ్యర్ధి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. బుధవారం శివాజీపాలెం వంశీకృష్ణ క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. దురదృష్ణం వెంటాడితే ముప్పై వేల మెజార్టీతో నేను దక్షిణ నియోజకవర్గం నుంచి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. లెక్కింపుకి టిడిపి జనసేన బిజెపీ అభ్యర్ధులకు కౌంటింగ్ ఏజెంట్లు వైసీపీ ఏజెంట్స్ దొరకరని ప్రచారం చేస్తూ వైసీపీ గెలుస్తుందని జగన్ మైండ్ గేమ్ ఆడుతున్నారు అందుకే విశాఖలో సీఎం ప్రమాణ స్వీకారం అంటున్నారు. వైసీపీకి ఓటమి తప్పదు అని అన్నారు. నూట ముప్పై ఐదు నుంచి నూట యాభై వరకు కూటమి కి స్థానాలు రావడం ఖాయం అని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి పరంలో వెళ్లాలంటే కూటమి అధికారంలోరావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అని అన్నారు. నేను ఓడిపోతానని ఒక వర్గం మీడియా దుష్ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నాను నేను ఖచ్చితంగా గెలుస్తానన్నారు. ఆ సంస్థలకు ఓపెన్ చాలెంజ్ చేస్తున్నాను అని అన్నారు. నేను ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటాను నేను గెలిస్తే మీ మీడియా సంస్థలు మూసివేస్తారా అని ప్రశ్నించారు. వంశీకృష్ణకి లైఫ్ స్టార్ట్ అయింది ఒక అన్ని విజయాలే అని అన్నారు. కూటమి ఇరవై ఒక్క ఎంపి స్థానాలు గెలుచుకుంటుంది అందులో విశాఖ లోకసభ స్థానం ఉంది అని చెప్పారు. రాష్ట్రంలో జనసేన పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలుచుకుని రికార్డు సృష్టిస్తుంది అని పేర్కొన్నారు.

## ఎస్ఐల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్



నక్కపల్లి, మే 29, ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో 47 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల సిఐలు విజయకుమార్, అప్పన్న, నాలుగు మండలాల ఎస్ఐల ఆధ్వర్యంలో బుధవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. వాహనాలకు సంబంధించి సరైన రికార్డులు లేనందున 47 వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ విజయ్ కుమార్ వెల్లడిం చారు. వీటిలో 45 టూ వీలర్స్, ఒక కారు, ఒక ఆటో ఉన్నట్లు తెలిపారు. వాహనదారులు సరైన పత్రాలు సమర్పించిన యెడల మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌కు రికార్డులు పంపిస్తామని, ఆయన క్షుణంగా పరి శీలించిన తర్వాత రికార్డులు పక్కాగా ఉన్న వాహనాలను వాహనదారులకు అందజేస్తామని రికార్డులు సక్రమంగా లేని వాహనదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో నక్కపల్లి, ఎస్.రాయవరం, పాయకరావుపేట, కోట ఊరట్ల మండలాల ఎస్ఐలు గఫూర్, విభూషణరావు రామారావు, రామకృష్ణ, పోలీసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు..





నక్కపల్లి, మే 29, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి, ఉపమాక శివారు మన బాలవానిపాలెం జాతీయ రహదారులపై బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్.రాయవరం మండలం చిన్న గుమ్ములూరుకి చెందిన సాదిరెడ్డి నాగేంద్ర బైక్‌పై పాయకరావుపేట నుంచి వస్తుండగా రోడ్డుపై ఆగి ఉన్న మినీ వ్యాన్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నాగేంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. రాంబిల్లి మండలం కొత్తపాలెం చెందిన ఏ.అప్పారావు మనవాళ్ళతో కలిసి వేంపాడు జంక్షన్‌కు బైక్‌పై వస్తుండగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మెట్రోకి సంబంధించిన బస్సు మలుపు తిప్పుతుండగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అప్పారావు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన నాగేంద్ర, అప్పారావు లను స్థానిక ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖ కేజీహెచ్ సూపరింటెండెంట్‌పై లైంగిక వేధింపుల కేసు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.అశోక్ కుమార్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదయింది. ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలు 56 ఏళ్ల మహిళ కేజీహెచ్ గ్రేడ్-1 నర్సింగ్ సూపరిండెంట్‌గా పని చేసిన సమయంలో ఈ ఘటన జరిగిందని ఫిర్యాదులో వివరించారు. ఎస్సీ, ఎస్టీ వేధింపులు నిరోధక చట్టం ప్రకారం కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. కొద్ది రోజుల క్రితం వరకు నర్సింగ్ సూపరింటెండెంట్‌గా కేజీహెచ్‌లో ఉన్న ఈమెను డీఎంఈకు కేజీహెచ్ సూపరింటెండెంట్ సరెండర్ చెయ్యడంతో ఈ ఫిర్యాదు ఇచ్చారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇదిలా ఉండగా ఏడాదిన్నర నుంచి సూపరింటెండెంట్ వేధింపులకు పాల్పడుతున్నారని, బలత్కారం చేశారని బాధితురాలు పోలీసులకు చెప్పారు. వృత్తిపరంగా అనేక విధాలుగా వేధించినట్టు ఆరోపించారు. ఇద్దరినీ విచారించిన ఏసీపీ ప్రాథమిక నివేదికను మంగళవారం రాత్రి సీపీకి అందజేశారు. విచారణ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ తనను కేజీహెచ్ సూపరింటెండెంట్ లైంగికంగా వేధించడంతోపాటు స్టాఫ్ నర్సులను పంపించాల్సిందిగా ఒత్తిడి చేసేవారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇటీవలే అత్యాచార బాధితురాలికి పోర్న్ వీడియోలు చూపించి అసభ్యకరంగా ప్రవర్తించిన కేజీహెచ్ కంప్యూటర్ ఆపరేటర్ విషయం మరువకముందే డా.అశోక్‌కుమార్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదు కావడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. విశాఖ రాజధానిగా గుర్తింపు సంతరించుకుంటున్న నేపథ్యంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కావడం కలవరపాటుకు గురిచేస్తుంది. కెజిహెచ్ సూపరింటెండెంట్‌పై ఇటువంటి ఆరోపణలు రావడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు భయాందోళనకు గురవుతున్నారు.

## జిల్లా స్థాయి వూమా సెలక్షన్స్‌లో 14 మంది ఎంపిక



నర్సీపట్నం, మే 29, ప్రభాతవార్త

నర్సీపట్నం మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి వూష సెలక్షన్స్‌లో 14 మంది సెలక్టు అయ్యారు. అందులో గొలుగొండ, మాకవరపాలెం, తుని, చెట్టుపల్లి, నర్సీపట్నం, అనకాపల్లి నుండి 37 మంది బాలికలు పాల్గొన్నారు. మహిళల సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరిలో జరిగింది. ఇందులో మొదటి స్థానాలలో ఉన్న 14 మంది విజేతలను ఫైనల్గా సౌత్ జోన్ నేషనల్ కర్ణాటక పంపిస్తారని, సీనియర్ కోచ్ యర్రా శేఖర్ తెలిపారు. ఈ పోటీలకు రిఫరీగా వూష ఎన్ఐఎస్ కోచ్ వేపాడ ప్రియాంక నిర్వహించినట్లు చెప్పారు. వెయిట్ బరువు బాలికలు 27 కేజీల నుండి 66 కేజీలలో మాత్రమే పాల్గన్నారు. వీటిని నింజాస్ అకాడమీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ వెలగా జగన్నాథ్, పి.శ్రీనివాస్, వెలగా నారాయణరావు హాజరు కాగా ముఖ్య అతిథిగా జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్ అల్లాడ చారిటుల్ ట్రస్ట్ అల్లాడ సురేష్ పంచాడ హరినాథ్ శాప్ కోచ్ అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## 31న విద్యుత్ సరఫరాకు అంతరాయం

నర్సీపట్నం, మే 29,ప్రభాతవార్త

132 కెవి పాయకరావుపేట పెద్దాపురం లైన్లో మరమ్మత్తుల కారణంగా ఈ నెల 31న పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని నర్సీపట్నం ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ విడివి. రామకృష్ణారావు తెలిపారు. ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు పెదబొడ్డేపల్లి, రోలుగుంట, గబ్బాడ, ఏటిగైరంపేట, బలిఘట్టం, గొలుగొండ, కేడిపేట, నాతవరం, గొలుగొండపేట, గన్నవరం, కోటవురట్ల, వెంకటాపురం, పాములవాక 33/11 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలో వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత



పాడేరు, మే29, ప్రభాతవార్త

ప్రతిరోజు స్ట్రాంగ్ రూములు పరిశీలనలో భాగంగా స్థానిక డిగ్రీ కళాశాలలో ఈవీఎంల భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత బుధవారం సందర్శించారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గం, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం, అరకు పార్లమెంట్ నియోజకవర్గం స్ట్రాంగ్ రూములను పరిశీలించి భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కౌంటింగ్ హాల్స్ పరిశీలించి పలు సూచనలు చేశారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. ప్రధాన రహదారిలో అదనపు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయా లని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ఏజెంట్లకు, అభ్యర్థులకు టాయిలెట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉదయం అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వి.అభిషేక్ పాడేరు రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ భావన వసిస్ట్ స్ట్రాంగ్ రూములను సందర్శించారు. లాగ్ బుక్‌లో సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రతాప్ శివ కిషోర్, ధీరజ్, జిల్లా రెవెన్యూ అధికారి బి.పద్మావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ శర్మ, పాడేరు తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, డిపిఆర్ఓ పి.గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించి చిక్కుల్లో పడకండి



అనకాపల్లి, మే 29, ప్రభాతవార్త

రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి చిక్కుల్లో పడకూడదని రాంబిల్లి సీఐ లక్ష్మణరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న నేపథ్యంలో రాంబిల్లి మండల కేంద్రం వివిధ గ్రామాల్లో ర్యాలీలు ఊరేగింపులుకు అనుమతులు లేవన్నారు. బాణసంచా విక్రయాల పై నిషేధం విధించామన్నారు. గ్రామాల్లో ప్రజలు ఆంక్షలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ లక్ష్మణరావు హెచ్చరించారు. ఈ నిబంధనలు ప్రజలందరూ పాటించాలని ఆయన కోరారు. ఎన్నికల ఫలితాల సమయంలో ప్రజలంతా సమయం పాటించాలన్నారు. కోడ్ ఉల్లం ఘించి ప్రవర్తిస్తే కేసుల్లో ఇరుక్కుంటే పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమైనవని, దీన్ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని అన్నారు. శాంతి భద్రతల విషయంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## ఎన్నికల కోడ్ నెపంతో కాలయాపన చేయవద్దు..

### మంచి నీటి సమస్యల కోసం అధికారులు సమీక్షలు జరిపి నిధులు కేటాయించాలి కలెక్టర్‌ను విజ్ఞప్తి చేసిన సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



ముంచంగిపుట్టు, మే 29, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం దారేలా పంచాయితీ పెదపేట గ్రామంలో సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పర్యటించి గ్రామంలో నీటి సమస్య గురించి గ్రామస్తులకు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామస్తులతో కలిసి సుమారుగా కిలోమీటర్ దూరం నడిచి వెళ్ళి నది పక్కన గుంతలు తవ్వి మంచి నీరు తెచ్చుకుంటున్న గుంతలను చూసిన అనంతరం సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ పెదపేట గ్రామంలో మంచినీటి సమస్యతో చాలా ఇబ్బంది పడుతున్నారని గ్రామంలో ఉన్న బోర్ మోటర్ ఇంకి పోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించి మంచినీరు కోసం నిధులు కేటాయించి నీటి సదుపాయాన్ని గ్రామాలలో కల్పించాలని సర్పంచ్ పాంగి పాండురంగస్వామి డిమాండ్ చేశారు. సర్పంచ్ వెంట టీడీపీ నాయకులు తిరుపతి రావు, రమేష్, నాని గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో శ్రీ కాశ్యప్ విద్యార్థుల విజయకేతనం

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త



శ్రీకాశ్యప్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆంధ్రా యూనివర్సిటీ డిగ్రీ పరీక్ష 2023024 ఫలితాల్లో తమను తాము నిరూపించుకున్నారు. బిబిఏ విద్యార్థిని కె జోత్స్నా 9.4క్రెడిట్లతో ఆంధ్ర యూనివర్సిటీ లో 2వ ర్యాంక్‌ని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా బి.ఎస్‌సి ఎంఎస్‌సిలో వి సాయితనుషా, ఎంపిసిఎస్‌లో దివ్య బిఎస్‌సి ఎంఈసిలో పి.మేఘన, బికామ్‌లో కె వరలక్ష్మి 8.32లతో మా కళాశాలలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ టి ఆర్ ఎస్ వర్మ మాట్లాడుతూ మా కళాశాలలో అత్యుత్తమ అధ్యాపకులు, మౌలిక వసతులు ఉన్నందున మా విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. డైరెక్టర్ ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ తమ విద్యార్థుల నిరంతరం శ్రమ, క్రమశిక్షణ, ఉత్తమ ఫలితాలు సాధించాలనే తపన కారణంగా మంచి ఫలితాలు సాధించామని చెప్పారు. ప్రిన్సిపాల్ ఎల్ జోత్స్నా రెడ్డి మాట్లాడుతూ బిబిఎలో జిల్లా ర్యాంకు సాధించడం గొప్ప విశేషమని మా కళాశాల ఎల్లప్పుడు నాణ్యమైన విద్యను అందిస్తుందని అన్నారు. అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు, జ్యోత్స్న కృషికి అభినందనలు తెలిపారు.

## నేడు జోన్ 2, 3 లోని పలు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం

### జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కె వి ఎన్ రవి

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

విశాఖపట్నం నగర పాలక సంస్థ తాగునీటి విభాగం నగర పరిధిలోని టీఎస్సార్ ప్రాంగణంలోని కొమ్మాది పంపుహౌస్ కు సంబంధించి పంపుసెటుట మరమ్మత్తులు కారణంగా జోన్ 2, 3 లలో పలు ప్రాంతాలకు మే 30న తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ పర్యవేక్షఖ ఇంజనీరు కె వి ఎన్ రవి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. రెండవ జోన్ పరిధిలోని చినగదిలి పెదగదిలి సూర్యతేజ నగర్, గాంధీనగర్ బాలాజీ నగర్ ఆదర్శనగర్, హనుమంతవాక, 10వ వార్డు సంబందించి అన్ని ప్రాంతాలకు అలాగే 3వ జోన్ పరిధిలో చిన్న వాల్తేరు ఆదర్శనగర్ ఎంవిపి సెక్టర్ 8, 11మొదలగు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని పర్యవేక్షఖ ఇంజనీరు తెలియజేశారు. కావున ప్రజలకు తాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం వారికి నగర ప్రజలు సహకరించవలసిందిగా కమిషనర్ తరపున కోరుచున్నామని అత్యవసరం అయిన ప్రదేశాలలో నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందని ఈసందర్భంగా ఆయన తెలిపారు.

## ఏథర్ రిజ్టా పర్ఫెక్ట్ ఫ్యామిలి ఎలక్ట్రిక్ స్కూటర్

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారులలో ఒకటైన ఏథర్ ఎనర్జీ దాని మొదటి ఫ్యామిలి స్కూటర్ రిజ్టాను విడుదల చేసింది. కొనుగోలు చేయలానుకునే వారికి ఒక అత్యుత్తమ ఎంపిక ఇది పుష్కలమైన స్టోరేజ్ పెద్ద సీటు చక్కని సౌకర్యం సౌలభ్యాన్ని భద్రతను అందిస్తుంది. ఇది నడపడం సులభంగా తేలికగా అనిపిస్తుంది. ఆధునిక రూపంలో వివిధ రకాల శక్తివంతమైన ఆకర్షణీయమైన రంగులలో వస్తుంది. ఒక సాధారణ భారీతీయ కుటుంబానికి సౌలభ్యం సౌకర్యాన్ని కలి ్పంచే రిజ్టా లో పెద్ద సీటు భారీ స్టోరేజ్ కు సీట్ కిందస్థలం విశాలమైన ఫ్లోర్ బోర్డు ఉన్నాయి. ఏథర్ రిజ్టా సెగ్మెంట్ లో అతి పొడవైన సీటును కలిగి ఉంది. ఇది ఇద్దరు పెద్దలు ఒకబ్యాగ్‌కు సరిపోయేంత పెద్దదిగా ఉంటుంది. బాగా డిజైన్ చేయబడిన 34లీటర్ల బూట్ స్పేస్‌ను రిజ్టా అందిస్తుండగా ఇది సెగ్మెంట్ లో అతిపెద్దది రిజ్టాలోని స్టోరేజ్ బూట్‌లో ఫుల్ ఫేస్ హాఫ్ ఫేస్ హెల్మెంట్ కు సౌకర్యవంతంగా సరిపోవడంతో పాటు ఇంకా కొన్ని వస్తువులను నిలువ చేసుకునేందుకు స్థలం ఉంటుంది. రిజ్టా సీటు మందపాటి దృఢమైన ఫోమ్ నిర్మాణాన్ని కలిగి ఉంది ఇది సౌకర్యవంతమైన ఇంకా స్థిరమైన సీటింగ్ భంగిమను అందిస్తుంది. పిలియన్ సౌకర్యాన్ని మెరుగుపుస్తూ ఏథర్ అద్భుతంగా నడుముకు సపోర్ట్‌ను సేఫ్టీని అందించే రిజ్టా జెడ్ వేరియంట్‌లలో బ్యాక్‌రెస్ట్ చేర్చుతుండగా రిజ్టా ఎస్‌లో అనుబంధంగా అందిస్తున్నారు.పిలియన్ సౌకర్యాన్ని మెరుగుపుస్తూ ఏథర్ అద్భుతంగా నడుముకు సపోర్టు ను సేఫ్టీని అందించే పిలియన్ బ్యాక్‌రెస్ట్‌ను పరిచయం చేసింది. రిజ్టా జెడ్ వేరియంట్‌లలో బ్యాక్‌రెస్ట్ చేర్చుతుం డగా రిజ్టా ఎస్‌లో అనుబంధంగా అందిస్తున్నారు.

## గిరిజనుడి చేతిలో గిరిజనుడు హతం!

### కులాంతర వివాహమే హత్యకు కారణమైందా?

చింతపల్లి(గూడెంకొత్తవీధి), మే29, ప్రభాతవార్త



ఓ గిరిజనుడు మరో గిరిజనుడి చేతిలో దారుణంగా హతమైన అరుదైన సంఘటన వివరాలిలా ఉన్నాయి. చింతపల్లి మండలం లోని బెన్నవరం పంచాయితీ, పెదకొండ గ్రామానికి చెందిన వంతలసోనియా(50) అనే గిరిజనుడ్ని అదే గ్రామానికిచెందిన కాకూరి బాపూజి(25)అనే యువకుడు విల్లుబాణంవేసి దారుణంగా హతమార్చాడు. మృతుడు వంతలసోనియా కొండదొర కులస్థుడు కాగా, నిందితుడు కాకూరిబాపూజి భగత కులస్థుడు. అయితే నిందితుడి అన్నయ్య, మృతుడి కూతురిని వివాహం చేసుకోవడం జరిగింది. ఈ కులాంతరవివాహం గిట్టని నిందితుడు వివాహం జరిగినప్పటినుండి మృతుడు వంతలసొనియాపై ద్వేషంతో ఉన్నాడు. తన అన్న కులాంతర వివాహం చేసుకోవడాన్ని జీర్ణించుకోలేని నిందితుడు బాపూజి, మరియు కుటుంబసభ్యులు మృతుడు కుటుంబంపై పగతో రగిలిపోయేవారు. ఈ నేపథ్యంలో పలుమార్లు ఇరుకుటుంబాలమద్య తగాదాలు వచ్చేవి. ఈ క్రమంలో సోనియాను చంపుతానంటూ బాపూజి ముందుగానే హెచ్చరించాడు. ఈ నేపథ్యంలో మృతు డు వంతసోనియా బుధవారం తనపొలంలో పనిచేసుకుంటుండగా, నిందితుడు కాకూరిబాపూజి అదును చూసి దాడిచేసి బాణంవేసి హతమార్చాడు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.

## కింద్రలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

రాజవొమ్మంగి, మే 29, ప్రభాతవార్త




కింద్ర సచివాలయం వద్ద బుధవారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. లాగరాయి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.కె.ఉషశ్రీ 52 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఎండతీవ్రతతో బాటు ఉక్కపోత వలన ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలను పాటిం చాలని, నీటిని ఎక్కువగా త్రాగాలన్నారు.చిన్నారులు, వృద్ధులు కూడా చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. అనారోగ్య సమస్యలు ఉంటే అందుబాటులో ఉన్న పిహెచ్‌సికి రావాలని డా.ఉషశ్రీ సూచించారు. ఈకార్యక్రమంలో డా.ఉషశ్రీ, సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, యం.యల్.హెచ్.పి బాగ్యలక్ష్మి, 104 డిఇఒ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఎఎన్ఎమ్ వెంకటలక్ష్మి, కింద్ర సచివాలయ పరిధిలో ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## మండలంలో ఉండిపోయిన మట్టినమూనాలు


రాజవొమ్మంగి, మే 29, ప్రభాతవార్త

పొలాల్లో సేకరించిన మట్టినమూనాలు పరీక్షలకు వెళ్ళకుండా మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో ఉండిపోయాయి. ఖరీఫ్ సాగుకు ముందు రైతుల పొలాల్లో వ్యవసాయశాఖ వారు మట్టినమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపి అక్కడ నుండి వివరాలను రైతులకు తెలియజేస్తారు. భూమి ఏధాతులోపం ఉందోవాటి నివారణకు చేయాల్సి న పనులు చెబుతూ సాగుకు సలహాలను రైతులకు సూచిస్తారు. రాజవొమ్మంగి మండలంలో సుమారు 500 మట్టినమూనాలను విశాఖపట్టణంలో ల్యాబ్‌కు పంపడానికి ఏర్పాటు చేయగా అక్కడ సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నామని చెప్పడంతో కార్యాలయంలో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయాధికారి పి.రమేష్‌నాయుడు అన్నారు. వారి పరీక్షలు చేసే సమయానికి సాగుకు ప్రారంభమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.

## భద్రతావలయంలో ఓట్ల లెక్కింపు

### 20 కౌంటింగ్ టేబుల్‌లు : సబ్‌కలెక్టర్, రిటర్నింగ్ ఆఫీసరు యస్.ప్రశాంత్‌కుమార్

రంపచోడవరం/ రాజవొమ్మంగి, మే 29, ప్రభాతవార్త



వచ్చే నాలుగో తేదీన రంపచోడవరం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో జరిగే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో భద్రతా వలయంలో జరుగుతుందని రంపచోడ వరం సబ్‌కలెక్టర్, అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసరు యస్. ప్రశాంత్‌కుమార్ అన్నారు. బుధవారం పాత్రికేయులుతో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఓట్ల లెక్కింపు కేంద్రా లు విడివిడిగా ఏర్పాటు చేసామన్నారు. ఒక్కో ప్రాంతంలో 20 టేబుల్స్‌ను కౌంటింగ్‌కు ఏర్పాటు చేసారు. పోటీ చేసిన అభ్యర్థులు ఒక్కో టేబుల్ వద్ద ఒక ఏజెంట్‌ను ఏర్పాటు చేసుకోవచ్చునని వెల్లడించారు. ఒక్కో టేబుల్‌కు నలుగురు కౌంటింగ్ సిబ్బంది వంతున విధులను నిర్వహిస్తారన్నారు. అసెంబ్లీ ఓట్ల లెక్కింపుకు 80 మంది, పార్లమెంట్‌కు 80 మంది పనిచేస్తారన్నారు. మరో 200 మంది రెవిన్యూ అధికారులు, సిబ్బందిని కౌంటింగు విధులు కోసం ఏర్పాట్లు ,చేస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఈవిషయాన్ని ప్రజలు గమనించాలని రిటర్నింగ్ ఆఫీసరు ప్రశాంత్‌కుమార్ తెలిపారు.

## పైడి కృష్ణారావు మాస్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కె కె రాజు

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త



ఇటీవల మరణించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 50వ వార్డు సీనియర్ నాయకులు జేసిఎస్ మండల అధ్యక్షులు పైడి కృష్ణారావు మాస్టారు కుటుంబ సభ్యులను బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు కలిసి ప్రగాఢ సానుభూతి తెలియ పరిచారు. పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన ఆయన సేవలనున గుర్తు చేసుకు న్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని కె కె రాజు హామీ ఇచ్చారు. పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రత కల్పించండి.. కలెక్టర్‌కు వినతి

### ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వడ్డీ హరిగణేష్ దంపతులు

విశాఖపట్నం,మే 29 ప్రభాతవార్త



తమకు భద్రత కల్పించాలని ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులు వడ్డీహరి గణేష్, శీరిష దంపతులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం బుధవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తాను వడ్డీ హరిగణేష్ అనే నేను ఎంపీ అభ్యర్థిగా విశాఖపట్నం నుంచి పోటీ చేస్తున్నానని తనకు సీసీటీవీ సింబల్ ఇచ్చారని, అదేవిధంగా ఆయన భర్య అయినటు వంటి శీరిష ఇండిపెండెంట్ అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల్లో విశాఖపట్నం ఉత్తరనియోజవర్గం, తూర్పు నియోజవర్గం నుండి పోటీ చేయగా ఎన్నికల కమిషన్ వారికి గ్లాస్ గుర్తును ఇచ్చారని చెప్పారు. అదేవిధంగా ఈ ఎన్నికల్లో గ్లాస్ గుర్తు రావడం వలన రాష్ట్రంలో పోటీచేస్తున్న కూటమి (బీజేపీ, జనసేన, తెలుగుదేశంపార్టీ) ఉమ్మడి నాయకులైన విష్ణుకుమార్‌రాజుకి, వెలగపూడి రామకృష్ణబాబుకి పూర్తి మద్దతు ఇచ్చామని తెలిపారు. అప్పటి నుండి తాను ఎన్నడూ చూడని వ్యక్తులు ,గుర్తుపట్టలేని వ్యక్తులు తమ వెనుక ఫాలో అవ్వడం,ఫేస్‌టుఫేస్ చాలా సీరియస్‌గా చూసి కావాలని గొడవకు వచ్చే విధంగా ప్రయత్నించడం జరుగుతుంది. ఇప్పుడు రాష్ట్రంలో నాయకుల మీద కార్యకర్తలు మీద జరిగే దాడిని మేము దృష్టిలో పెట్టుకొని జులై 4వ తేదీన ఫలితాలు వచ్చిన తర్వాత తమపై ఏ రకమైన దాడిజరగవచ్చు అని ముందస్తుగా రిటర్నింగ్ అధికారికి ఆయన జిల్లా కలెక్టర్ తమ కుటుంబానికి భద్రత కల్పించాలని వినతి పత్రం ఇచ్చారని తెలిపారు.

## మధ్యాహ్నభోజన పథక నిర్వాహకులకు..

### మండలలెవెల్ ట్రైనింగ్‌కై కాంపిటేషన్‌ప్రోగ్రాం

కొయ్యూరు, మే29, ప్రభాతవార్త



స్థానిక మండలపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో బుధవారం మండలంలోని మధ్యాహ్న భోజనపథక నిర్వాహకులకు మండలలెవెల్ ట్రైనింగ్‌కు కాంపిటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ శిక్షణకార్యక్రమంలో మండలంలోని మధ్యాహ్నభోజన పథక నిర్వాహకులు, సహాయకులు హాజరవగా వారికి రోజువారీ మెనూ, పరిశుభ్రత, పోషణవిలువలు, విద్యార్థులకు నాణ్యమైన భోజన తయారు చేయువిధానం గూర్చి వివరించడంతోపాటు శిక్షణపొందినవారికి వంటపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్‌ట్రైనర్ పి.పద్మావతి, జిల్లా మధ్యాహ్నభోజనపథక కోఆర్డినేటర్ వి.వెంకటరమ ణ, ఎల్‌టి ఈశ్వర్, అలాగే మండలవిద్యాశాఖ కార్యాలయంనుండి ఎంఇఒ, ఎంఐఎస్, డిటిఇఒ, అలాగే సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## నడింపాలెంలో క్యాన్సర్‌స్కినింగ్‌క్యాంప్

కొయ్యూరు, మే29, ప్రభాతవార్త



క్యాన్సర్‌పట్ల ప్రతీఒక్కరూ అవగాహన కలిగియుండాలని, ప్రమాదకారి అయిన క్యాన్సర్‌నుముందస్తుగా గుర్తించడంద్వారా నయంచేసుకునే అవకాశం ఉంటుందని వైద్యులు అభిప్రాయపడ్డారు. బుధవారం మండలంలోని నడింపాలెంలో వైఎస్‌జయమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా గ్రీస్ క్యాన్సర్‌ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులపై ప్రత్యేకవైద్యశిబిరం నిర్వహించారు. ఈ సంధర్భంగా వైద్యనిపుణులు మాట్లాడుతూ,ఈ క్యాన్సర్ స్కినింగ్ క్యాంపువలన క్యాన్సర్ ముందుగా గుర్తించి, నివారించడానికి వీలవుతుందన్నారు. రొమ్ము, గర్భాశయ, నోటిక్యాన్సర్ లక్షణాలు ఉన్నవారేకాక, లక్షణాలు కనిపించనివారు కూడా ఈ స్కినింగ్‌టెస్టులు చేయించుకోవడం ఎంతోమంచిదని అభిప్రాయపడ్డారు. కాగా కొత్తగా పుట్టుమచ్చలు కనిపించినా, ఏదైనా శరీరభాగంలో గడ్డలు ఏర్పడినా, చికిత్సకు మానని పుండ్లు ఏర్పడినా, గొంతులో ధీర్ఘకాల గరగరగాఉన్నా, పొడిదగ్గుఉన్నా, మలమూత్రవిసర్జనలో మార్పులు చోటుచేసుకున్నా, ధీర్ఘకాల అజీర్తి ఏర్పడినా, మింగడంలో ఇబ్బంది, శరీరబరువులో అర్ధంకాని బరువులు ఏర్పడినా, అకారణంగా రక్తస్రావం ఏర్పడినా ఇటువంటి లక్షణాలు కనిపించినప్పుడు వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ ప్రత్యేక క్యాన్సర్ స్కినింగ్ క్యాంపులో వైద్యనిపుణుల నేతృత్వంలో స్థానిక వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో సుమారు 100మందికిపైగా వైద్యపరీక్షలు నిర్వహించారు.

## చికిలింతలో గంగాలమ్మతల్లి జాతర

### కోలాట నందరాటతో కార్యక్రమాలు

రాజవొమ్మంగి, మే 29, ప్రభాతవార్త




మండలంలో చికిలింత గ్రామంలో గంగాలమ్మతల్లి జాతర బుధవారం జరిగింది. స్థానిక రామాలయం సమీపంలో అమ్మవారిని పెట్టి వారం రోజులుపాటు పూజలను చేసారు. బుధవారం గిరిజన ఆచార పద్ధత్తులతో గరగలు, ఘటాలు, డప్పులు, నందరాట, కోలాటతో అమ్మవారిని ప్రధాన ఆలయానికి తీసుకుని వచ్చిన వాటిని అక్కడ ఉంచి పూజలను చేయడం జరిగింది. గొరవలు కాకర శంకురమయ్య ఘటాన్ని తలపై పెట్టుకోగా డప్పులు, కోలాటతో ఆలయానికి అందరూ చేరుకున్నారు. పంటలు పుష్కలంగా పండి అందరూ ఆరోగ్యంగా ఉండాలని గంగాలమ్మతల్లిని గిరిజనులు కోరుకున్నారు. మొక్కులను తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కోండ్ల సూరిబాబు, కాకర శంకురమయ్య, జనుమూరి చిన్నబ్బాయి, జర్తా బాబూరావు, కాకర నూకరాజు, ఆవూరి అబ్బాయిరెడ్డి, కోసూరి సుబ్రమణ్యం, కాకర వెంకటరమణ, కోసూరి సత్తిబాబు, జనుమూరి రమణమ్మ, బండారు చిన్నమ్ములు, కోసూరి శ్రీరాములు, కోసూరి కాంతం, కోసూరి లక్ష్మి, పాకల వెంకటలక్ష్మి, జనుమూరి చిన్నబుల్లి, పాకల లోవ, పాకల కుమారి, బచ్చలి సత్యవతి, జర్తా దుర్గమ్మ, జనుమూరి రాజబాబు, కాకర అక్కమ్మ, జనుమూరి లక్ష్మి, కాకర రాజబాబు, కాకర నాగమణి భారీ ఎత్తున పెదగర్రంగి, చికిలింత గ్రామస్థులు పాల్గొన్నారు.

## హైవే కాలువల నిర్మాణం అస్తవ్యస్తం ప్రమాదాలకు ఆస్కారం

అనందపురం, మే 29, ప్రభాతవార్త



ఆనందపురం నుంచి పెందుర్తి వరకూ శీఘ్ర రవాణా కోసం ఆరు లేనన్లు రహదారిని నిర్మించారు. అందులో భాగంగా ఆయా గ్రామాల ప్రజల సౌకర్యార్థ రోడ్డుకి ఇరువైపులా సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేశారు. వర్షాలు కురిసే సమయంలో రోడ్డుపై నీరు నిల్వఉండకుండా నీరు బయటకు పోవడానికి సిమెంట్ కాలువలను నిర్మించారు అయితే కాలువలు నిర్మాణంలో శ్రద్ధ తీసుకోకపోవడంతో అస్త వ్యస్తంగా మారాయి. పనులు మొక్కు బడిగా సాగడంతో చాలా ప్రాంతాలలో అసంపూర్తిగా ఉండిపోయాయి అలాగే పనులలో నాణ్యత లేకపోవబ డంతో ఏర్పాటు చేసిన కాలువల పైకప్పులు శిధిలం అయిపోతున్నాయి దీంతో ఆ కాలువలు ప్రస్తుతం ప్రమాదాలకు నిలయంగా మారాయి. మండలంలోని మామిడిలోవ కనమాం శొంట్యాం గుడిలోవ పాలవలస లోడగలవానిపాలెం తదితర గ్రామాల వద్ద గల కాలువలపై గల పలకలు పూర్తిగా శిధిల వైపోయాయి దీనివలన సర్వీస్ రోడ్ల ప్రయాణించేవారు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న కాలువలో పడి ప్రమాదాలు గురవుతున్నారు.అలాగే ఆ కాలువలలో చెత్తాచెదారం పేరుకుపోయి ఉండడంతో వర్షాలు కురిసే సమయంలో మీరు బయటకు పోవడానికి అవకాశం లేక రోడ్డుపైనే నిలిచిపోతోంది. దీంతో వాహన చోధకులు పలు ఇక్కట్లు పడుతు న్నారు. రానున్నది వర్షాకాలం కావడంతో సమస్య మరింత జఠిలం కానుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

విశాఖ నగరం లోని జోన్ 2 డివిజన్ పరిధిలో ఈనెల 31వ తారీఖు న 33/11 కె వి ఎస్ఎస్ ఎఫ్ బ్లాక్ ఎస్ఎస్ మెయిన్‌టెన్స్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయ వున్నట్లు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతారాయం కలుగుతుందని, వడ్లపూడి సెక్షన్, యాదవ్‌జగ్గరాజ్‌పేట, ఫకీయాతఖియా, గ్రీన్ సిటీలో 30వ తారీఖు శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు అంతరాయం వుంటుందని జోన్ 2 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## జూన్ 1న హనుమాన్ జయంతి ఉత్సవం

జగదాంబ, మే 29, ప్రభాతవార్త



ఎగ్జిక్యూటివ్ కోర్టు హోటల్ పక్కన గల భానోజీనగర్‌లో వేంచేసిఉన్న శ్రీశ్రీశ్రీ ధ్యానాంజనేయ స్వామి వారి ఆలయంలో జూన్ 1వ తేదీన హనుమజ్జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ అర్చకులు గోపాజోష్యుల సత్యజగన్నాధ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామవారికి పంచామృత అభిషేకం, అలంకారం, సంహరస్రనామార్చనతమలపాకుల పూజ, సింధూర అర్చన, అష్టోత్రము ప్రత్యేక పూజలు భక్తులకుదర్శనం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అర్చన షోడశోపచార పూజ, దివ్యమంగళ హారతులు నిర్వహిస్తామన్నారు. భక్తులు పై కార్యక్రమాల్లో పాల్గొని శ్రీధ్యాన ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు నేరుగా ఆలయ అర్చకులు సెల్: 9059050999లో సంప్రదించాలని కోరారు.

## ఉత్తరాంధ్రలో అసైన్డ్ భూములు కుంభకోణంపై విచారణ జరిపించాలి

### టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్‌గోపాల్

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలో రూ2 వేల కోట్ల ఆసైన్డ్ భూములు కుంభకోణానికి పాల్పడ్డ సీఎస్ జవహర్‌రెడ్డి ఆయన కుమారుడిపై విచారణ జరిపించాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ప్రణవ్ గోపాల్ అన్నారు. నెల రోజుల్లో పదవీ విరమణ చేయనున్న సీఎస్ జవహర్‌రెడ్డి విశాఖపరిధిలో రూ. 2వేల కోట్ల విలువైన 800 ఎకరాల అసైన్డ్ భూములు కుంభకోణానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. దొగలు, దొంగలు ఊర్లు పంచుకున్నట్లుగా జగన్‌రెడ్డి గ్యాంగ్ ఉత్తరాంధ్రలో పేదలు, దళితుల ఆసైన్డ్ భూములను దోచుకొని పంచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. జీవో 596 విడుదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు అన్ని లావాదేవీలపై విచారణ చేయాలని చెప్పారు. సుమారు రూ2వేల కోట్లు విలువైన 8వందల ఎకరాల అసైన్డ్ భూముని తన కుమారుడికి అప్పనంగా కట్టబ్బెందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి జీవో నెంబరు 596 ను అడ్డుపెట్టుకున్నారని తెలిపారు. విశాఖలో ఇప్పటికే జగన్‌రెడ్డి అండ్‌కో రూ.40వేల కోట్ల విలువైన భూములను కాజేశారని టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూభాగోతాలపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి విచారణ చేయిస్తామని ఆయన స్పష్టంచేశారు. సీఎస్ భూదోపిడీపై కేంద్ర ప్రభుత్వం స్పందించి సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సమగ్ర ఆల్‌రౌండ్ రక్షణనిచ్చే జనరల్ ఇన్స్యూరెన్స్

జగదాంబ, మే 29,ప్రభాతవార్త

ప్రముఖ జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీలలో ఒకటైన రిలయన్స్ జనరల్ ఇన్స్యూరెన్స్ ఇప్పుడు తన తాజా ఉత్పత్తి, వ్యక్తులు, కుటుంబాలకు అసమానమైన రక్షణను అందించడానికి రూపొందించబడిన ఒక వ్యక్తిగత యాక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ పాలసీ,రిలయన్స్ పర్సనల్ యాక్సిడెంట్ 360 షీల్డ్‌ను ప్రకటించ డానికి సంతోషిస్తుంది.ఈప్రత్యేక రక్షణ కవర్ మిమ్మల్ని, మీ ప్రియమైన వారిని కేవలం వ్యక్తిగత ప్రమాదాల ప్రభావం నుండే కాకుండా, ఒక ప్రమాదంయొక్క అనంతరం షాక్‌గా ఉత్పన్నం అయ్యేప్రభావం నుండి రక్షిస్తుంది.ఈ పాలసీ భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా గణనీయంగా అన్ని అంశాల్లోరక్షణను అందించడానికి లక్ష్యంగా రూపొందించబడింది.ఈ ప్రత్యేక పాలసీ సంప్రదాయక ప్రమాదవశాత్తు కలిగే వైకల్యం లేదా డెత్‌కవరేజ్, అనంతరం ప్రమాణాలు సంబంధిత ఖర్చులను ప్రస్తావించడం కంటే ఎక్కువగా అందిస్తుంది ప్రమాదాలు అనేవి క్షణాలలో జీవితాలను తలక్రిందులు చేయగలవని, అవి కేలం శారీరక హానిచేయడ మేకాకుండా గణనీయమైన శారీరక ఒత్తిడికూడా కల్గిస్తాయి హాస్పిటలైజేషన్ ఖర్చుల నుండి అవుట్ పేషెంట్ ఖర్చుల వరకుఇల్లు, వాహనం, విద్యారుణం వంటి వ్యకతంగత ఆర్థిక బాధ్యతల నుండి న్యాయసహాయం కోసం ఏర్పాటు చేసుకోవడం వరకు మరెన్నో కవర్‌చేయడం వరకు ఈ పాలసీ ఇన్సూర్డ్ అండ్ వారి కుటుంబా నికి అవసర సమయంలో సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని సిఇఒ రాకేష్‌జైన్ పేర్కొన్నారు.

## 99 మంది విద్యార్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్

నర్సీపట్నం, మే 29, ప్రభాతవార్త



నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం పాలీసెట్ 2024 సర్టిఫికేట్ వెరిఫికేషన్ కార్యక్రమం జరిగింది. ఈరోజు నిర్వహించిన వెరిఫికేషన్లో 27001 ర్యాంకు నుండి 43000 ర్యాంకు వరకు మొత్తం 99 మంది విద్యార్థులకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేసినట్లు ప్రిన్సిపాల్ రామచంద్రరావు తెలిపారు. గురువారం 43001 ర్యాంకు నుండి 59000 ర్యాంకు వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేస్తామని చెప్పారు.

## ఏడోతరగతి వరకూ 6,743 పాఠ్యపుస్తకాలు రాక

### యంఇఓ టి.సూరయ్యరెడ్డి

రాజవొమ్మంగి, మే 29, ప్రభాతవార్త




రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయానికి ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకూ విద్యార్థులకు అవసరమైన 6,743 పాఠ్యపుస్తకాలు బుధవారం వచ్చినట్లు యంఇఒ .2 టి.సూరయ్యరెడ్డి తెలిపారు. ఇప్పటికే తొమ్మిదో తరగతి



6,903 పుస్తకాలు, పదోతరగతి 5,440 పాఠ్యపుస్తకాలు, 28 వేలు నోట్ పుస్తకాలు రావడంతో అన్ని గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాలలో భద్రపర్చామని యంఇఒ అన్నారు. ఎనిమిదో తరగతి పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో యంఇఒ.2 సూరయ్య రెడ్డి, సిఆర్పీలు డి.శ్రీనివాస్, ఎన్.విష్ణువర్ధన్, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, AMTUL KHALIQ W/O ABDUL BAKAI R/O. 22-15-32/8, F.NO: 301, CHINNAHAVELI APTS., CHENGALA RAO PETA, VIZAG, changing my name from AMTUL KHALIQ to AMTUL KHALEEK W/O ABDUL BAKAI henceforth being called as AMTUL KHALEEK for all purposes. (Ro.No.8828)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

వార్త

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

పెందుర్తి, పాయకరావుపేట, ఎస్.రాయవరం, కోటవురట్ల, నాతవరం, రోలుగుంట, రావికమతం, అచ్చుతాపురం, చోడవరం, మాడుగుల, స్టీల్‌ప్లాంట్, ఎన్ఎడి, అడవివరం, విశాఖపట్నం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 03-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016

## శాఖ గ్రంథంలో స్కిప్పింగ్ పోటీలు



డుంబ్రిగుడ రూరల్, మే 29, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న శాఖ గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు బుధవారం శాఖ గ్రంథాలయ అధికారి శెట్టి సునీత ఆధ్వర్యంలో స్కిప్పింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారిని శెట్టి సునీత మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల పురస్కరించుకొని విద్యార్థుల నైపుణ్యత వెలిక్ తీసేందుకే ఈ పోటీలను నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల భవిషత్‌ను ప్రమాదంలోకి నెట్టేస్తున్న ఆర్.ఓ వాటర్

### -మినరల్ పేరిట ఫిల్టర్ వాటర్ విక్రయాలు -రుచికి అలవాటుపడి ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్న జనం - మేల్కోకుంటే ముప్పు తప్పదు

వి.ఆర్.పురం, మే 29, ప్రభాతవార్త

మినరల్ వాటర్. (శుద్ధి చేసి అదనపు పోషకాలను జోడించిన తాగునీరు) అని దీని అర్థం. పేరు గొప్పదే. దాని అర్థం, పరమార్థం రెండు గొప్పవే. కాని మినరల్ వాటర్ అని భావించి, డబ్బులు వెచ్చించి మనం డబ్బాలతో కొని తెచ్చుకొని తాగుతున్న వాటర్ (నీటి)లో ఎలాంటి మినరల్స్ (పోషకాలు) లేవన్నది నమ్మలేకున్న ఇది నిజం. ఆర్.ఓ (రివర్స్ ఆస్మోసిస్) అంటే, ఆకాశం నుండి జాలువారిన స్వచ్ఛమైన నీరని అర్థం. ఆర్.ఓ వాటర్ ప్లాంట్లు, అక్కడ తయారై బయటికి వచ్చే బాటిల్ నీరు ఒకప్పుడు పట్టణాలకే పరిమితమయ్యాయి. ఇప్పుడు ప్లాంట్లు పల్లె, పల్లెకు పాకాయి. నీటి వ్యాపారం సైతం కోట్లలో సాగుతుంది. ఈ వ్యాపారాన్ని నియంత్రించే వారు లేరు. ఆర్.ఓ ప్లాంట్ బాటిల్ నీరు భవిషత్ కు ప్రమాదమని చెప్తే, అర్థం చేసుకొని, ఆచరించేవారు తక్కువే.

### రుచికి అలవాటుపడి ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్న జనం..

మినరల్ వాటర్ అని విక్రయిస్తున్న తాగు నీరు తాగేందుకు రుచికరంగా ఉంటుంది. రుచికి అలవాటు పడి, రుచి వెనక ఉన్న మర్మాన్ని తెలుసుకోక జనం తమ ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు. నిజం తెలిసి కొందరు, తెలియక మరికొందరు మినరల్ (ఫిల్టర్) వాటర్‌కు బానిసలైపోయారు.

### రుచికి కారణం ఏమిటి? దానితో వచ్చే ప్రమాదం ఏమిటి?..

మినరల్ వాటర్ అని వాటర్ ప్లాంట్లలో విక్రయిస్తున్న ఆర్.ఓ ఫిల్టర్ వాటర్ (నీరు) రుచిగా ఉండటానికి అసలు కారణం చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసి ఉంటుంది. మనం తాగే నీటిలో టిడిఎస్ (టోటల్, డిజాల్వ్డ్, సాలిడ్స్) (ఆరోగ్యానికి అవసరమైన ద్రవపోషక విలువలు) ప్లాంట్ వాటర్‌లో పూర్తిగా తీసివేస్తారు. దీంతో పోషక విలువలు లేని ఆ నీరు తాగేందుకు రుచిగా, పలుచగాను ఉండి కస్టమర్లను కట్టిపడేస్తుంది.

### కాచి, చల్లార్చిన నీటితో ప్రయోజనం కన్న, ప్రమాదమే ఎక్కువ..

చాలా మంది ఆర్.ఓ వాటర్ ప్లాంట్ నీరు తాగటం శ్రేయస్కరం కాదని భావించి, తమ బోరు, లేక బావిలోని నీటినే కాచి, చల్లార్చి తాగుతుంటారు. అయితే ఈ ప్రక్రియ ప్రమాదమే. రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం వలన భూగర్భ జలాలు సైతం కలుషితం అవుతున్నాయి. కాచి చల్లార్చినంత మాత్రాన అందులోని వ్యర్థాలు తొలగిపోయే పరిస్థితి లేదు. మన కంటికి కనిపించకుండా రాయి పొడి, సున్నం రాయి పొడి,ఇతర వ్యర్థాలు మనం తాగే నీటి ద్వారా మన శరీరంలోకి ప్రవేశించి, మనకు హాని కలిగే ప్రమాదం ఉంది.

### తాగే నీటిలో టిడిఎస్ ఎంత ఉండాలి, టిడిఎస్ వల్ల ఉపయోగాలు ఏమిటి..

మనం తాగే తాగునీటిలో టిడిఎస్ కనీసం 50.కు తగ్గకుండా ఉండాలి. నీటిలో టిడిఎస్ 50.నుండి తగ్గిన కొద్ది అట్టి నీరు తాగేందుకు రుచికరంగా ఉంటుంది. ప్లాంట్లలో అమ్మే నీటిలో 9,10,15,20, 25కు మించి టిడిఎస్ పెట్టరు. టిడిఎస్ 25 నుండి పెరిగిన కొలది అట్టి నీరు చప్పగా ఉంటుంది. ఎవరైనా వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, టిడిఎస్ 50.కు మించి పెడితే ! నిజం తెలియని జనం ఫలానా ప్లాంట్‌లోని నీరు బాగాలేదు, చప్పగా ఉంటుందని దుష్ప్రచారం చేస్తారు. చివరకు జనం మంచి కోరుకున్న యజమాని ప్లాంట్ మూసివేతకు కారణం అవుతారు.

### ప్లాంట్ వాటర్ నీటికి, ఇంట్లో పెట్టుకునే ప్యూరిఫైర్ నీటికి తేడా ఏమిటి..

మనం ఆర్.ఓ ప్లాంట్ నుండి కొని తెచ్చుకునే నీటిలో టిడిఎస్ చాలా తక్కువగా ఉంటుంది. తక్కువ టిడిఎస్ ఉన్న నీటిని ఎక్కువ కాలం తాగటం వలన ఎముకల్లో పటిష్టత తగ్గుతుంది. కాల క్రమేణ మోకాళ్ళల్లో నొప్పులు, కొందరికి వాళ్ళు నొప్పులు వస్తాయి. అప్పటికి జాగ్రత్త పడకుంటే, షుగర్, బిపి, అధిక బరువు పెరిగే అవకాశం ఉంది. అదే ఇంటిలో పెట్టుకునే ఆర్.ఓ వాటర్ ప్యూరిఫైర్ అయితే, అందులో టిడిఎస్ ఎడ్జస్టర్ ఉంటుంది. మీరు ఆర్.ఓ టెక్నీషియన్‌కు చెప్పి, మీకు కావాల్సినంత టిడిఎస్ పెట్టించుకోవచ్చు. అలాగే ఇప్పుడు వస్తున్న ప్యూరిఫైర్స్‌లో కాపర్, అల్కాలిన్, మినరల్స్ ఫిల్టర్లు ఉంటున్నాయి. ఫలితంగా సురక్షితమైన, స్వచ్ఛమైన నీటిని తాగుతూ, ఆరోగ్యాన్ని పది కాలాలపాటు పదిలంగా ఉంచుకోవచ్చు.

## 102 వాహనాలను సీజ్ చేసిన అనకాపల్లి జిల్లా పోలీసులు



అనకాపల్లి, మే 29, ప్రభాతవార్త

వార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా అనకాపల్లి జిల్లా పోలీసులు 102 వాహనాలను సీజ్ చేశారు. జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్ డివిజన్, కొత్తకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పల నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై లక్ష్మణరావు, కొత్తకోట సర్కిల్ పోలీస్ సిబ్బంది సంయుక్తంగా రావికమతం మండలం, దొండపూడి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 34 ద్విచక్ర వాహనాలు, 2 కారులు, 1ఆటోను స్వాధీనం చేసుకున్నారు. అలాగే నక్కపల్లి ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై గఫూర్, సర్వేప్పలు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందితో కలిసి సంయుక్తంగా నక్కపల్లి మండలం, చినదొడ్డిగల్లు గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధృవీకరణ పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎలమంచిలి టౌన్ ఎస్సై పాపి నాయుడు ఆధ్వర్యంలో మరియు సర్కిల్ సిబ్బందితో యలమంచిలి మండలం, పాత ఎర్రవరం గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధృవీకరణ పత్రాలు లేని 35 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు సంబంధిత గ్రామ ప్రజలతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గుర్తించేందుకు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాలను పరిశీలించి, పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు ఎస్పీ ఆదేశాలతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ప్రజలు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన రాదని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

## ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరగాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవిపటన్ శెట్టి



అనకాపల్లి, మే 29, ప్రభాతవార్త

ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని, అందుకు అధికారులందరూ సమాయత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పేర్కొన్నారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది ప్రతి అంశంపైనా క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలని, సందేహాలుంటే శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జూన్ 4న జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం నిర్వహించిన శిక్షణ సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పలు అంశాలపై సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభానికి 5 రోజులే గడువు ఉందని, ఓట్ల లెక్కింపు విధానంలో అనుసరించాల్సిన విధి విధానాలపై మార్గనిర్దేశం చేశారు.

## సీతం కళాశాలలో గర్ల్స్ బెటాలియన్ ట్రైనింగ్ క్యాంప్



మాధవధార, మే 29, ప్రభాతవార్త

స్థానిక గాజుల రేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో నేడు అనగా మూడోవ రోజున జరిగిన యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్‌లో యోగ ప్రాముఖ్యతను యక్స్ సుబేదర్ మేజర్ రమణారావు తెలిపారు. ఆతను పుట్టపర్తిలో సేవలు చేస్తూ, తన సొంత గ్రామం ఐన మెరకముడిదాం లో గుడి కట్టి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యోగా ద్వారా శరీరాన్ని కూడా ఫ్లెక్సిబుల్‌గా వుంచుకోవచ్చు, మనస్సును రిలాక్స్ చేయడంతో పాటు కంటి నిండా నిద్రపోవడానికి యోగా సాయం చేస్తుందని, ప్రతి రోజూ యోగా చేయడం ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుందని అని పేర్కొన్నారు. అలాగే దీర్ఘకాలిక రుగ్మతల నుంచి యోగా సాధన ద్వారా రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ శిబిరంలో క్యాంపు కమాండెంట్ కల్నల్ గోపీచంద్, డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కెప్టెన్ మీసాల సత్యవేని, సుబేదార్ మేజర్ బొద్దే, పరమేశ్వర్ సింగ్, అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్స్ లెఫ్ట్నంట్ మజ్జి వరలక్ష్మి, మూడు జిల్లాల నుంచి విచ్చేసిన అనగా (విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం) 600మంది ఎన్.సి.సి కాడెట్స్ పాల్గొన్నారు.

## జూన్ 2న మహిళా వాకర్స్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

మాధవధార, మే 29, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని మురళీనగర్ బాలభాను విద్యాలయం ప్రాంగణంలో జూన్, 2వ తేదీ, ఆదివారం సాయంకాలం 4గం. నుంచి 6 గంటల వరకు చిత్రలేఖన పోటీలను నిర్వహించనున్నట్లు మధవధార మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు లలితారెడ్డి తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు "ప్రపంచ పర్యావరణం-పరిరక్షణ"కు సంబంధించిన చిత్రాలను మాత్రమే వేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. 3,4,5 తరగతులను మొదటి విభాగంగాను, 6,7,8 తరగతుల వరకు రెండవ విభాగంగాను విభజించి పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేస్తామన్నారు. బాలభాను విద్యార్థులతో పాటుగా నగరంలోని ఇతర పాఠశాలలకు చెందిన విద్యార్థులు కూడా ఈ పోటీలలో పాల్గొని విజయవంతం చెయ్య వలసినదిగా ఆమె కోరారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులకు డ్రాయింగ్ షీట్స్ తాము అందజేస్తామని, క్రయాన్సు, కలర్స్‌లను విద్యార్థులు తామే స్వయంగా తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. చిత్ర లేఖన పోటీలలో పాల్గొనే విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు లలితారెడ్డి కోరారు.

## భానుడి భగభగలు

నక్కపల్లి, మే 29, ప్రభాతవార్త

రోహిణీ కార్తె ప్రారంభంలోనే సూరీడు నిప్పులు కురిపిస్తున్నాడు. గత నాలుగు రోజుల నుంచి నెత్తిపై నిప్పుల కుంపటి వున్నట్టుగా వాతావరణం కనబడుతోంది. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకూ ఎండ తీవ్రత ఎక్కువగా వుండడమే కాకుండా, వడగాడ్పులు కూడా వీస్తున్నాయి. బైక్లు నడిపే వారు కూడా తలపై టోపీలు, లేదా టవల్స్ కట్టుకుంటే తప్ప డ్రైవింగ్ చేయలేని పరి స్థితి. మధ్యాహ్న సమయంలో రహదారులన్నీ నిర్మానుష్యంగా కనబడుతున్నాయి. బుధవారం నక్కపల్లి మండలంలో 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## విద్యా కానుక సిద్ధం

### నక్కపల్లి మండలంలో స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకట మహలక్ష్మమ్మ





నక్కపల్లి, మే 29, ప్రభాతవార్త

స్థానిక మండలంలో ఉన్నత పాఠశాల కేంద్రంగా ఏర్పాటు చేసిన విద్యాకానుక పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్‌లను బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకట మహలక్ష్మమ్మ, ఉప విద్యాశాఖాధికారి పి.అప్పారావు పరిశీలించారు. మండల విద్యా శాఖాధికారి కె.నరేష్ ను అడిగి వివరాలు అడిగి స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. పుస్తకాల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రభుత్వ ఆదేశాలననుసరించి పాఠశాలలకు పంపిణీ చేయాలని ఆమె నరేష్‌కి తెలిపారు. ఇప్పటివరకు 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు 52 శాతం, 8 నుండి 10 తరగతి వరకు 72 శాతం పుస్తకాలు వచ్చాయని నరేష్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి ఎం.మహాలక్ష్మమ్మ మాట్లాడుతూ త్వరలోనే పూర్తిస్థాయిలో పుస్తకాలు వస్తాయని వాటిని ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ సరఫరా చేయాలన్నారు. పదవతరగతి సిలబస్ పూర్తిగా సిలబస్ మారిన దృష్ట్యా ఉపాధ్యాయులు పూర్తిగా విద్యార్థులపై దృష్టి సారించాలని అన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన డి.ఈ.వో

నక్కపల్లి, మే 29, ప్రభాతవార్త

స్థానిక బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి ఎం. వెంకట మహలక్ష్మమ్మ ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహిస్తున్న తీరును చూసి ఛీఫ్ సూపరింటెండెంట్ సుందరరావు, డిపార్ట్‌మెంట్ ఆఫీసరు కె.వి.సూర్యనారాయణ ఎడి ఎన్.వి.ఎస్.ఆచార్యులు సిబ్బందిని అభినందించారు. అనంతరం పరీక్షలకు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. మిగిలిన పరీక్షలను కూడా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి నిర్వహించాలని సూచనలు చేశారు. అనంతరం ఉపవిద్యాశాఖాధికారి పి.అప్పారావు కూడా పరీక్షా కేంద్రాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా బాలుర ఉన్నతపాఠశాలలో పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని డి.ఈ.వో సందర్శించారు. పాఠశాలల ఆవరణను నో మొబైల్ జోన్‌గా పరిగణించాలని ఆమె పేర్కొన్నారు.

## ఋతుక్రమం- ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం




పీఎం పాలెం, మే 29, ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం, ఆర్‌బిఎస్‌కె సమన్వయ కర్త డా.ఎన్.సమత ఆధ్వర్యంలో ఋతుక్రమం- ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా రైల్వే న్యూ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ర్యాలీ నిర్వహించారు. డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ ఆడవారిలో నెలసరి అనేది 10-14సం.ల లోపు సాధారణంగా జరిగే ప్రక్రియ. ఈ సమయంలో యుక్త వయస్సులో గల బాలికలు ప్రతీ రోజు స్నానం చేయాలి, శరీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి వాడేసిన బట్టకు బదులు సానిటరీ నాప్కిన్స్ వాడవలెను. వాడేసిన సానిటరీ నాప్కిన్ కాగితంతో చుట్టి డస్ట్ బిన్‌లో వేయవలెను లేదా కాల్చివేయాలి, ప్రతీ 4 నుండి 6గంటలకు ఒకసారి నాప్కిన్ మార్చుకోవాలి, ప్రతీ సారి సబ్బుతో చేతులు శుభ్రపరచుకోవాలి. ఈ క్రింది అపోహలు నుండి విడనాడాలి. నెలసరి అనేది రోగం కాదు. నెలసరిలో అపరిశుభ్రమైన రక్తం వస్తుంది అనేది అపోహ, ఈ సమయంలో ఆడవారిని తాకరాదని అనుకోవడం అపోహ, నెలసరి లో వంట చేయరాదు, స్కూల్‌కి వెళ్ళరాదు అనేవి అపోహలు మొదలగు అపోహలు ఉండరాదని ఆడవారు తగిన పరిశుభ్రత, తగిన విశ్రాంతి కలిగి ఉండాలని అవగాహన కలుగచేశారు. ఈ కార్యక్రమంలో బి.నాగేశ్వరరావు, డెమో, డా.దివ్య, మెడికల్ అధికారి, రైల్వే న్యూ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం, కన్సల్టెంట్ డా.హీనా దీక్షిత్, మేనేజర్ శాంతి ప్రియ, కౌన్సెలర్ ఆర్.సత్యవతి, కౌమారదశ బాలబాలికలు, నాగభూషణం ఎంపిహెచ్‌ఈవో సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు పోర్ట్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, మే 29, ప్రభాతవార్త

ఈ నెల 31న శుక్రవారం ఉదయం 8గం. నుండి మధ్యాహ్నం 2గం.ల వరకులి మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి వుడా కాలనీ, 11కెవి జెఎన్ఎన్‌యుఆర్‌ఎం 11 కెవి మధురవాడ ఫీడర్లపై మరమ్మత్తుల దృష్ట్యా పోర్ట్ కాలనీ, ఎన్జీఓకాలనీ, వాంబే కాలనీ, వై.ఎస్.ఆర్. కాలనీ, గాయత్రీ విద్య హాస్పిటల్, కార్పెంటర్స్ కాలనీ, వికలాంగుల కాలనీ, మధురవాడ మెయిన్ రోడ్, ఎంఎస్‌ఆర్ లే అవుట్, సాయి ప్రియా లే అవుట్, చంద్రంపాలెం, భాస్కర్ నగర్, సంపత్ నగర్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## అక్రమ మద్యం దుకాణం పట్టివేత



భీమునపట్నం, మే 29, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం, చిట్టివలస గ్రామంలో బైరెడ్ల రాంబాబు అనే వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతున్నారనే ఫిర్యాదు మేరకు, దాడులు నిర్వహించి అతని వద్దనుండి 12 మద్యం సీసాలను (12 నిప్ బాటిల్స్, 180 ఎంఎల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, మేజిస్ట్రేట్ వారి అదీశాల మేరకు రిమాండ్‌కి తరలించడమైనదని తెలిపారు.

## ఉపాధి పనులు 200 రోజులకు పెంచాలి : సిఐటియు డిమాండ్



మునగపాక, మే 29, ప్రభాతవార్త

గ్రామీణ పేదలకు పనులు కనిపిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని వంద రోజుల నుంచి 200 రోజులకు పెంచాలని సిఐటియు జిల్లా నాయకులు వివి శ్రీనివాసరావు, మండల కన్వీనర్ ఎస్. బ్రహ్మాజీలు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మునగపాక మండలంలోని కొత్త మహాలక్ష్మి గుడి వద్ద పూరిటి గెడ్డలో పనులు చేస్తున్న ప్రదేశాలను నాయకులు నేడు సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు లేక ఉపాధి కరువై అల్లాడుతున్న పేదలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం కల్పతరువుగా ఉందని, నేటి వ్యవసాయ సంక్షోభంలో గ్రామీణ పేదలు వలసల నివారణకు, వారి కుటుంబాల్లో కనీస పోషణకు ఉపాధి పనులు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. వామపక్ష పార్టీల కృషితో వచ్చిన ఈ పథకం నేడు ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిందని, అటువంటి ఉపాధి హామీ పథకానికి ప్రభుత్వం నిధులు పెంచడంతోపాటు, ఉపాధి కూలీలకు 200 రోజులు పనులు కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.600 రోజు కూలీ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు కోత పెట్టడంతో పాటు, యంత్రాలతో పనులు, ఇతరత్రా నిధుల మళ్లింపు వంటి చర్యలతో ఈ పథకం నిర్వీర్యం అవుతుందన్నారు. అందుకే ఈ పథకాన్ని కాపాడుకోవడంతోపాటు నిధులు పెంపుదలకు, 200 రోజులు పని దినాలు, రూ.600 వేతనానికై గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ



మునగపాక, మే 29, ప్రభాతవార్త

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ దర్శించుకున్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



గూడెంకొత్తవీధి, మే 29, ప్రభాతవార్త

మండలంలో జర్రిల బాలుర పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మొండిగడ్డ గ్రామానికి చెందిన గబులంగి కృష్ణంరాజు బుధవారం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. కుటుంబ సభ్యులు అందించిన సమాచారం మేరకు బుధవారం ఉదయం 10గం.కు స్వగృహంలో స్పృహతప్పి పడి పోయిన ఆయనను జర్రిల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆయన తుది శ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషా దంలో మునిగిపోయారు. ఆయనకు భార్య పిల్లలు ఉన్నారు.

## అన్ని రంగాలలో మహిళలు ముందుండాలి




గాజువాక, మే 29 ప్రభాతవార్త

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా- వైజ్ఞానిక, సాంస్కృతిక, సాంకేతిక, కళా రంగాలలో మహిళలు ముందు ఉన్నప్పుడే దేశంలో అభివృద్ధిని సాధించగలమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో బుధవారం ఆమె మాట్లాడుతూ నిరక్షరాస్యత, చైతన్యం లేకపోవడం, మహిళా ఉద్యమాలు బలంగా లేకపోవడం, పితృస్వామిక వ్యవస్థ, వరకట్నం, లైంగిక వివక్షత మొదలైన కారణాలవల్ల మహిళలు వెనకబడి ఉన్నారని, వీటిని తొలగించడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె అన్నారు. అనంతరం సీనియర్ విద్యార్థులకు మహిళా సాధికారతపై వ్యాసరచన పోటీని, జూనియర్ విద్యార్థులకు పాటల పోటీని నిర్వహించడం జరిగింది. విజేతలకు శిబిర ముగింపు సమావేశంలో బహుమతులు అందజేస్తామని గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## 35 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసిన పోలీసులు



యలమంచిలి, మే 29, ప్రభాతవార్త

యలమంచిలి మునిసిపాలిటీ పరిధిలోని ఎర్రవరంలోని కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సుమారు 35 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి నట్లు పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ ఆదేశాల మేరకు పరవాడ డి.ఎస్.పి యలమంచిలి సిఐ గఫూర్ ఆధ్వర్యంలో ఎస్సైలు పాపి నాయుడు, రూరల్ ఎస్సై సింహాచలం మునగపాక ఎస్సై సర్కిల్ పరిధిలో గల పోలీస్ సిబ్బందితో సంయుక్తంగా ఎర్రవరం గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సరైన దృక్పత్రాలు లేని 35 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ అధికారులు సంబంధిత గ్రామాలలో ప్రజలతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెడవరినున్న సందర్భంగా గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు అసాంఘిక కార్యక్రమాలు నియంత్రణకు అనుమానాస్పద వ్యక్తులు కదలికలు గుర్తించేందుకు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు రికార్డుల సక్రమంగా లేని వాహనాలను పరిశీలించి పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని రికార్డులు సక్రమంగా లేని వాహనాలు సీజ్ చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి..

### ఫిట్స్‌తో రోడ్డుపై పడిపోవడంతో స్థానికులు సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలోగా మృతి..



యలమంచిలి, మే 29, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలోని జాతీయ రహదారి పక్కన వాన స్టాండ్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు పక్కనే ఫిట్స్‌తో పడి పోవడంతో స్థానికులు వెంటనే అంబులెన్స్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రభుత్వాసుపత్రిలోని చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీ కరించారు. మృతి చెందిన వ్యక్తి సుమారు 50 నుండి 55 సం.లు మధ్య ఉంటుందని పట్టణ ఎస్సై పాపి నాయుడు తెలిపారు. మృతుడు నలుపు రంగు ప్యాంటు బూడిద రంగు గల హాఫ్ హాండ్స్ చొక్కా ధరించి ఉన్నాడని ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తుపట్టిన వారు యలమంచిలి పట్టణ పోలీసులు సంప్రదించవలసిందిగా కోరారు. గుర్తు తెలియని ఉద్దేహంగా కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు.

## గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం



యలమంచిలి, మే 29, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గల గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా బుధవారం తాతాజీ మాస్టారు విద్యార్థులను ఉద్దేశించి శాస్త్ర వేత్తలు గురించి వివరించారు. విద్యార్థులకు కథల్లో కథనాలు గురించి కూడా తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు ఎంతో అవసరమని శారీరక మానసిక ఉల్లాసంగా ఉంటారని ఫిజికల్ డైరెక్టర్ దుర్గారావు అన్నారు. అనంతరం విద్యార్థుల ఆటలు పోటీలను నిర్వహించారు. లైబ్రరీ ఆనంద్ ఆధ్వర్యంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు లైబ్రరియన్ ఆనంద్ తెలిపారు.

## కొక్కిరాపల్లి తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచిలి, మే 29, ప్రభాతవార్త

33/11కె.వి పెద్దపల్లి ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో గల 11కెవి కొక్కిరాపల్లి ఫీడర్ సంబంధించిన లైన్లు మెయింటినెన్స్ పనులు, చెట్టు కొమ్మలు తొలగించు పనులు నిమిత్తం గురువారం 30న ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు క్రింది గ్రామాలకు కరెంటు సప్లై నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ తెలిపారు. కొక్కిరాపల్లి, పెద్దపల్లి, రాంనగర్ వ్యవసాయ కనెక్షన్లు, ఎర్రవరం వ్యవసాయ కనెక్షన్లు, విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అవకాశం ఉన్నచోట ఉదయం 5గంటల నుండి 7గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 1గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా చేయబడును అని కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## ఏఎల్ పురం ఆర్‌ఎంపి క్లినిక్లపై వైద్యాధికారి హరి ప్రవీణ్ తనిఖీలు



గొలుగొండ, మే 29, ప్రభాతవార్త

కృష్ణాదేవి పేట పీహెచ్సీ పరిధిలో ఆర్‌ఎంపీ వైద్యులు నిర్వహిస్తున్న క్లినిక్కులపై వైద్యాధికారి డా.హరి ప్రవీణ్ తనిఖీలు నిర్వహించారు. ఇటీవలే అల్లూరి క్లినిక్ నోటీసులు ఇచ్చి సీజ్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. క్లినికల్ నిర్వహణ అర్హత, ప్రస్తుతం ఉన్న అనుమతులపై భారతీసి రికార్డులను తనిఖీ చేశారు. ఎంత మేరకు ఆర్.ఎం.పి వైద్యులు శిక్షణ పొందారు వారికి శాఖ మంజూరు చేసిన పత్రాలు వాటిలో నమోదు చేసిన వివరాల ప్రకారం క్లినిక్ లో వైద్యం అందించాలని సూచించారు. అలా కాకుండా పరి మితి మించి వైద్యం అందించిన, వ్యాధి నిర్ధారణకు తగిన ఆధా రాలు లేకపోయినా, నివారణకు సిఫార్సు చేసే మందుల వివ రాలను కూడా నమోదు చేయాలన్నారు. అలాగే ఏ ఎల్ పురం, పాత కృష్ణాదేవిపేటతోపాటు పరిసర గ్రామాల్లో ఉన్న క్లినికల్ అన్నింటికీ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని చట్టమైన చట్టపరమైన చర్యలతో పాటు ప్రభుత్వం నిబంధనలు ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ చర్యలు తప్పు అని హెచ్చరించారు.

### 132 కెవి విద్యుత్ లైన్ మరమత్తుతో..

## 31న మండలంలో విద్యుత్ సరఫరా అంతరాయం

గొలుగొండ, మే 29, ప్రభాతవార్త

132 కెవి విద్యుత్ లైన్లో తలెత్తిన సమస్యలను పరిష్కారం చేసేందుకు ఈ నెల 31న మండలానికి అందే 32/11 కె.వి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఇ రామకృష్ణారావు తెలిపారు. పాకిరేవు పేట, పెద్దాపురం లైన్‌లో ప్రధాన సమస్య ఏర్పడిందని ఆయన అన్నారు. దీంతో పెద్ద బొడ్డేపల్లి, గబాడ, ఏటిగైర్యం పేట, కృష్ణాదేవి పేట, గొలుగొండతో పాటు మరికొన్ని మండలాలకు విద్యుత్ సరఫరా నిలవడం జరుగుతుందని అన్నారు. మండలానికి సరఫరా అందించే విద్యుత్తు లైన్లో ఉదయం ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు ఈ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులతోపాటు, వ్యవసాయ రైతులు కూడా గమనించి సహకరించాలని కోరారు.

## రుతు శుభ్రతపై అవగాహన ర్యాలీ



సాలూరు, మే 29, ప్రభాతవార్త

ప్రపంచ రుతు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా సాలూరు ఐసిడిఎస్ అంగన్వాడీ ప్రాజెక్టు సూపర్వైజర్ భారతి, అద్యక్షురాలు బలగ రాధ ఆధ్వర్యంలో మహిళల రుతు పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం చేపట్టిన ఈ ర్యాలీలో ముందుగా మామిడిపల్లి బస్టాండ్ రోడ్డు నుంచి డబ్బివీధి మీదుగా వెళ్ళి మహిళలకు కిశోరబాలికలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 11 నుంచి 18 సంవత్సరాల కిశోర బాలికలు రక్తహీనతకు గురవుతున్నారన్నారు. ఎందుకంటే వారి నెలసరి రుతు పరిశుభ్రత లేకపోవడం అలాగే బాక్టీరియాకు గురికావడం కారణంగా రక్తహీనత వస్తుందన్నారు. వాటి నివారణకు ఐరన్ టాబ్లెట్లు వివిధ రకాలైన పండ్లు ఆకుకూరల ప్రతిరోజూ తీసుకోవాలని అంతేకాకుండా పరిశుభ్రత పాటించాలని పలు సూచనలు చేశారు. అంగన్వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలి..

రామభద్రపురం, మే 29, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రత్యేక అవసరాలు పిల్లల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా దివ్యాంగ తల్లిదండ్రులతో మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లల కోసం ప్రభుత్వ విద్యాబోధనలతో పాటు ట్రాన్స్ఫర్డ్, స్టయిఫండ్, రీడర్ అలవెన్స్, ఉపకార వేతనాలు, ఉచిత ఉపకరణాలైన వీల్ చైర్స్, ట్రైసైకిల్ వినికిడి యంత్రాలు అందజేయడం జరుగుతుందని ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో పది మార్కులకే పాస్ సౌకర్యం సహాయకులతో పరీక్ష రాసే అవకాశం కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ చింతల రాజేశ్వరి పాల్గొన్నారు.

## కౌంటింగ్‌కు ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

విజయనగరం, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి



ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. లెండి ఇంజనీరింగ్ కళాశాల, జెఎన్టియులోఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఆమె బుధవారం పరిశీలించారు. ప్రతీ నియోజకవర్గ లెక్కింపు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం ఓట్ల లెక్కింపునకు వేర్వేరుగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన టేబుళ్ళు, సిబ్బంది కూర్చొనే విధానం, ఏజెంట్లకు చేసిన ఏర్పాట్లు, ఆర్ఓలు, అబ్జర్వర్ల సిటింగ్ ఏర్పాట్లు, వివి ప్యాట్‌ల లెక్కింపు గదులు, ట్యాబ్యులేషన్, ఏన్‌కోర్, ఫలితాల రాసేందుకు బోర్డులు, లెక్కింపు కేంద్రాలకు చేరుకునేందుకు ఏర్పాటు చేసిన మార్గసూచికలు, బారికేడ్లను పరిశీలించారు. ఏజెంట్లు, సిబ్బంది వచ్చి వెళ్లేందుకు రెండు వేర్వేరు మార్గాలు ఉండాలని స్పష్టం చేశారు. తాగునీరు, టీ తదితర పానీయాలను లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతించేది లేదని, వాటికి గదులు బయట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఇవిఎంలను నేరుగా లెక్కింపు కేంద్రాలకు తీసుకొచ్చే మార్గాన్ని పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులకు సూచనలు చేస్తూ కలెక్టర్ పలు ఆదేశాలను జారీ చేశారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్.డి అనిత, ఆయా శాఖాధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం



గరుగుబిల్లి, మే 29, ప్రభాతవార్త

గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా చదడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు స్టోరీ టెల్లింగ్‌లో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రను విద్యార్థులకు చదివి వినిపించారు. అదేవిధంగా క్రీడా పోటీల్లో భాగంగా చదరంగం, క్యారమ్స్ తదితర ఆటల పోటీలను నిర్వహించామని శాఖా గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూధనరావు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి...



పార్వతీపురం, మే 29, ప్రభాతవార్త

జిల్లాలో బడిఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని కార్మికశాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి, సహాయ కమిషనర్ కె.రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర కార్మికశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు కార్మికశాఖ ఇతర ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా జిల్లాలో జూన్ 1వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు చైల్డ్ లేబర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాను బాలకార్మిక రహిత జిల్లాగా మార్చడమే కార్మికశాఖ ముఖ్య ఉద్దేశ్యమని కార్మికశాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి తెలిపారు.

## పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ



కురుపాం, మే 29, ప్రభాతవార్త

కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి కె.విజయగౌరి ఆధ్వర్యంలో ప్రపంచ రుతు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా కురుపాంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు, యుక్త వయస్సులో పిల్లల్లో వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అలాగే వీటి ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ భవాని, జానకి, గౌరమ్మ, విజయగౌరి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ బాలికల గురుకులాల్లో 54 సీట్లు భర్తీ



నెల్లిమర్ల, మే 29, ప్రభాతవార్త

జిల్లాలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో మిగులు సీట్ల భర్తీకి సంబంధించి నెల్లి మర్లలోని గురుకులంలో బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. గురుకులాల జిల్లా సమన్వయ అధికారి టి.పద్మజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లాలోని నెల్లిమర్ల, చీపురుపల్లి, వేపాడ, వియ్యం పేట, కొమరాడ, గరుగుబిల్లి ల్లోని బాలికల పాఠశాలల్లో మొత్తం 143 సీట్లు ఖాళీలు ఉండగా, వాటిలో ఎస్‌సి 38, ఎస్‌టి 1, బిసి 14, ఒసి 1 మొత్తం 54 సీట్లు భర్తీ చేసినట్లు నెల్లిమర్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.ఉషారాణి చెప్పారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో సమన్వయ అధికారిని పద్మజతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్ల కె.ఉషారాణి, టి.ఎం. ఫ్లోరెన్స్, టి.జయశ్రీ, ఎ.రాణిశ్రీ, టి.రామదాసు, ఎల్.పద్మావతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థం హుండీ ఆదాయం రూ.27.36 లక్షలు

నెల్లిమర్ల, మే 29, ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామ స్వామి వారి దేవస్థానంలో బుధవారం హుండీల లెక్కింపు జరిగింది. హుం డీల ద్వారా 27 లక్షల 36వేల 578 రూపా యిలు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఇజ్జు రోతు శ్రీనివాసరావు చెప్పారు. మార్చి 11 నుంచి మే 28 వరకు ఈ ఆదాయం లభించినట్లు ఆయన తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయ శాఖ ఇనస్పెక్టర్ పివి లక్ష్మి పర్యవేక్షణాధికారిగా వ్యవహరించారు. విశాఖకు చెందిన శ్రీవారి సేవా సంఘం మహిళా భక్తులు లెక్కింపు నకు ఉచిత రీతిన సహకరించారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యంతో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు




పాచిపెంట, మే 29, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట పోలీస్‌స్టేషన్ ఎదురుగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒడిసా రాష్ట్రం నుంచి ద్విచక్ర వాహనంతో 12 కింగ్ ఫిషర్ బీరు సీసాలు, మూడు బ్రాందీ బాటిళ్లను రవాణా చేస్తుండగా ఎస్.ఐ నారాయణరావు పట్టుకున్నట్లు విలేర్లకు తెలిపారు. మద్యం అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులు మండలం గుమ్మడగుడ పంచాయతీకి చెందిన వ్యక్తులని ఆయన తెలిపారు. మద్యం అక్రమ రవాణా చేసిన పాల్పడిన ఎంతటి వారైనా విడిచిపెట్టిది లేదని చట్టరీత్యా వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి, గుట్కా, ఖైనీ, నాటుసారా తదితర మత్తు పదార్థాలు అక్రమ రవాణా పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ హెచ్చరించారు.

## ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నూతన కౌన్సిల్ సమావేశం

బొబ్బిలి, మే 29, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నూతన కౌన్సిల్ సమావేశం, రాష్ట్ర కార్యవర్గంలో విజయనగరం జిల్లాశాఖ బొబ్బిలి మండలం నుంచి మడక బల రాంనాయుడు, దాసరి వెంకటనాయుడు రాష్ట్ర కార్యనిర్వహణ సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికావడం ఎపిటిఎఫ్ మండలశాఖ అధ్యక్ష, ప్రదన కార్యదర్శి శీర సన్యాసినాయుడు, బి సుధాకర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ పటష్టతకు కృషి చేస్తామన్నారు.

## జానపద సాంస్కృతిక కార్యక్రమాలకు గౌరునాయుడుకి ఆహ్వానం

లక్కవరపుకోట, మే 29, ప్రభాతవార్త



మండలలోని కిత్తన్నపేట గ్రామానికి చెందిన యుఏవ సాహితీవేత్త, రచయిత రాచకొండ నరసింహశర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కిలారి గౌరీనాయుడుకి జానపద సాంస్కృతిక సంబరాలకి ఆహ్వానం లభించింది. ఈ నెల 30వ తేదీన గుంటూరులో వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గౌరినాయుడు తెలిపారు.

## పలు వీధుల్లో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు



పాచిపెంట, మే 29, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట పలు వీధుల్లో బుధవారం సాలూరు రూరల్ సిఐ బాలకృష్ణ, స్థానిక ఎస్.ఐ నారాయణరావు వాహనాలను తనిఖీ చేసి వాహనం ధృవ పత్రాలను పరిశీలించారు. ధృవపత్రాలు సరిగా లేకపోతే వెంటనే అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

## కొనసాగుతున్న కార్డన్ సెర్చ్



రాజాం, మే 29, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపిక పటేల్ ఆదేశాల మేరకు రాజాం పట్టణంలో సంత మార్కెట్ దగ్గరలో ఉన్న మల్లికార్జున కాలనీలో స్థానిక సీఐ దాడి మోహనరావు ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తారసపడినా పోలీసులకు సమాచారం అందించగలరని స్థానికులను కోరారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వాహనాలకు సంబంధించిన సరైన ధృవపత్రాలు లేని 43 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రాజాం పట్టణంలో సుమారుగా 78 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో స్థానిక సిఐ మోహనరావుతో పాటు రేగిడి ఆముదాలవలస ఎస్సై, ఎఎస్సైలు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంతబొమ్మాళి ఎంపీపీ ప్రతినిధి

సంతబొమ్మాళి, మే 29, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు గుండెపోటుతో అస్వస్థతకు గురై శ్రీకాకుళం మెడికవర్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో చురుకుగా పాల్గొన్న అప్పారావుకు రెండు రోజులు క్రితం గుండెపోటు వచ్చింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెలీల్సీ దువ్వాడ శ్రీనివాస్ బుధవారం ఆసుపత్రికి వెళ్లి ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు దంపతులకు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ పార్టీ తరపున తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయనతో పాటు పీఎసిఎస్ అధ్యక్షులు కిల్లి జగన్నాయకులు (గోవింద్), మండల వైసీపీ అధ్యక్షులు కోత సతీష్, ఆర్.హెచ్.పురం ఎంపీటీసీ సవర రాజు, టెక్కలి ఎంపీపీ ప్రతినిధి జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ ఆట్ల రాహుల్‌కుమార్ తదితరులు పరామర్శించారు. టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి ఫోన్‌లో మాట్లాడి అప్పారావు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలి : డీఈఓ

వీరఘట్టం, మే 29, ప్రభాతవార్త



రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులందరికీ సరైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ భోజన పథకం సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వంట నిర్వాహకులకు జరిగిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు సరైన పోషకాహారం అందించడంలో వంట నిర్వాహకులు అశ్రద్ధ వహిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. గతంలా కాకుండా నేడు నాణ్యమైన వంటలు విద్యార్థులకు అందించాలని ఆమె అన్నారు. ఇంతకు ముందులా కాకుండా ప్రభుత్వ ఆదేశ్యాల మేరకు సరైన పోషకాహారాన్ని ఏ విధంగా వండాలి, రుచికరంగా ఉండాలంటే ఎలా చేయాలి, ఎటువంటి మెలకవలు పాటించాలి, పోషకాహారం ఎలా వస్తుంది అనే అంశాలపై జిల్లా నుంచి విచ్చేసిన వై.శంతకుమారి శిక్షణను వంట నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎండిఎం ఎడిపి దామోదరరావు, జిల్లా కోఆర్డినేటర్ జి.సుగుణనాయుడుతో పాటు ఎంఆర్‌సి సిబ్బంది సిఆర్‌ఎంటిలు వంట నిర్వాహకులు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఎబిఎంకు ఘన సన్మానం



ఇచ్ఛాపురం, మే 29, ప్రభాతవార్త

స్థానిక ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్‌లో ఏఏఓగా పని చేస్తున్న కాళ్ల జగదీష్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్‌గా పదోన్నతి పొందారు. ఆయనను కర్ణాటక రాయచూర్ డివిజన్ హుమ్నాబాద్ శాటిలైట్ బ్రాంచ్‌కు బ్రాంచ్ మేనేజర్‌గా బదిలీ చేశారు. ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఎంఎస్ఆర్ మూర్తి, డెవలప్‌మెంట్ ఆఫీసర్ వాసు, ఏజెంట్ యూనియన్ నాయకులు బోర చిన్నారావు రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు.

## వెంకటేశ్వర బృందానికి అవార్డుల పంట

ఇచ్ఛాపురం, మే 29, ప్రభాతవార్త



స్థానిక వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ కళాకారులకు హైదరాబాద్ శిఖరం ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ 101వ జయంతి పురస్కరించుకుని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆవరణలో స్వర్ణనంది అవార్డులను అందజేశారు. అధ్యక్షులు చిన్నా గురుస్వామి, డాన్స్ మాస్టర్ శృతిపట్నాయక్, దట్టి కావ్య, నీలాపు శైలు, శిల్ల పూజశ్రీ, చాట్ల విజయలక్ష్మి, శ్వేతారాణిలకు అవార్డులను అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, మాజీ మంత్రి వేణుగోపాలాచారి చేతుల మీదుగా వీటిని అందజేశారు.

# శ్రీకాకుళం వార్త



## అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం



ఆముదాలవలస, మే 29, ప్రభాతవార్త

ఇటీవల ఆముదాలవలస నియోజకవర్గం బూర్జ మండలంలోని లక్కవురం గ్రామానికి చెందిన రేగాన ఆనందరావు పూరిల్లు అగ్నిప్రమాదం జరగడంతో పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు స్థానిక జనసేన శ్రేణులతో కలిసి బాధితులను కలిసి పరామర్శించారు. ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడు ఆనందరావు మరియు భార్య లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదం కారణంగా ఇంటిలోని ఆరు తులాల బంగారం, 40వేల రూపాయల నగదు అగ్నికి ఆహుతయ్యాయని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అనంతరం తక్షణ సాయం కింద నిత్యావసర సరుకులను అందించి, జనసేన పార్టీ తరపున అన్ని విధాల అండగా ఉంటామని, అలాగే ఆ కుటుంబానికి స్థానిక జనసేన నాయకులు అండగా నిలబడాలని సూచించారు. పరామర్శించిన వారిలో మండల ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, తోట అప్పలరాజు, కేత సాయికుమార్, మన్మథరావు, మణికంఠ, లోకేష్, మహేష్, ఏనుగుతల రాంబాబు, రామకృష్ణ ఉన్నారు.

## మోడల్ స్కూల్లో 1 నుంచి 6వ తరగతి ప్రవేశాలు

కంచిలి, మే 29, ప్రభాతవార్త

మండలం మఠంసరియాపల్లి మోడల్ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంనకు గాను 6వ తరగతిలో ప్రవేశాలు జరుగుతున్నట్లు మోడల్ పాఠశాల హెచ్‌ఎం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతికి ఎంపికైన విద్యార్థుల జాబితా నోటీస్ బోర్డులో ఉంచినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికేట్, కుల ధృవీకరణపత్రం, తల్లిదండ్రుల ఆధార్‌కార్డులు, రికార్డు షీట్ తదితర ధృవపత్రాలతో ఈ నెల 30 నుంచి జూన్ 3 లోపల హాజరు కావాలని తెలిపారు.



## అమ్మవారు ఆలయ ప్రతిష్ట

కంచిలి, మే 29, ప్రభాతవార్త

కంచిలి మండలం కాళింగ శాసనం గ్రామంలో శ్రీశ్రీశ్రీ చింతామణి అమ్మవారు నూతన ఆలయ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు సాహుకారి సోమేశ్వరరావు, మునకాల కృష్ణమూర్తి, ఎల్ఐసి వసంతరావు, లోకనాథం, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## రైతులకు భూసార పరీక్షలపై అవగాహన సదస్సు

ఆముదాలవలస, మే 29, ప్రభాతవార్త



కృషి విజ్ఞాన కేంద్రం మరియు రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆముదాలవలస మండలం నిమ్మతొర్లాడ గ్రామంలో రైతులకు భూసార పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అనూష మాట్లాడుతూ భూసార పరీక్షలు ఆవశ్యకత గురించి తెలిపారు. అలాగే భూసార పరీక్షలు చేసుకోవడం వలన పెట్టుబడులు ఎలా తగ్గించుకోవచ్చు అని వివరించారు. భూసార పరీక్షలకు మట్టి నమూనాలు ఎలాగ తీసుకోవాలో తెలిపారు. అలాగే పచ్చిరొట్ట ఎరువులు గురించి వాటి ఉపయోగాలు గురించి భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు ఏ విధంగా వేసుకోవాలో తెలియజేశారు. రిలయన్స్ ఫౌండేషన్ తమ ఖర్చులతో ఈ గ్రామంలో ఉచితంగా భూసార పరీక్షలు చేసి రైతులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం నుంచి కిషోర్ మరియు రైతులు కృష్ణారావు, మధు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

## వారానికి వందిస్తేనే రోజుకు రూ.250 వేతనం

### వేతన దారులకు తేల్చి చెబుతున్న సాంకేతిక సహాయకులు

కోటబొమ్మాళి, మే 29, ప్రభాతవార్త

ఒక్కో వేతనదారుడు వారికి రూ.100లు ఇస్తేనే మీకు రోజుకు రూ.250లు చొప్పున వారానికి రూ.1500లు వేయడం జరుగుతుందని లేకుంటే మీరు ఎంత పని చేసినా మీకు రోజుకు రూ.150 నుంచి రూ.180లు మధ్య వేయడం జరుగుతుందని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సాంకేతిక సహాయకులు తమ వద్ద తేల్చి చెబుతున్నారని కోటబొమ్మాళి మండలంలో పలు పంచాయతీలకు చెందిన వేతనదారులు వాపోతున్నారు. ఉపాధిహామీ అధికారులు, సిబ్బంది పని ప్రదేశంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న టెంట్లు కానీ, మంచినీరు కానీ, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు గాని, ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయకపోయినా, ఎండలో మేము పని చేస్తున్నామని, గతంలో తమ గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించిన ఉపాధిహామీ పీడీ వేతనదారులు మేము చెప్పిన సమయపాలన పాటించి పని చేస్తే రోజుకు రూ.250లు పైన వేతనం అందజేయడం జరుగుతుందని, రోజు రెరండు పూటలా సమయానికి వచ్చి పని చేయాలని తమకు చెప్పారని, ఇప్పుడు టెక్నికల్ అసిస్టెంట్‌లకు వారానికి రూ.100లు ఇస్తేనే మీరు రోజుకు రూ.250లు వేయడం జరుగుతుందని, మీరు ఇచ్చిన డబ్బులు ఉపాధిహామీ ఏపీఓతో పాటు ఆపై వారికి ఇవ్వాలని ఇలా మీరు ఇస్తేనే మీరు ఫుల్ అమౌంట్ వేయడం జరుగుతుందని, లేకుంటే రూ.150కు మించి వేయలేమని చెప్పడం దారుణంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇలా లేదని ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున ఏ ప్రజాప్రతినిధులు తమకు ఏమి చేయలేరని ఇలాంటి సమయంలో వేతనదారులు వద్ద నుంచి దోచుకోవాలని వారు చూస్తున్నారని పలువురు వేతనదారులు విలపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు ప్రభుత్వం నిర్దేశించిన వేతనం రోజుకు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని వేతనదారులు కోరుతున్నారు.



## చెట్టుపై నుంచి జారిపడి వ్యక్తి మృతి

వీరఘట్టం, మే 29, ప్రభాతవార్త

మండలంలోని కంబర గ్రామానికి చెందిన రెడ్డి మహేష్ (34) అనే వ్యక్తి బుధవారం మామిడి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం తెలిసిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన సంఘటనపై ఆరా తీశారు. ఈ మేరకు మృతుని భార్య సరస్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. మహేష్‌కు భార్యతో పాటు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## నౌపడ పీహెచ్‌సీలో గర్భిణి ప్రసవ వేదన

### వైద్యాధికారులు లేక తప్పని ఇబ్బందులు -108 వాహనంలో గర్భిణికి టెక్కలి తరలింపు

సంతబొమ్మాళి, మే 29, ప్రభాతవార్త



ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని ఉన్నత అధికారులు పదే పదే చెబుతుంటారు. అయితే అది అమలు జరుగుతుందా అంటే ఆ సంగతి ఆలోచించే వారే కరువు. ఉన్నతాధి కారులు చెప్పిన మాటలు వరకే పరిమితం తప్పా ఎక్కడా కూడా జరగడం లేదని బహిరంగ విమర్శలు ఉండనే ఉన్నాయి. పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలను జాలి చూపకుండా వాళ్లని రిఫర్ చేస్తున్నారు. బుధవారం నౌపడ పిహెచ్‌సిలో జరిగిన సంఘటన అందుకు ఉదాహరణ. దుక్క చిన్నమ్మి అనే గర్భిణీ పురిటి నొప్పులతో నౌపడ ప్రభుత్వ ఆసుపత్రికి సాయంత్రం 4.30కు వచ్చారు. అయితే ఆసుపత్రిలో ఆశ కార్యకర్త తప్పా వేరే వైద్య సిబ్బంది లేకపోవడం విశేషం. కనీసం రిఫరల్ చేయడానికి కూడా వైద్య సిబ్బంది లేకపోవడంతో గర్భిణీ బంధువులు సిబ్బంది పనితీరుపై మండిపడ్డారు. ఏ రాత్రయినా ప్రసవానికి ప్రభుత్వ ఆసుపత్రికే రావాలని సూచించిన వైద్య సిబ్బంది పట్టపగలే వస్తే చుక్కలు చూపిస్తున్నారని, ఒకపక్క నొప్పులు మరొకపక్క రక్తస్రావం జరుగుతుందని ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యాధికారిణిలు, స్టాఫ్ నర్సులు, ఎఎన్‌ఎంలు అందుబాటులో లేకపోగా ఫోన్‌లో టెక్కలికి రిఫర్ చేయమని సలహాలు ఇవ్వడం విశేషం. నొప్పులు రక్తస్రావంతో 45 నిమిషాలు ఆసుపత్రిలో ఉన్న గర్భిణీకి ఆశ కార్యకర్త 108 వాహణంలో టెక్కలి జిల్లా ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. పిహెచ్‌సి నుంచి జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసినప్పుడు కనీసం ఐవి కేన్నుల పెట్టి సెలైన్ పెట్టాల్సినప్పటికి అవి ఏవి చేయకుండానే 108 వాహణం ఎక్కించి తీసుకెళ్లారు. నౌపడ ఆసుపత్రిలో డాక్టర్లు ఉన్నప్పటికీ ఓపీలు చూడడం లేదని ఫ్యామిలీ ప్లానింగ్‌లు కూడా జరగడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటువంటి సంఘటనలు జరిగితే ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం ఎలా ఉంటుంది. ఉన్నతాధికారులు ఇటువంటి సంఘటనలపై తీవ్రంగా స్పందించాల్సి ఉంది. ఈ సంఘటనపై వివరణకు డిఆర్‌హెచ్‌ఓకు పలుమార్లు ఫోన్‌లో సంప్రదించినప్పటికీ ఆమె స్పందించలేదు.

30-5pg10.qxd:30-5pg10.qxd 1/1/02 5:47 AM Page 1



# టీమిండియాకు బిగ్ షాక్



## నార్వే చెస్ ఓపెన్ టోర్నీలో హాంపీ శుభారంభం

**ఢిల్లీ:** నార్వే చెస్ మహిళల ఓపెన్ టోర్నీలో భారత్ చెస్ స్టార్, ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి కోనే హంపి శుభారంభం చేసింది. నార్వేలోని స్టావెంజర్‌లో జరిగిన ఈ టోర్నీలో స్వీడన్‌కు చెందిన పియా క్రామ్లింగ్‌తో జరిగి తొలి రౌండ్‌లో ప్రపంచ ఐదో ర్యాంకర్ హంపి అర్మగెడాన్ గేమ్‌లో గెలిచింది. ఈ టోర్నీ నిబంధనల ప్రకారం ముందుగా క్లాసికల్ ఫార్మాట్‌లో గేమ జరుగుతుంది. ఒక వేళ గేమ్ డ్రా అయితే ఫలితం తేలడానికి అర్మగెడాన్ గేమ్‌ను నిర్వహిస్తారు. అర్మగెడాన్ గేమల్‌లో తెల్ల పావులతో ఆ డే వారకిఇ 10 నిముషాలు, నల్ల పావులతో ఆడే వారికి 7 నిముషాలు కేటాయిస్తారు. అర్మగెడాన్ గేమ్‌లో తెల్ల పావులతో ఆడే ప్లేయర్ నెగ్గని పక్షంలో నల్ల పావులతో ఆడిన ప్లేయర్ గేమ్‌ను డ్రా చేసుకుంటే దానిని విజయంగా పరిగణిస్తారు.

హంపి, పియా క్రామ్లింగ్ క్లాసికల్ గేమ్ 37 ఎత్తుల్లో డ్రా కాగా, ఫలితం తేలడానికి అర్మగెడాన్ గేమ్ నిర్వహించారు. ఇందులో నల్ల పావులతో ఆడిన హంపి 51 ఎత్తుల్లో గేమ్‌ను గ్రా చేసుకోవడంతో ఆమెను విజేతగా ప్రకటించారు. భారత్‌కే చెందిన వైశాలి తొలి రౌండ్ క్లాసికల్ గేమ్‌లో 43 ఎత్తుల్లో చైనాకు చెందిన వెన్‌జున్ జు చేతిలో ఓడిపోయింది. ఇదే టోర్నీ పురుషుల విభాగంలో భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద అర్మగెడాన్ గేమ్‌లో తెల్ల పావులతో ఆడుతూ 38 ఎత్తుల్లో ఫ్రాన్స్‌కు చెందిన ఫిరూజాపై గెలిచాడు. వీరిద్దరి మధ్య క్లాసికల్ గేమ్ 44 ఎత్తుల్లో డ్రా అయింది.

## కోహ్లీకి స్వల్ప గాయం!

## టి 20 వరల్డ్ కప్ బంగ్లాతో వార్మప్‌కు డుమ్మా?



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ కోసం టీమిండియా తొలి బ్యాచ్ అమెరికాలో ఇప్పటికే ల్యాండ్ అయింది. తొలి బ్యాచ్‌లో రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్, జిస్ప్రిత్ బుమ్రా, రిషబ్ పంత్, సూర్యకుమార్ యాదవ్ తదితర ఆటగాళ్లు న్యూయార్క్‌లో అడుగు పెట్టారు. రెండో బ్యాచ్‌లో కూడా విరాట్ కోహ్లీ వెళ్లక పోవడం అభిమానులను కలవరానికి గురి చేస్తోంది. ఈ రెండు బ్యాచ్‌ల్లో విరాట్ కోహ్లీ మాత్రం అమెరికాకు వెళ్లకపోవడంపై పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. దీంతో బంగ్లాదేశ్‌తో జరిగే వార్మప్ మ్యాచ్‌లో కోహ్లీ అందుబాటులో ఉండకపోవచ్చని తెలుస్తోంది. 2024 టీ 20 ప్రపంచ కప్‌కు ముందు జూన్ 1న టీమిండియా ఏకైక వార్మప్ మ్యాచ్ ఆడనుంది. అయితే అతడు ఈ నెల 30న న్యూయార్క్‌కు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. అందుకే వార్మప్ మ్యాచ్‌లో కోహ్లీ ఆడే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. కానీ జూన్ 5వ తేదీన ఐర్లాండ్‌తో జరుగుతున్న వరల్డ్ కప్ మ్యాచ్‌లో పాల్గొనున్నాడు. వాస్తవానికి కోహ్లీ తొలి బ్యాచ్‌లో అమెరికాకు వెళ్లాల్సి ఉంది. అయితే కాస్త ఆలస్యంగా జట్టులోకి వస్తున్నట్లు సమాచారం. ఇండియన్ ప్రీమియర్‌లీగ్ 2024 ఎలిమినేటర్ మ్యాచ్ నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు నిష్క్రమించిన తర్వాత కోహ్లీ చిన్న గాయంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అందుకే తన విరామ సమయాన్ని పొడిగించాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డును అతడు కోరాడు. క్రికెట్ బోర్డు కూడా అందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. వీలైనంత త్వరగా కోహ్లీ టీమిండియాలో కలవనున్నాడు. ఇందులో భాగంగానే అతి వీసా అపాయింట్‌మెంట్ తేదీని కూడా పొడిగించారని బోర్డు తెలిపింది. ఈ నెల 30వ తేదీ తర్వాత అతడు న్యూయార్క్ బయలుదేరే అవకాశాలు ఉన్నాయి. ఈ లెక్కన బంగ్లాదేశ్‌తో జరిగే వార్మప్ మ్యాచ్‌లో కోహ్లీ అందుబాటులో ఉండకపోవచ్చని తెలుస్తోంది. అయితే జూన్ 5న ఐర్లాండ్‌తో జరుగుతున్న టీ 20 వరల్డ్ కప్‌కు సంబంధించి భారత్ తన తొలి మ్యాచ్ ఐర్లాండ్‌తో ఆడనుంది. దీంతో ఈ మ్యాచ్‌లో కోహ్లీ పాల్గొంటాడని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అధికారవర్గాలు చెబుతున్నాయి.

## వరల్డ్ కప్ వార్మప్ మ్యాచ్‌లో లంక ఔట్

### నెదర్లాండ్స్ చేతిలో పరాభవం

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌కు ముందు శ్రీలంక క్రికెట్ జట్టుకు భారీ షాక్ తగిలింది. ఈ వర్డ్ కప్-2024 వార్మప్ మ్యాచ్‌లో పసికూన నెదర్లాండ్స్ చేతిలో చిత్తుగా ఓటమి పాలైంది. ఫ్లోరిడాలో జరిగిన ఈ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ 20 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ మైఖేల్ లెవిట్ 28 బంతుల్లో 55 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్‌తో విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. లెవిట్‌తో పాటు, తేజ నిడమనూరు 27 పరుగులు, కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ 12 బంతుల్లో 27 పరుగులతో నాట్‌గా నిలిచి సత్తా చాటారు. శ్రీలంక బౌలర్లలో దిల్షన్ మధుషంక (4-0-39-2)తో రాణించగా, నువాన్ తుషార, దునిత్ వెల్లలగే, ఏంజెలో మాథ్యూస్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం 182 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన లంక ఆదిలోనే తడబడింది. ఆ జట్టు పవర్ ప్లేలో 4 వికెట్లు కోల్పోయి కేవలం 30 పరుగులు మాత్రమే చేసింది. ఆ తర్వాత కూడా లంక బ్యాటర్లు లయను అందుకోలేకపోయారు. ఏ దశలో గెలుపు దిశగా సాగ లేకపోయారు. 18.5 ఓవర్లలో 161 పరుగుల వద్ద లంక ఇన్నింగ్స్ ముగించింది. ఫలితంగా నెదర్లాండ్స్ సంచన విజయం నమోదు చేసింది. లంక ఇన్నింగ్స్ చివర్లో కెప్టెన్ హసరంగ బ్యాట్ ఝుళిపించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. హసరంగ 15 బంతుల్లో 43 పరుగులు, 5 వరుస సిక్సలు సాధించాడు. లంక ఇన్నింగ్స్‌లో హసరంగతో పాటు, ధనుంజయ డిసిల్వ 31 పరుగులు, ధసున్ షనక 35 తో నాటౌట్‌గా ఓ మోస్తరు స్కోర్లు చేశారు. ఆర్యన్ దత్ 3 వికెట్లు తీసి లంకను దెబ్బకొట్టగా,



కైల్ క్లెయిన్ 2, లోగాన్ వాన్ బీక్ ఓ వికెట్ పడగొట్టారు. కాగా నెదర్లాండ్స్ తమ రెండో వార్మప్ మ్యాచ్‌ను ఈ నెల 31న ఆడనుంది. ఫ్లోరిడాలో జరిగే ఈ మ్యాచ్‌లో లంకేయులు ఐర్లాండ్‌తో తలపడనున్నారు. ప్రంచ కప్‌లో శ్రీలంక, నెదర్లాండ్స్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ రెండు జట్లు గ్రూప్ డిలో పోటీపడతాయి.




## ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నీస్‌లో సబలెంకా బోణీ

**ఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్, ప్రపంచ రెండో ర్యాంకర్ సబలెంకా గెలుపు బోణీ కొట్టింది. పారిస్‌లో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో రెండో సీడ్ బెలారస్‌కు చెందిన సబలెంకా 6-1, 6-2తో రష్యాకు చెందిన ఇరీకా ఆంద్రీవాపై అలవోకగా విజయం సాధించింది. 68 నిముషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో సబలెంకా ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసింది. 27 విన్నర్స్ కొట్టిన సబలెంకా నెట్ వద్ద 11 పాయింట్లు సాధించింది. ఏడోసారి ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆడుతున్న ఈ బెలారస్ స్టార్ గత ఏడాది తొలిసారి సెమీఫైనల్‌కు చేరింది. మరోవైపు ప్రపంచ ఏడో ర్యాంకర్, ఆరో సీడ్ గ్రీస్‌కు చెందిన మరియా సాకరి వరుసగా రెండో ఏడాది ఈ టోర్నీలో తొలి రౌండ్ అడ్డంకిని దాటలేకపోయింది. సాకరి 6-3, 4-6, 3-6తో ఫ్రాన్స్‌కు చెందిన వర్వారా గ్రెచెవా చేతిలో ఓడిపోయింది.



## పాకిస్థాన్, ఇంగ్లండ్ టి 20 మ్యాచ్ రద్దు

**ఢిల్లీ:** వర్షం కారణంగా పాకిస్థాన్, ఇంగ్లండ్ మధ్య జరగాల్సిన టీ 20 మ్యాచ్ పూర్తిగా రద్దయింది. కార్డిఫ్ వేదికగా జరగాల్సిన ఈ మ్యాచ్ ఎడతెరిపి లేని వర్షం కారణంగా టాస్ కూడా సాధ్యపడ లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ఈ మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైరులన ప్రకటించారు. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షం కారణంగానే పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. నాలుగో టీ 20 ఓవల్ వేదికగా ఈ నెల 30న జరగనుంది. ఈ సిరీస్‌లో జరిగిన రెండో టీ 20 ఏకైక మ్యాచ్ లో ఇంగ్లండ్ 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జోస్ బట్లర్ 84 పరుగులతో రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. షాహీన్ అఫ్రిఇ 3, ఇమాద్ వసీం, హారీస్ రౌఫ్ తలో వికెట్ పడగొట్టారు. 184 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాక్ ఇంగ్లండ్ బౌలర్లు మూకమ్మడిగా రాణించడంతో 19.2 ఓర్లలో 160 పరుగలకు చాప చుట్టేసింది. రీస్ టాప్లే 3 పరుగులు, మోయిన్ అలీ, జోఫ్రా అర్చర్ చెరో 2 వికెట్లు, క్రీస్, జోర్డన్, అదిల్ రషీద్, లివింగ్ స్టోన్ తలో వికెట్ పగొట్టారు. ఈ సిరీస్ ముగిసిన వెంటనే పాకిస్థాన్, ఇంగ్లండ్ జట్లు టీ 20 వరల్డ్ కప్-2024 ఆడేందుకు బయల్దేరతాయి. ప్రపంచ కప్‌లో ఇంగ్లండ్ తమ తొలి మ్యాచ్‌ను జూన్ 4న స్కాట్లాండ్‌తోను, పాకిస్థాన్ తమ తొలి మ్యాచ్‌ను అనే నెల 6న యూఎస్‌తో ఆడనున్నాయి.

# వాణిజ్యం

## రష్యా కంపెనీతో రిలయన్స్ ఒప్పందం..

**ముంబై, మే 29:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆయిల్ రిఫైనింగ్ కాంప్లెక్స్ ఆపరేటర్‌గా ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ రష్యాకు చెందిన రోస్‌నెఫ్ట్ తో ఒప్పందం కుదుర్చుకుంది. నెలకు కనీసం 3 మిలియన్ బ్యారెళ్ల చమురును రష్యా కరెన్సీ రుబెళ్లలో కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ డీల్ ఒక యేడాది పాటు కొనసాగుతుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. రోస్‌నెఫ్ట్ తో కుదిరిన ఈ డీల్ వల్ల రిలయన్స్ రాయితీ ధరలకే చమురు పొందనుంది. చమురు ఉత్పత్తిదారుల ఒపెక్ ప్లస్ కూటమి జూన్ తర్వాత స్వచ్ఛందంగా క్రూడాయిల్ సరఫరాలో కోతలు విధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పెట్రోలియం ఎగుమతి చేసే దేశాల సంస్థ (ఒపెక్), రష్యాతో సహా మిత్రదేశాలతో కూడిన ఒపెక్ ప్లస్ కూటమి జూన్ 2న జరిగే ఆన్‌లైన్ సమావేశంలో చమురు కోతలపై చర్చించనుంది. ఈ నేపథ్యంలో రిలయన్స్ ఈ డీల్ కుదుర్చుకోవడం పట్ల మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య అనిశ్చితులు తీవ్రరూపం దాల్చిన సమయంలో వెస్ట్రన్ దేశాలు, అమెరికా రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధించింది. దాంతో రష్యా తక్కువ ధరకే భారత్ వంటి దేశాలకు చమురు అమ్మడం ప్రారంభించింది. అందులో భాగంగానే రిలయన్స్ వంటి భారత ప్రైవేట్ చమురు కంపెనీలు ఆ దేశం నుంచి క్రూడాయిల్ కొనుగోలు చేస్తున్నాయి. ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద చమురు దిగుమతి దారుగా ఉంది.



## నష్టాలను వీడని స్టాక్ సూచీలు..


**ముంబై, మే 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం, ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగడం వంటి కారణాలతో సూచీలు వరుసగా నాలుగో రోజూ నష్టపోయాయి. హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలను ఒత్తిడికి గురిచేశాయి. సెన్సెక్స్ ఉదయం 74,828.94 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 74,454.55-74,986.22 పాయింట్ల మధ్య చలించిన సూచీ, చివరికి 667.55 పాయింట్లునష్టపోయి 74,502.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 184.20 పాయింట్ల నష్టంతో 22,703.95 పాయింట్ల వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే



ఇండియా, సన్‌ఫార్మా, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 84.94 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 2,368 వద్ద కొనసాగింది.

## పాక్ జిడిపి కంటే ఎల్ఐసి టర్నోవర్ ఎక్కువే!

**న్యూఢిల్లీ, మే 29:** బీమా అనగానే గుర్తొచ్చేది ప్రభుత్వ రంగానికి చెందిన ఎల్ఐసినే. జీవిత బీమా రంగంలో తనదైన ముద్ర వేసుకుని అతిపెద్ద బీమా సంస్థగా అగ్రస్థానంలో కొనసాగుతోంది. అలాంటి ఈ కంపెనీ తాజాగా ఓ మైలు రాయిని అందుకుంది. సంస్థ పరిధిలోని ఆస్తుల విలువ రూ.50 లక్షల కోట్లు దాటింది. ఈ మొత్తం పొరుగున ఉన్న పాకిస్థాన్ జిడిపి కంటే ఇది రెండు రెట్లు అధికం. మార్చితో ముగిసిన త్రైమాసికానికి వెల్లడించిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. గతేడాది సంస్థ ఎయుఎం రూ.43,97,205 కోట్లుగా ఉండగా, యేడాదిలో ఈ మొత్తం 16.48 శాతం పెరిగి రూ.51,21,8867 కోట్లకు చేరింది. డాలర్లలో చెప్పాలంటే 616 బిలియన్ డాలర్లు. అదే సమయంలో పాక్ జిడిపి విలువ కేవలం 338.24 బిలియన్ డాలర్లు మాత్రమే. అంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కంటే మన ఎల్ఐసి నిర్వహణలోని ఆస్తుల విలువే దాదాపు రెండింతలు ఉందన్నమాట. దేశంలో రాజకీయ అనిశ్చిత పరిస్థితుల కారణంగా పాక్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుదేలైంది. ఓ వైపు ప్రపంచ ఆర్థికంలో భారత్ తన సత్తా చాటుతుంటే, పాక్ మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి రోజులు నెట్టుకొస్తోంది. రుణాల తిరిగిత చెల్లించే విషయంలో ఆ దేశ పరిస్థితి అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ తాజాగా ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశ అవసరాలు తీరాలంటే రాబోయే ఐదేళ్లకు సుమారు 123 బిలియన్ డాలర్లు కావాలని ఐఎంఎఫ్ అంచనా కట్టింది. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసి రూ.40,676 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ప్రీమియం వసూళ్ల ద్వారా వచ్చే ఆదాయం రూ.4,75,070 కోట్లుగా ఉంది. గడచిన యేడాదిలో పాలసీ హోల్డర్లందరికీ 52,955.87 కోట్ల బోనస్ ఇచ్చింది. జీవిత బీమారంగంలో 59 శాతం వాటాతో అగ్రస్థానంలో కొనసాగుతున్న ఎల్ఐసి. అటు ఆరోగ్య బీమా రంగంలోకి అడుగుపెట్టాలని చూస్తోంది. దేశీయ స్టాక్ మార్కెట్లో మార్కెట్ విలువ పరంగా ఏడో అతిపెద్ద స్టాక్‌గా ఉంది. దీని విలువ రూ.6.64లక్షల కోట్లుగా ఉంది. బుధవారం ఎల్ఐసి షేరు స్వల్ప నష్టంతో 1006 వద్ద ట్రేడయింది.



## ఓపెన్‌ఏఐ సిఇఒ సంపద సగానికిపైగా దాతృత్వానికే..

**వాషింగ్టన్, మే 29:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంస్థ ఓపెన్‌ఏఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ గొప్ప మనసును చాటుకున్నారు. తాజాగా బిలియనీర్ల ర్యాంకు జాబితాలో చేరిన ఆయన, తన సంపదలో పెద్ద మొత్తాన్ని సమాజానికి తిరిగి ఇస్తానని ప్రకటించారు. తన భాగస్వామి ఆలివర్ మల్హెరిన్‌ను కలిగి 'ది గివింగ్ ప్లెడ్జ్' దాతృత్వ కార్యక్రమంపై సంతకం చేశారు. 'నవీన సమాజ నిర్మాణానికి ఎంతో మంది కృషి చేశారు. ఈ ప్రపంచాన్ని మెరుగుపరచడానికి వారు చేసిన కృషి మేధస్సు, దాతృత్వం, అంకితభావం లేకుంటే మేం ఈ స్థాయిలో ఉండేవాళ్లం కాదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని ఆల్ట్‌మన్ తెలిపారు. తమ ప్రయాణంలో తోడుగా నిలిచిన ప్రతీ వ్యక్తికి ఆల్ట్‌మాన్, ముల్హెరిన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే, సమాజ పురోగతికి అవసరమయ్యే సాంకేతికతకు మద్దతిస్తూ తమ దాతృత్వాన్ని కొనసాగించడంపై దృష్టి కేంద్రీకరిస్తామని ఈ జంట తెలిపింది. ఓపెన్ ఏఐకు నాయకత్వం వహిస్తున్న ప్పటికీ, కంపెనీలో తనకు ఎలాంటి వాటా లేదని ఆల్ట్‌మన్ బహిరంగంగానే ప్రకటించారు.




## పేటీఎంలో అదానీ వాటాల కొనుగోలు..షేర్ల ర్యాలీ

**ముంబై, మే 29:** ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న ఫిన్‌టెక్ కంపెనీ పేటిఎం షేరు విలువ బుధవారం అనూహ్యంగా పుంజుకుంది. ఆరంభంలోనే ఐదు శాతం పెరిగి రూ.359.45 దగ్గర అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. పేటిఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్‌లో దేశీయ బడా వ్యాపార సంస్థ అదానీ గ్రూప్ వాటాలు కొనుగోలు చేయనుందన్న సమాచారమే స్టాక్ ర్యాలీకి కారణం. పేటిఎం సిఇఒ విజయ్ శేఖర్ శర్మ శుక్రవారం అహ్మదాబాద్‌లోని గౌతమ్ అదానీని ఆయన కార్యాలయంలో కలిసినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. ఒప్పందానికి సంబంధించిన తుది నిబంధనలను ఖరారు చేసే క్రమంలో వీరిద్దరూ సమావేశమైనట్లు తెలిపింది. విజయ్ శేఖర్ మాత్రం ఆయన వాటాలను వదులుకోబోరని తెలిసింది. అయితే వార్తలను రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేటిఎం సహా అదానీ గ్రూప్ కూడా కొట్టిపారేసింది. ఈ వార్తలు నిజమే అయితే, నౌకాశ్రయాల నుంచి విమానాశ్రయాల వరకు వివిధ రంగాల్లోకి విస్తరించిన అదానీ గ్రూప్ ఫిన్‌టెక్ రంగంలోకీ ప్రవేశించినట్లవుతుంది. గూగుల్ పే, ఫోన్ పే, జియో ఫైనాన్షియల్ వంటి సంస్థలతో పోటీ పడుతుంది. వన్97 కమ్యూనికేషన్స్‌లో విజయ్ శేఖర్‌కు 19శాతం వాటాలున్నాయి. దీంట్లో ఆయన నేరుగా 9శాతం, రెసిలియెంట్ అసెట్ మేనేజ్‌మెంట్ ద్వారా 10శాతం పెట్టుబడులు పెట్టారు. ప్రైవేట్ ఈక్విటీ సంస్థ సైఫ్ పార్ట్‌నర్స్‌కు 15శాతం, 'జాన్ మా'కు చెందిన యాంట్‌ఫిన్ నెదర్లాండ్స్‌కు 10శాతం, కంపెనీ డైరెక్టర్లకు 9శాతం వాటాలున్నాయి.




## స్కామ్ కాల్స్‌కు 10 అంకెల పరిష్కారం

**న్యూఢిల్లీ, మే 29:** స్కామ్ కాల్స్ పెరుగుతున్న నేపథ్యంలో భారత టెలికం విభాగం (డాట్) కొత్త పరిష్కారంతో ముందుకొచ్చింది. నకిలీ కాల్స్‌ను గుర్తించేలా కొత్త వ్యవస్థను రూపొందించింది. 160 తో ప్రారంభమయ్యే 10 అంకెల నంబర్ సిరీస్‌ను తీసుకొచ్చింది. ఇకపై ప్రభుత్వ, నియంత్రణ, ఆర్థిక సంస్థల నుంచి వచ్చే కాల్స్‌కు ముందు ఈ నంబర్ ఉండనుంది. పది అంకెల నంబర్ 160 ప్రిఫిక్స్‌తో పాటు 1600ఎబిసి ఎక్స్‌ఎక్స్‌ఎక్స్ ఫార్మాట్‌లో ఉంటుంది. ప్రభుత్వ ఆర్థిక సంస్థలతో పాటు టెలికం నియంత్రణా సంస్థల నుంచి వచ్చే కాల్స్‌కు ఇది వర్తిస్తుంది. ఈ ఫార్మాట్‌లో 'ఎబి) స్థానంలో టెలికం సర్కిల్ కోడ్ ఉదాహరణకు ఢిల్లీ అయితే 11, ముంబైకి 22 ఉంటుంది. 'సి' స్థానంలోని అంకె టెలికం ఆపరేటర్ కోడ్‌ను సూచిస్తుంది. ఎక్స్‌ఎక్స్ ఎక్స్ ప్లేస్‌లో 000-999మధ్య నంబర్లు ఉంటాయి. ఆర్‌బిఐ, సెబి, పిఎఫ్‌ఆర్‌డిఎ, ఐఆర్‌డిఎ వంటి నియంత్రణా సంస్థల పరిధిలో ఉండే కంపెనీల నుంచి 1601ఎబిఎక్స్ ఎక్స్‌ఎక్స్ ఫార్మాట్‌తో గల పది అంకెల సంఖ్య నుంచి ఫోన్ కాల్స్ వస్తాయి. ఈ కొత్త విధానం వల్ల యూజర్లకు కాల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయో ముందే పసిగట్టే అవకాశం ఉంటుంది. 160 సిరీస్‌తో కూడిన నంబర్లను జారీ చేసే ముందు 'టెలికం సర్వీస్ ప్రొవైడర్లు' ఆయా సంస్థలను క్షుణ్ణంగా పరిశీలన చేసి ధ్రువీకరించుకోవాలని డివోటి సూచించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.